

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


-టీ20 ప్రపంచ కప్‌లో సూపర్ 2 రెండో సూపర్ ఓవర్‌లో నెగ్గిన దక్షిణాఫ్రికా

-చెమటలు పట్టించిన ఆఫ్ఘనిస్తాన్




సంపుటి : 14 సంచిక : 44 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 12-02-2026 పేజీలు :12 వెల :03/-


## వందేమాతరం కొత్త ప్రోటోకాల్



**పల్లె వెలుగు:**
జాతీయ గేయం వందేమాతరం ఆలాపనపై కేంద్రం కొత్త నిబంధనలను అమల్లోకి తెచ్చింది. ఇకనుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ గీతం జనగణమన కంటే ముందుగా జాతీయ గేయం వందేమాతరం అలపించాలి. జాతీయ గేయం వందేమాతరం ఆలాపనపై కొత్త నిబంధనలను కేంద్రం అమల్లోకి తెచ్చింది. ఇకనుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ గీతం జనగణమన కంటే ముందుగా జాతీయ గేయం వందేమాతరం అలపించాలి. అధికారిక కార్యక్రమాలు, వేడుకల్లో తొలుత 3 నిమిషాల 10 సెకన్ల పాటు వందేమాతరం 6 చరణాలను ఆలపించాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర హోం శాఖ ప్రకటించిన వందేమాతరం కొత్త ప్రోటోకాల్ బుధవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ నిబంధనల ప్రకారం, వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో ప్రతి ఒక్కరూ లేచి నిలబడాలి. పౌర పురస్కారాలు, రాష్ట్రపతి, గవర్నర్లు పాల్గొనే అన్ని కార్యక్రమాల్లోనూ వందేమాతరం ఆలపించాలి. సినిమా హాళ్లలో దీన్ని ప్రదర్శించాల్సిన అవసరం లేదు. జాతీయ గీతం, జాతీయ గేయం ఆలపించేటప్పుడు అంతరాయం కలిగిస్తే బాధ్యులకు మూడేళ్ల వరకూ జైలుశిక్ష పడుతుంది. స్కూళ్ల కార్యక్రమాలు తప్పకుండా వందేమాతరం కార్యక్రమంతో మొదలు కావాలి. ఇందుకోసం పాఠశాలల నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలి. కాగా, ప్రత్యేక కార్యక్రమాలు, వేడకల్లో వందేమాతరం ఆలాపన చేయాలని అనుకుంటే తగిన ఆడియో సిస్టమ్‌ను సమకూర్చుకోవాలి. అవసరమైతే గేయం ఆలాపనకు వీలుగా ఆరు చరణాలతో కూడిన కరపత్రాలను కార్యక్రమానికి హాజరైన వారికి పంపిణీ చేయవచ్చు. దేశభక్తి, మాతృభూమిపై ప్రేమతో మర్యాదపూర్వకంగా సముచితమైన పద్ధతిలో ఏ కార్యక్రమంలో నైనా వందేమాతరం ఆలపించవచ్చని కేంద్రం తెలిపింది. వందేమాతర గేయం 150 వసంతాల వేడుకలను కేంద్ర నిర్వహిస్తున్న వేళ ఈ మార్గదర్శకాలను విడుదల చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## గిరిజన ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

**పార్వతీపురం, ఫిబ్రవరి 11**



గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా బుధవారం తన ప్రసంగంలో ఏజెన్సీ ప్రాంతాలపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై పూర్తిస్తాయిలో వివరించారు. గిరిజన ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యం, విద్య అందించంతోపాటు వారి జీవన స్థితిగతుల్లో మార్పును తీసుకొచ్చేందుకు సర్కారు ఎన్నో చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇక రైతుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను కూడా గవర్నర్ వివరించారు. కాగా అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, ఎమ్మెల్యేలు నిమ్మక జయకృష్ణ, బోనెల విజయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

**హైదరాబాద్, ఫిబ్రవరి 11:**
తెలంగాణలో ఇవాళ(బుధవారం) మున్సిపల్ ఎన్నికలు కోలాహలంగా జరిగాయి. ఉదయం నుంచీ సాయంత్రం వరకూ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు తరలివెళ్లారు. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసిపోగా.. బూత్ లలో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. అయితే, ఎన్నికలు ముగిసిన వెంటనే ఎగ్జిట్ పోల్స్ విడుదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు జరిగిన ఈ పోలింగ్‌లో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకోనుందని పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ సర్వే వెల్లడించింది.

## బంగ్లాదేశ్ ఆటగాళ్లకు పాకిస్థాన్ ఘోర అవమానం



*టీ20 ప్రపంచకప్-2026 ప్రారంభానికి ముందు జరిగిన నాటకీయ పరిణామాలు అందరికి తెలిసిందే. ముఖ్యంగా బంగ్లాదేశ్ భారత్‌లో ఆడనంటూ బెట్టు చేసి.. చివరకు టోర్నీ నుంచే వైదొలిగింది. ఈ క్రమంలో బంగ్లాకు మద్దతు ఇచ్చినట్లు బిల్డప్ ఇచ్చిన పాకిస్థాన్.. తాజాగా బంగ్లా ప్లేయర్‌ను ఘోరంగా అవమానించింది. పొట్టి ప్రపంచ కప్ విషయంలో బాగా దెబ్బతిన్న బంగ్లాదేశ్ ఆటగాళ్లు పాక్‌లో జరిగే పాకిస్థాన్ సూపర్ లీగ్(పీఎస్ఎల్) వేలంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని భావించారు. మొత్తం 50 మంది బంగ్లాదేశీ ఆటగాళ్లు పీఎస్ఎల్ 2026 వేలంలో పాల్గొన్నారు. అయితే వరల్డ్ కప్ వివాదంలో బంగ్లా విషయంలో లేని ప్రేమను ఒలకబోసిన పాక్.. పీఎస్ఎల్ వేలంలో బంగ్లాదేశ్ ఆటగాళ్లను తీసుకునేందుకు ఆసక్తి చూపలేదు.*

## పుష్కరాలకు ప్రణాళికలు సిద్ధం చేయండి -కలెక్టర్

**పోలవరం, ఫిబ్రవరి 11 పల్లె వెలుగు**
గోదావరి పుష్కరాలకు ఇప్పటి నుంచే తగిన కార్యచరణ ప్రణా ళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారు లను ఆదేశించారు. పట్టిసీమలోని రివర్ ఇన్ అతిథి గృహంలో బుధవారం జరిగిన అధికారుల సమావేశం లో ఆమె మాట్లాడుతూ '2027లో జరగనున్న గోదా వరి పుష్కరాల ఏర్పాట్లపై ఇప్పటికే రెండుసార్లు సమావేశాలు నిర్వహించాం. పుష్కరాలను విజయ వంతంగా నిర్వహించడానికి అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. స్నాన ఘట్టాలను గుర్తించడం, తాగునీరు, పారిశుధ్యం, రవాణా, వైద్య శిబిరాలు, భద్రత, జనసమూహ నిర్వహణ, అత్యవసర సేవలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై నివేదికలు సిద్ధం చేయాలి. పుణ్య స్నానాలు, దర్శనాలకు వెళతారనే వివరాలను సిద్ధం చేయాలి' అన్నారు. సమావేశంలో ఏఎస్పీ సూర్యచంద్రరావు, ఆర్డీవో రమణ, ఐటీడీఏ పీవో రాములు నాయక్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఆలయ ఫౌండరు ట్రస్టీ కొచ్చర్లకోట వీరభద్రరావు , ఈవో వెంకటలక్ష్మి, తహసీల్దారు సాయిరాజు, సీఐ బాల సురేష్‌బాబు, ఎస్ఐ పవన్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నిర్మాతల మండలికి ఫిల్మ్ ఛాంబర్ లేఖ!

**పల్లె వెలుగు**
తెలుగు సినిమా నిర్మాతలకు, పంపిణీదారులకు మధ్య వివాదాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. ఈ విషయంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కు విపరీతంగా ఫిర్యాదులు వస్తున్నాయి. దాంతో ఛాంబర్ పెద్దలు తలలు పట్టుకునే పరిస్థితి ఉత్పన్నమైంది. పైగా వీరిద్దరి మధ్య జరిగిన ఒప్పందాలు రాతపూర్వకంగా లేకపోవడంతో వాటిని పరిష్కరించడం కూడా వీలుకాని పరిస్థితి ఏర్పడింది. దాంతో తాజాగా తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కార్యవర్గం తీసుకుంది. ఈ వివరాలను ఛాంబర్ సెక్రటరీ కె. అశోక్ కుమార్ మీడియాకు తెలియచేశారు.



●కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

## రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్రమే కారణం

**కరీంనగర్ అర్బన, ఫిబ్రవరి 11**
రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్రమే కారణమని సుడా చైర్మన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడి యాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతు లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులు పెడుతోందని, యూరియా ఇవ్వకుండా మోసం చేస్తోందని బండి సంజయ్ మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన యూరియా వాటాను సకాలంలో అందించకుండా బీజేపీ సర్కార్ మోసం చేసిందని మండిపడ్డారు. కేంద్రం వాటా నిలిపేసి బదనాం మాత్రం రాష్ట్ర ప్రభుత్వంపై నెట్టేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి రైతులు ఓట్లు వేయలేదా అని నరేందర్‌రెడ్డి ప్రశ్నించారు. యూరియాపై బండి సంజయ్ రాష్ట్రానికి వచ్చే వాటా విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలని కోరారు. రైతాంగం దగ్గర రాష్ట్ర ప్రభుత్వాన్ని కావాలనే బదనాం చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు.

## రేసు గుర్రాల్లా సెన్సెక్స్, నిఫ్టీ



సెన్సెక్స్ 943.52 పాయింట్లు లాభపడి 81,666.46 వద్ద ముగియగా, నిఫ్టీ 262.95 పాయింట్ల సెక్యూరిటీ నిఫ్టీ సోమవారం రేసు గుర్రాల్లా పరిగెత్తాయి. సెన్సెక్స్ 943.52 పాయింట్లు లాభపడి 81,666.46 వద్ద ముగియగా, నిఫ్టీ 262.95 పాయింట్ల లాభంతో 25,088.40 వద్ద ముగిసింది. ఇంట్రా డేలో సెన్సెక్స్ 1,345 పాయింట్లు కోలుకుంది. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ మార్కెట్ ధరలు, భారత-అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చలు త్వరలోనే వార్తలు, ముడి చమురు ధర భారీగా తగ్గడం కూడా సోమవారం మార్కెట్‌కు కలిసి వచ్చాయి. ఆయిల్ అండ్ గ్యాస్, బ్యాంకింగ్, ఆటోమొబైల్ కంపెనీల షేర్లను ఎగబడి కొన్నారు.

## ఎన్నికల కమిషన్ చర్యలపై జగ్గారెడ్డి స్పందన



**ఫిబ్రవరి 11 పల్లె వెలుగు**
ఓటర్ల మనోభావాలు దెబ్బతీసేలా జగ్గారెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయి.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్యలపై తెలంగాణ ఎన్నికల సంఘం సీరియస్ అయ్యింది. జగ్గారెడ్డిపై కేసు నమోదు చేసి.. నివేదిక ఇవ్వాలని ఎస్పీకి రాజుజ ఆదేశాలిచ్చింది. ఓటర్ల మనోభావాలు దెబ్బతీసేలా జగ్గారెడ్డి వ్యాఖ్యలు చేశారంటూ రాజుజ అభిప్రాయపడింది.ఎన్నికల కమిషన్ చర్యలపై జగ్గారెడ్డి స్పందించారు.దొంగ ఓట్లపైనే ప్రశ్నించానని ఆయన వివరణ ఇచ్చారు. 'ఒక వార్డులో 300కి పైగా దొంగ ఓట్లు ఉన్నాయి. దొంగ ఓట్లు వేయకుండా అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్త గల్లాను.. సీఐ శివకుమార్ పట్టుకున్నారు. సీఐ శివకుమార్ వైఖరి వల్లే గొడవ జరిగింది. గొడవ జరగడానికి ఈసీ, జిల్లా అధికారులు బాధ్యులు కారా?. దొంగ ఓట్లను ఈసీ ఎందుకు తొలగించలేదు' అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. అంతేకాదు, దొంగ ఓట్లు తొలగించకుండా.. ప్రశ్నించిన మాపైనే కేసులా?.. దొంగ ఓట్లు తొలగించడంలో ఈసీ విఫలం అయ్యిందంటూ జగ్గారెడ్డి ఆక్షేపించారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
గురువారం 12-02-2026

## ఆదోని జిల్లా సాధనకై ఎమ్మెల్యే అసెంబ్లీ పోడియం దగ్గర పోరాడాలి

**-ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నూరు అహ్మద్.**



**ఆదోని (పల్లె వెలుగు):** ఆదోని జిల్లా కోసం ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అసెంబ్లీలో స్పీకర్ పోడియం వద్ద నిలబడి పోరాడాలని ఆదోని ప్రాంత ప్రజల తరపున డిమాండ్ చేస్తున్నాము. ఆదోని జిల్లా కోసం ఆమరణ దీక్ష చేస్తానని ప్రకటించిన ఎమ్మెల్యే పార్థసారథి ఇప్పుడు ఆదోని జిల్లా గురించి కనీసం మాట్లాడకపోవడం శోచనీయం. ఎమ్మెల్యే పార్థసారథి ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని విజ్ఞప్తి. చేస్తున్నాము.ఆదోని జిల్లా ఏర్పాటు కోసం గత ఆరేళ్లుగా మేము పోరాటం చేస్తున్నాం, జేఏసి ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి గత తొంభై రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్నాం. కావున వెనుక బడిన ఆదోని ప్రాంత ప్రజల ఆకాంక్ష అయిన ఆదోని జిల్లా ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఒప్పించవలసిన బాధ్యత పాలక, ప్రతిపక్షాల పైన ఉంది. గత డెబ్బై సంవత్సరాలుగా పాలకుల నిర్లక్ష్యంతో సర్వ నాశనం అయిన ఆదోని ప్రాంతం ఆదోని జిల్లా ఏర్పాటుతోనే బాగుపడుతుంది.కాబట్టి ఆదోని జిల్లా కోసం అన్ని పార్టీల ప్రతినిధులు అసెంబ్లీ, శాసనమండలి సమావేశాల్లో గట్టిగా పోరాడాలని, లేదంటే మీకు రాజకీయ భవిష్యత్తు ఉండదని హెచ్చరిస్తున్నాము.

## సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కుల పంపిణీ

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 11:** ముఖ్యమంత్రి సహాయ నిధి కింద బాధితులకు మంజూరైన చెక్కులను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. వెలుగోడు మండలం ఎమ్మెల్యే స్వగ్రామమైన వేల్పనూరు గ్రామంలో ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ పరిధిలోని 41 మంది బాధితులకు 23 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు బండి ఆత్మకూరు మండలంలో ఏ కోడూరు కడుమల కాలువ జి లింగాపురం సంత జూటూరు సింగవరం గ్రామాలకు చెందిన బాధితులకు చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. పార్టీలకతీతంగా ఆపదలో ఉన్నవారికి వైద్య సహాయ ఖర్చు నిమిత్తం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తక్షణమే సహాయ నిధి కింద నిధులను మంజూరు చేస్తూ ఉన్నారు. ఏ కోడూరు గ్రామానికి చెందిన మువ్వల భాగ్యమ్మకు 41,400 రూపాయల చెక్కును పంపిణీ చేశారని స్థానిక నాయకుడు మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. వెంగల్ రెడ్డి పేట గ్రామానికి చెందిన సయ్యద్ అనే వ్యక్తి వెన్నెముక చికిత్స చేయించుకున్న కారణంగా అతనికి 81,500 రూపాయల చెక్కును ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేశారని ఆ గ్రామ టిడిపి నాయకుడు శ్రీనివాసులు తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలు: ఏవో నాగేశ్వర రెడ్డి





**మహానంది, పల్లె వెలుగు** రైతులకు వ్యవసాయ శాఖ క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలను అందుబాటులోకి తెచ్చిందని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం నందిపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఏవో మాట్లాడుతూ.. రైతులు తమ స్మార్ట్ ఫోన్ లోని ప్లే స్టోర్ ద్వారా యుబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్ అనే యాప్ ను ఇన్స్టాల్ చేసుకోవడంతో డ్రోన్ సేవలను తమకు నచ్చిన డ్రోన్ సర్వీస్ ప్రొవైడర్ ద్వారా తమ పంటలకు పురుగు, తెగుళ్ల మందులను పిచికారి చేసుకోవచ్చని తెలిపారు.డ్రోన్ ద్వారా రసాయనిక మందులను పిచికారి చేయడానికి, ఎకరాకు ఐదు నిమిషాల లోపల సమయం పడుతుందన్నారు.పురుగుమందుల పరిమాణాన్ని కూడా తగ్గించుకోవచ్చునని అన్నారు. డ్రోన్లను వాడుట ద్వారా ఖర్చు తగ్గించుకోవడంతో పాటు కూలీల సమస్యను కూడా అధిగమించవచ్చునని తెలిపారు. ప్రతి రైతు ఈ యాప్ ను ఉపయోగించుకోవాలని,ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ సిబ్బందిని కలిసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## శ్రీశైలం స్వామి అమ్మవార్లకు కాణిపాక దేవస్థానం వారిచే పట్టువస్త్రాల సమర్పణ







**పల్లె వెలుగు శ్రీశైలం** శ్రీశైల మహా క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం, కాణిపాకం వారు ఉదయం శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు.కాణిపాక దేవస్థానం తరుపున ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు మణినాయుడు, కార్యనిర్వహణాధికారి కె. పెంచలకిషోర్, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకస్వాములు,ఈ పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది.ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి ఈ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు, కార్యనిర్వాహణాధికారి యం.శ్రీనివాసరావు, పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకస్వాములు, వేదపండితులు, శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం అధికారులకు స్వాగతం పలికారు.తరువాత ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం కాణిపాక దేవస్థాన అధికారులు, అర్చకులు మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి వస్త్ర సమర్పణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోవడం వలన ఎంతో ఆధ్యాత్మికానుభూతి కలిగిందన్నారు. కాణిపాక దేవస్థానం తరుపున శివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఆనవాయితీగా పట్టువస్త్రాలను సమర్పించడం జరుగుతోందన్నారు.

## చుక్కల భూములకు పరిష్కారమెక్కడ? 'అరుంధతి' చూపడమే తప్ప రైతు కళ్లలో వెలుగు లేదు!

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రెవెన్యూ ప్రక్షాళన ఉత్తదే.. క్షేత్రస్థాయిలో అన్నీ వెయిటింగ్‌లే! మ్యూటేషన్లు నిలిపేసి రైతులను వేధిస్తారా?శ్వేతపత్రం విడుదల చేయాలి: రాయలసీమ యువజన పోరాట సమితి అధ్యక్షులు వి.వి. నాయుడు డిమాండ్ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం పేరుతో గొప్పలు చెప్పుకోవడమే తప్ప, క్షేత్రస్థాయిలో రైతుల గోడు పట్టించుకోవడం లేదని రాయలసీమ యువజన పోరాట సమితి అధ్యక్షులు వి.వి. నాయుడు ధ్వజమెత్తారు. బుధవారం కర్నూలులోని బిర్లా కంపౌండ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతు సమావేశంలో ఆయన మాట్లాడారు. చుక్కల భూముల సమస్య పరిష్కారం ఆకాశంలో 'అరుంధతి' నక్షత్రాన్ని చూపించినట్లుగా ఉందే తప్ప, రైతుల భూ రికార్డుల్లో చీకటి తొలగలేదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రకటనలకే పరిమితమైన ప్రక్షాళన?. రెవెన్యూ క్లీనిక్‌లు, స్పెషల్ క్యాంపుల పేరుతో ప్రభుత్వం హడావుడి చేస్తోందని, కానీ వేల సంఖ్యలో వచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయో సమాధానం లేదని నాయుడు ప్రశ్నించారు. "ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి పదే పదే భరోసా ఇస్తున్నా.. జిల్లా అధికారులు మాత్రం ఫైళ్లను అటకెక్కిస్తున్నారు. పెన్షన్ పంపిణీకి, పాసుబుక్కుల పంపిణీకి ఉన్న ఉత్సాహం భూ సమస్యల పరిష్కారంపై ఎందుకు లేదని" ఆయన నిలదీశారు. రీ-సర్వేతో పెరిగిన చిక్కులు. రీ-సర్వే తర్వాత పట్టా భూములు కాస్తా ప్రభుత్వ భూములుగా మారిపోయాయని, దీనిపై రైతులు ఆందోళన చెందుతున్నారని నాయుడు పేర్కొన్నారు. గడిచిన ఏడాదిన్నరగా మ్యూటేషన్ ప్రక్రియను నిలిపివేయడం అమానుషమని, సైట్ ఓపెన్ చేయకుండా రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత రైతుల ఆవేదన ఈ సమావేశంలో గార్గేయపురం గ్రామానికి చెందిన రైతు వెంకటరెడ్డి తన గోడు వెళ్లబోసుకున్నారు. సర్వే నంబర్ 619/3, 402/సూలో 1932 నాటి పత్రాలు ఉన్నప్పటికీ, రీ-సర్వేలో తన భూమిని ప్రభుత్వ భూమిగా మార్చేశారని వాపోయారు. అదే సర్వే నంబర్‌లో ఓ రియల్టర్ భూమిని మాత్రం గత కలెక్టర్ పట్టాగా మార్చారని, సామాన్య రైతుకు ఒక నీతి, బడా బాబులకు ఒక నీతా? అని ప్రశ్నించారు. కల్లూరు మండలానికి చెందిన రైతు వెంకటేష్ కూడా తమ మండలంలో ఒక్క చుక్కల భూమి దరఖాస్తు కూడా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



యువజన పోరాట సమితి డిమాండ్లు:జిల్లా వారీగా వచ్చిన దరఖాస్తులు, పరిష్కారమైన కేసులపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి.రీ-సర్వే లోపాలపై ప్రత్యేక విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి. నిలిచిపోయిన మ్యూటేషన్ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పునఃప్రారంభించాలి.ప్రభుత్వ ప్రకటనలు కేవలం రాజకీయ నినాదాలుగా మిగిలిపోతే రైతుల పక్షాన పోరాటం ఉధృతం చేస్తామని వి.వి. నాయుడు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## లింగాపురంలో యూరియా బస్తాలు మాయం





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 11:** రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేసే విషయంలో ఓ గ్రామ వ్యవసాయ సహాయ అధికారికి చేదు అనుభవం ఎదురయింది. రైతులకు సకాలంలో ఎరువులు అందించాలన్న తాపత్రయంతో ఇబ్బందులు పడిన అధికారికి అవస్థలు తప్పలేదు. పంపిణీ సమయంలో కొందరు వ్యక్తులు చేతివాటాన్ని ప్రదర్శించడంతో యూరియా బస్తాలు మాయం కా వడంతో ఏమి చేయాలో పాలు పోక ఆ అధికారి ఆందోళనకు గురైన సంఘటన బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో బుధవారం జరిగింది. గ్రామంలో రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు గాను గ్రామ వ్యవసాయ సహాయ అధికారి చిన్న మధు పూనుకున్నారు. ప్రారంభంలోనే పంపిణీ సమయంలో తోపులాట జరగడంతో యూరియా పంపిణీ కొంతసేపు నిలిపివేశారు. తోపులాట విషయంపై కొందరు ఎస్ఐ జగన్మోహన్ కు సమాచారం అందజేయడంతో ముగ్గురు పోలీసులను లింగాపురానికి పంపడం జరిగింది. పోలీసులు అక్కడికి చేరుకున్న తర్వాత యూరియా పంపిణీ పూనుకున్నారు. సచివాలయం వద్ద టోకెన్లు ఇస్తూ ఉండగా సచివాలయం వెనక ఉన్న గోడౌనులో రైతుల వద్దనున్న టోకను తీసుకొని యూరియా బస్తాలను పంపిణీ చేసే పనికి పూనుకున్నారు. గో డౌన్ వద్ద గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి చెందిన మోటబోతుల బాబు అనే వ్యక్తి ఏర్పాటు చేసుకొని బస్తాలను రైతులకు పంపిణీ చేసే ఏర్పాట్లు చేసుకున్నారు. ఇంతలో ఓ రైతు సచివాలయానికి వచ్చి తనకు ఇంకా తొమ్మిది బస్తాల యూరియా ఇవ్వాల్సి ఉందని వీఏ ఏకు చెప్పడంతో వీఏఏ మధు గోడౌన్ కి వచ్చి చూసేసరికి అక్కడ యూరియా బస్తాలు లేకపోవడంతో ఖంగు తిన్నారు. సచివాలయానికి వచ్చి చూస్తే లెక్కల్లో తేడా కనబడింది. యూరియా బస్తాలు మాయమయ్యాయని గుర్తించిన వీఏఏ విషాదంలో పడిపోయారు. గ్రామంలో మొత్తం 40 మంది రైతులకు టోకన్లు ఇచ్చిన మేరకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు. గ్రామానికి 532 యూరియా బస్తాలు రాగా 467 బస్తాలకు సరిపడా లెక్క తేలింది. మిగతా 72 బస్తాల యూరియా మాత్రం మాయమైంది. తర్వాత లెక్క చేయగా మరో పదహైదు బస్తాలకు లెక్క తేలింది కానీ, మిగతా 57 బస్తాలు మాత్రం మాయమయ్యాయని గుర్తించారు. రైతులకు సహాయం చేయాలని వస్తే, యూరియా బస్తాలు మాయం అయ్యాయ అన్న విషయాన్ని విఏఏ చిన్న మధు జీర్ణించుకోలేకపోయారు. మాయమైన 57 బస్తాలకు సంబంధించి దాదాపు 15వేల రూపాయల ను ప్రభుత్వ ఖజానాకు విఏఏ చెల్లించాల్సి రావడం దురదృష్టకరమైన విషయం. ఏం చేస్తాం! జేబులో నుంచి తీసి కడతానంటూ చిన్న మధు విచారం వ్యక్తం చేశారు.

# నంద్యాలకు బయలుదేరిన మహానందీశ్వరుడు





**మహానంది, పల్లె వెలుగు**

తన కళ్యాణ పెద్ద అయిన పార్వతి దేవి సమేత బ్రహ్మానందీశ్వర స్వామివార్ల ఆహ్వానానికి శ్రీ మహానందీశ్వర స్వామి వారు బయలుదేరి వెళ్లారు.మహానంది క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గత కొన్ని దశాబ్దాలుగా ఆనవాయితీగా వస్తున్న శ్రీ మహానందీశ్వర స్వామి వారి వివాహానికి పెళ్లి పెద్దగా బ్రహ్మానందీశ్వరుని ఆహ్వానించుట కొరకు బుధవారం సాయంత్రం నంద్యాలకు బయలుదేరారు. ముందుగా స్వామి అమ్మవార్లకు ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో మాట్లాడుతూ..మహానందీశ్వరుడు తన వివాహానికి పెళ్లి పెద్దలుగా, బ్రహ్మానందీశ్వరుని స్వామితో, రేపు మహానందికి బయలు దేరుతారన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసేంతవరకు, బ్రహ్మానందీశ్వరస్వామి వారు మహానందిలోనే ఉంటారన్నారు. బ్రహ్మోత్సవాల ముగింపు అనంతరం, స్వామివారి ఉత్సవమూర్తులు నంద్యాలకు చేరుకుంటారని తెలిపారు.

# వ్యవసాయ అవసరాల కోసం రైతుల డ్రోన్ సేవలు బుకింగ్ చేసుకోవచ్చు

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలం బిలకల గూడూరు గ్రామ రైతు సేవ కేంద్రంలో రైతులకు డ్రోన్ సేవల గురించి మండల వ్యవసాయ అధికారులు రైతులకు వివరిస్తూ డ్రోన్ సేవలతో పురుగుల మందులు, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ భూముల పై చల్లుకునే సౌకర్యం ఉంది. దీనివల్ల సమయం ,కూలీల వ్యయం గణనీయంగా తగ్గుతుంది .రైతులు ప్లే స్టోర్లో అందుబాటులో ఉన్న యుబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్ యాప్ ద్వారా లేదా క్యూ ఆర్ కోడ్ ద్వారా డ్రోన్ సేవలను పొందవచ్చు. ఏపీ ఏఐఎంఎస్ యాప్ లో అనేక వ్యవసాయ



సేవలు పొందే వీలు ఉంది . రైతులకు మరింత సౌలభ్యం కల్పించే దిశగా ప్రతి గ్రామంలో అద్దెకు డ్రోన్ సేవలు అందుబాటులో ఉన్నాయి, ఈ అవకాశం రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము. అలాగే రైతులందరూ తప్పకుండా రైతు విశిష్ట నెంబర్ కోసం మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రాలలో లేదా సిఎస్సి సెంటర్స్ ను సంప్రదించి వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రైతు విశిష్ట నెంబర్ ఉన్న రైతులకు మాత్రమే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంట కొనుగోలు, పంట నష్ట పరిహారాలు మొదలగు ప్రభుత్వ పథకాలు పొందుతారు. బిలకలగూడూరు గ్రామంలో కిసాన్ డ్రోన్ యాప్ రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో జీకే . పవన్ కుమార్, మండల వ్యవసాయ అధికారి, విజయ రాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఏకపక్ష ఫ్రీ ట్రెండ్ అగ్రిమెంటుకు నిరసనగా గ్రామ గ్రామాన మోడీ, ట్రంప్ దిష్టిబొమ్మలను దగ్ధం చేయండి

**ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి. (ఏపీ రైతు సంఘం)**

**పల్లె వెలుగు బేతంచెర్ల (ఫిబ్రవరి 11):--**

బేతంచెర్ల మండలం లోని ఆర్.ఎస్ రంగాపురం,అంబాపురం, హెచ్ కొటాల గ్రామాలలో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి పి రామ్మోహన్,జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు, రైతు సంఘం అధ్యక్షులు సిహెచ్ మద్దిలేటి స్వామి మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయి ఏకపక్షంగా అమెరికాతో ఫ్రీ ట్రెండ్ అగ్రిమెంట్ చేసుకుందని, ఈ అగ్రిమెంట్ అమలులైతే అమెరికా నుండి మొక్కజొన్న, పత్తి,సోయాబీన్, తదితర పంటలు, పాలు, పాలపదార్థాలు దిగుమతి సుంకాలు లేకుండా పెద్ద ఎత్తున మన దేశంలోకి దిగుమతి అవుతాయని.అమెరికాలో వ్యవసాయ రంగానికి అక్కడి ప్రభుత్వం 50% సబ్సిడీ ఇస్తే మనదేశంలో బిజెపి ప్రభుత్వం 3% మాత్రమే సబ్సిడీ ఇస్తుందని.వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులతో పోల్చితే అమెరికా వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు చాలాచౌక ఇలా చౌకగా ఉత్పత్తి అయిన అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ఈ ఒప్పందంతో మన దేశం లోకి విచ్చలవిడిగా దిగుమతి అవుతాయని,మన రైతాంగం




పండించిన పంటలు అమ్ముకునే దారి లేక దివాలా తీస్తారని,మన వ్యవసాయ రంగం చేతుకిలాపడిపోతుందన్నారు,9 కోట్ల మంది పాడి రైతులు దివాలా తీస్తారనిఎగుమతులపై 18 శాతం పన్నులు అమెరికా విధిస్తుంది మన ఎగుమతులు తగ్గిపోతాయని మోడీ ప్రభుత్వం ఢిల్లీ ఉద్యమం సందర్భంగా రైతు సంఘాలకు ఇచ్చిన హామీలు అమలు పరచకుండా రైతాంగాన్ని మోసగించిందన్నారు, రైతుల పండించిన పంటలకు మద్దతు ధరల చట్టం అమలు గురించి మాట్లాడడం మానేసిందని 2026- 27 కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఎరువులపై సబ్సిడీ తగ్గించింది గత సంవత్సరం యూరియా కొరత రైతులను ఎంతో వేధించిందని,విత్తన చట్టం విద్యుత్ చట్టం మార్పులు చేసిందని గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను రద్దు చేసి 2025 ఉపాధి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు,90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించి ఈ మోసపూరితమైన విధానాలకు నిరసనగా గ్రామ గ్రామాన నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మలను దహనం చేయాలని పిలుపులో భాగంగా బేతంచెర్ల మండలంలోని ఆర్ఎస్ రంగాపురం అంబాపురం హెచ్ కొటాల బేతంచర్ల పట్టణంలో 12వ తేదీ జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కరపత్రాల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎల్ల కృష్ణ, మధు, కృష్ణ రైతులు పాల్గొన్నారు.

# కర్నూలులో అత్యాధునిక ల్యాబ్ ప్రారంభం

**రోగులకు ఇకపై వేగంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు**

**సామాన్యులకు మెరుగైన వైద్యమే లక్ష్యం: సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (++၁)లో రోగులకు వైద్య సేవలు మరింత చేరువయ్యాయి. ఆసుపత్రిలోని డయాగ్నొస్టిక్ విభాగంలో కొత్తగా ఏర్పాటు చేసిన అత్యాధునిక జఊ4 ల్యాబ్‌ను బుధవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడే రోగులకు, ముఖ్యంగా వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి జఊ4 పరీక్ష అత్యంత కీలకమని పేర్కొన్నారు. శరీరంలో రోగనిరోధక శక్తి ఏ స్థాయిలో ఉందో అంచనా వేయడం ద్వారా బాధితులకు సరైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. వేగంగా వైద్య సేవలు: గతంలో ఈ పరీక్షల నివేదికల కోసం వేచి చూడాల్సి వచ్చేదని, ఇప్పుడు ఈ ల్యాబ్ అందుబాటులోకి రావడం వల్ల తక్కువ సమయంలోనే రిపోర్టులు అందుతాయని సూపరింటెండెంట్ వివరించారు. దీనివల్ల చికిత్సను మరింత వేగవంతం చేయవచ్చని చెప్పారు. వైద్య రంగంలో వస్తున్న అత్యాధునిక మార్పులను సామాన్యులకు సైతం అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం, ఆసుపత్రి యంత్రాంగం కృషి చేస్తోందని ఆయన వెల్లడించారు. పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో మైక్రోబయాలజీ విభాగాధిపతి (ఎ.ా.ఊ) డాక్టర్ రేణుక దేవి, జనరల్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సోమప్ప,ారా.=.౧ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉదయిని, ల్యాబ్ టెక్నీషియన్లు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బుడ్డాను కలిసిన శివ భక్తులు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 11:**

బండి ఆత్మకూరు చెందిన పలువురు శివ భక్తులు బుధవారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని కలిశారు. గ్రామంలోని ఓ శివాలయం పునరుద్ధరణ విషయంపై ఎమ్మెల్యే స్వగ్రామమైన వేల్పనూరు గ్రామంలో ఆయనను కలిసి శాలువాతో సన్మానించారు. బండి ఆత్మకూరు లోని చౌడేశ్వరి ఆలయం వద్ద ఉన్న శివాలయం సంవత్సరాల కాలం నుండి పునరుద్ధరణకు నోచుకోక శిథిలావస్థలో ఉంది. ఈ విషయంపై "నా గురించి పట్టించుకోరా " అంటూ పల్లె వెలుగులో బుధవారం వార్త ప్రచురితమైంది. అంతకు ముందు రోజే శివాలయం దుస్థితిపై మాట్లాడుదాం రమ్మంటూ పలువురు శివ భక్తులను ఎమ్మెల్యే ఆహ్వానించడం జరిగింది. ఈ మేరకు శివ భక్తులందరినీ తన స్వగృహంలో రప్పించుకొని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడారు. ఆలయం దుస్థితి స్థితిగతులను గురించి శివ భక్తులతో చర్చించారు. శివాలయానికి సంబంధించి ఏమైనా మాన్యమ్ భూములు ఉన్నాయా? లేదా అంటూ వారితో మాట్లాడడం జరిగింది. ఈ విషయాన్ని దేవాదాయ శాఖ అధికారుల తో చర్చించి త్వరలో ఆలయ పునరుద్ధరణ విషయంపై ఒక నిర్ణయం తీసుకుంటానని ఎమ్మెల్యే శివ భక్తులకు హామీ ఇచ్చారు.

# బిజెపి పార్టీ ఓబీసీ మోర్చా నంద్యాల జిల్లా ఇంచార్జిగా శ్రీరాములు యాదవ్

**నంద్యాల ఫిబ్రవరి 11 (పల్లె వెలుగు ):**



భారతీయ జనతా పార్టీ ఓబీసీమోర్చా నంద్యాల జిల్లా ఇంచార్జి గా టి. శ్రీరాములు యాదవ్ రాష్ట్ర పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర పార్టీ నాయకత్వం నియామకం ఉత్తర్వులను శ్రీరాములు యాదవ్ అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను, మానవతా విలువలను, మానవతాభివృద్ధి కోసమే భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని, అందులో భాగంగా ఓబీసీల అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ పెద్దపీట వేస్తున్న తరుణంలో తనకు ఈ బాధ్యతలు అప్పజెప్పడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. పదవులు ఇవ్వడం అంటే అది ఒక అలంకరణ ప్రాయంకాదు, బాధ్యత అని ఆయన తెలియజేశారు. సామాన్యులు రాజకీయంగా ఎదగడం ఒక్క బీజేపీ పార్టీలోనే సాధ్యపడుతుందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం భారత దేశంలో ఉన్నటువంటి చివరి పేదవాడి వరకు సంక్షేమ పథకాలు ఫలితాల అందే దిశగా ఉద్యమిస్తుందని ఆయన తెలిపారు. నాకు ఈ బాధ్యతలు ఇచ్చినటువంటి పార్టీ పెద్దలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# త్రాగునీటి సంపు సుభ్రత




**దొర్నిపాడు ఫిబ్రవరి 11 పల్లె వెలుగు న్యూస్**

మండల కేంద్రమైన దొర్నిపాడు జడ్పీ పాఠశాలలో ఆర్డబ్ల్యూఎస్ స్కీం ద్వారా గ్రామాలకు సరఫరా అయ్యే మంచినీటి సంపును ఎంపీడీవో సావిత్రి ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి నాగార్జున శుభ్రం చేయించారు, కోవెలకుంట్లలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంపు నుండి దొర్నిపాడు, బురారెడ్డి పల్లె గ్రామాల ప్రజలకు తాగునీటి అందించేందుకు ఏర్పాటుచేసిన సంపుఅపరిశుభ్రంగా ఉండడంతో శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ వేయించినట్లు పంచాయతీ కార్యదర్శి నాగార్జున తెలిపారు.

పల్లె వెలుగు

గురువారం 12-02-2026

## నంద్యాలపేటలో ప్రతిపాదిత పరిహార అటవీ భూమి సంయుక్త తనిఖీ

బద్వేలు ఫిబ్రవరి 11 (పల్లె వెలుగు)

11-02-2026 తేదీన రెవెన్యూ డివిజనల్ అధికారి, బద్వేల్ ఏ. చంద్రమోహన్ ,సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ ప్రొద్దుటూరు మరియు కడప అటవీ డివిజన్‌కు చెందిన శ్రీ సునీల్ సంకేత్ గరుడ్ గారు, మైదుకూరు తహశీల్దార్ వి. రాజసింహ నరేంద్ర , డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే బద్వేల్ టి. రఘురామయ్య , ప్రొద్దుటూరు ఫారెస్ట్ రేంజ్ అధికారి సుమాంజలి గార్లతో కలిసి మైదుకూరు మండలం నంద్యాలపేట రెవెన్యూ గ్రామ పరిధిలోని (ల్యాండ్) ప్రతిపాదిత పరిహార అటవీ భూమిని సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మండలానికి చెందిన రెవెన్యూ, సర్వే మరియు అటవీ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## జిసి పాలెం లో కాలువ పూడిక తీత పనులు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 11:



బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామంలో కాలువ పూడికతీత పనులు జరుగుతూ ఉన్నాయి. గ్రామ పంచాయతీ సర్పంచ్ కంచర్ల శోభారాణి, ఉప సర్పంచ్ కంచర్ల లింగారెడ్డి ల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో బుధవారం కాలువ పూడిక తీత పనులను చేపడుతున్నారు. గతంలో హరితరాయబారుల ద్వారా కాలువలో పూడికతీత పనులు జరుగుతూ ఉండేవి. వర్షాకాలంలో వర్షపు నీరు ప్రవహించి కాలువలు పూడి పోవడంతో ప్రత్యేకంగా ప్రోక్లైనర్ ను తెప్పించి పూడిక తీత పనులను చేపడుతున్నారు. దాదాపు 400 మీటర్ల పొడవులో పూడిపోయిన కాలువలలో పూడిక తీత పనులను చేపడుతున్నామని ఉపసర్పంచ్ కంచర్ల లింగారెడ్డి బుధవారం రాత్రి తెలిపారు.

## సువార్త కూడికలకు ఆర్థిక సహాయం చేసిన టీడీపీ సీనియర్ నాయకుడు తాటికొండ బుగ్గరాముడు



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల టౌన్ స్థానిక 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు ఏర్పాటు చేసిన సువార్త కూడికలకు స్థానిక మంత్రి ఎన్ఎండి.ఫరూక్, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి.ఫిరోజ్,రాష్ట్ర యువ నాయకుడు ఎన్ ఎం డి.ఫయాజ్ ఆదేశాల మేరకు వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు 10వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎంతో భక్తి శ్రద్ధలతో క్రీస్తు సందేశం గురించి తెలుయపరచాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సభా నిర్వాహకులు డేనియల్, పాస్టర్ పాల్ జోసెఫ్,టీడీపీ నాయకులు హిమామ్ హుస్సేన్, వడ్డే నాగేంద్ర, చిన్న రాముడు, ఎలిశా తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వారి వర్ధంతి

పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి (ఫిబ్రవరి 11):-



భారతీయ జన సంఘ్ మాజీ అధ్యక్షులు, ఏకాత్మ మానవతావాదం రూపకర్త , కవి, రచయిత పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వారి వర్ధంతి సందర్భంగా ఈరోజు భారతీయ జనతా పార్టీ బేతంచర్ల కార్యాలయం నందు బేతంచెర్ల ఉపాధ్యక్షుడు కోట్ల హరికృష్ణ, మండల టౌన్ ప్రధాన కార్యదర్శిలు రమేష్ బాబు, లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సమర్పణ దివాస్ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి, రమేష్ బాబు ఉపేంద్ర ఉపాధ్యాయ వారి త్యాగాలను వారి యొక్క సేవలను నేటి తరాల వారు స్ఫూర్తిగా తీసుకొని ఆచరించడమే మనం వారికి అందించే నివాళి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బేతంచెర్ల టౌన్ ప్రధాన కార్యదర్శి శంకర్ నాయుడు, కార్యదర్శులు టైలర్. రాముడు,మణికంఠ, నాగేంద్రప్ప, ఎస్సీ మోర్చా టౌన్ అధ్యక్షుడు ఎల్లరాజు,ఓ. బి .సి మోర్చా జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ బిజెపి నాయకులుమోహన్ రావు ,ఉపేంద్ర,అరుణ్ కుమార్,ఆర్ ఆర్ బ్రదర్స్,మండల ఓబీసీ నాయకుడు లాలాశివుడు,బిజెపి నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి చిత్రపటానికి నివాళు లర్పించారు.

## పీ ఎం15 పాయింట్ ప్రోగ్రాం అమలు, రంజాన్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ ఉద్యోగుల కు సానుకూల నిర్ణయం పై ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ , ఆంధ్రప్రదేశ్ అభినందనలు

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని స్థానిక సలీం నగర్ లోని ఆల్ మేవా ఏపీ కార్యాలయం లో రాష్ట అధ్యక్షులు ఇంజనీర్ సయ్యద్ ఇమ్రాన్ పాష అధ్యక్షతన జరిగిన సమావేశంలో “ఇటీవల ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాతినిధ్యం వహించిన1)పవిత్ర రమజాన్ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు ఒక గంట ముందుగానే కార్యాలయం విడిచి వెళ్లేందుకు అనుమతి ఇవ్వడం.2) గత పది సంవత్సరాలుగా అమలు లో లేని, మైనారిటీ ల సంక్షేమం కోసం గతం లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పి ఎం 15 పాయింట్ ప్రోగ్రాం ను తిరిగి అమలు చేయడాన్ని. 3)రమజాన్ పండుగ నాడు ఎస్ ఎస్ సి ఇంగ్లీష్ పరీక్ష ఉండగా దాని తేదీ మార్పు చేయడం. పై మూడు అంశాలను తమ ప్రతినిధ్యానికి అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వ ఆర్డర్స్ ను ఇవ్వడం పట్ల ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ( ఆల్ మేవా) హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆల్ మేవా ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ పాషా మాట్లాడుతూ, ఈ నిర్ణయం మానవీయ పరిపాలనకు, మైనారిటీ ల సంక్షేమం, మతపరమైన ఆచారాల పట్ల గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఉపవాసం పాటిస్తూ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల భావాలను అర్థం చేసుకుని ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సమాజంలో విశ్వాసాన్ని బలోపేతం చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, మైనార్టీ వ్యవహారాల గౌరవ మంత్రి జనాబ్ ఎన్.ఎం.డి. ఫరూక్ కి మరియు సంబంధిత అధికారులకు సంస్థ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రజల భావాలను గౌరవిస్తూ తీసుకున్న ఈ నిర్ణయం సామాజిక సౌహార్దానికి దోహదపడుతుందని, భవిష్యత్తులో కూడా సేవాభావంతో ముందుకు సాగుతామని



ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేవా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎస్ఎండి అబులైజ్,నంద్యాల జిల్లా అధ్యక్షులు సయ్యద్ మహమ్మద్ ఫరూక్, ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి గౌస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ నబి రసూల్, షేక్ మొహమ్మద్ రఫీ, స్టీఫెన్స్ ఎంఎస్, నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ ఎం ఎండి నౌమాన్ బాష, ఎస్.అబ్దుల్ మునీర్, షేక్షావలి, సిరివెళ్ల అబిద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మెడికల్ మాఫియాను అరికట్టాలి-ప్రజారోగ్యాన్ని కాపాడాలి

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన పి పి పి విధానాన్ని రద్దు చేయాలి. ఫిబ్రవరి 14 రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆందోళనలో భాగంగా జిల్లాలో సిపిఐ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయండి. రాష్ట్రంలో మెడికల్ మాఫియాని అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడాలని. కూటమి ప్రభుత్వం తెచ్చిన పిపిపి విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో భారీగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్. రంగ నాయుడు. పిలుపు నిచ్చారు. పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయం నందు వాల్ పోస్టర్. విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్. రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్. బాబా ఫకృద్దీన్. ఏఐవైఎఫ్. జిల్లా కార్యదర్శి నాగరాముడు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి. జి. సోమన్న. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్సులు. భూమని. శ్రీనివాసులు. జి. లక్ష్మి దేవి. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి. డి. శ్రీనివాసులు. ఆంధ్రప్రదేశ్ వ్యవ సాయ కార్మిక సంఘం. వర్కింగ్ ప్రసిడెంట్. జి. హరనాథ్. చాఅంట. ఉపాధ్యక్షులు. శశిధర్ రెడ్డి. పాల్గొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ రాష్ట్రం. జిల్లాలో చిన్న ఆర్ఎంపి మొదలు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వరకు, గల్లీ మందుల దుకాణం మొదలు చెయిన్ ఫార్మసీల వరకు, చిన్న ల్యాబ్ మొదలు పెద్ద పెద్ద డయాగ్నోస్టిక్ సెంటర్లలో కమీషన్ల కోసం చేసే దందాలు అన్నీ ప్రత్యక్షంగాను, పరోక్షంగాను పేదవాళ్ల నడ్డి విరిచేస్తున్నాయని. నామమాత్ర ఆరోగ్య శ్రీ, ఎన్టీఆర్ వైద్య సేవల నిర్వహణతో రోగులు తప్పనిసరిగా ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుండడంతో మెడికల్ మాఫియా చెలరేగిపోతోందని సంబంధిత వృత్తిదారుల విద్యా ప్రమాణాల మొదలు వారి వృత్తి నియామకాలు, పరిరక్షణ, ప్రభుత్వం నిర్దేశించిన స్టయిఫండ్ ఎగగొట్టడం (మెడికల్ కాలేజీలలో దీని విలువ రూ.300 నుంచి రూ.500 కోట్లు) ఇలా ఎన్నో అంశాలలో అక్రమాలు జరుగుతున్నాయనిఇటీవలి కాలంలో పేట్రేగిపోతున్న మెడికల్ మాఫియా నేరుగా ఫార్మసీ కౌన్సిల్ను ఆక్రమించిన విధానం తీవ్ర ఆక్షేపణీయం. సంబంధిత ఫార్మసిస్ట్ సంఘాలు తెలిపిన పలు విషాయాలతో మెడికల్ మాఫియాలో ఎన్నో అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఐ ఇప్పటికే ప్రభుత్వ అధికారులను కోరటం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్-ప్రైవేట్-పార్టనర్షిప్ (పిపిపి) పేరుతో మెడికల్ కాలేజీలను, అనుబంధ ఆసుపత్రులను ప్రైవేటు శక్తులకు అప్పగించడంతో పేద, సామాన్య మధ్యతరగతి ప్రజల ఆరోగ్య సంరక్షణ: పేద విద్యార్థులకు వైద్య విద్య ప్రశ్నార్థకంగా మారింది. మెడికల్ మాఫియా అక్రమాలను అరికట్టాల్సిన సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నరని ఈ పరిస్థితుల్లో పలు కార్పొరేట్ ఆసుపత్రులలో శిక్షణ పొందిన నర్సులు, ఫార్మసిస్టుల





స్థానంలో ఏమాత్రం అర్హతలేని వ్యక్తులతో పనిచేయిస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మెడికల్ మాఫియాపై ప్రజలకు అవగాహన కల్పించాలి. మెడికల్ మాఫియాపై ప్రజల్లో చైతన్యం కలిగించి మహత్తర ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి మందుల ధరల్లో వ్యత్యాసాలు, ఫార్మా కంపెనీల ఆగడాలు, కార్పొరేట్ ఆసుపత్రుల దోపిడికి అడ్డుకట్టవేయాలని: మెడికల్ మాఫియా ఆగడాలు అరికట్టి, ప్రజారోగ్యాన్ని కాపాడాలని, ఆరోగ్యశ్రీని తగు నిధులు విడుదల చేసి సక్రమంగా అమలు జరిగేలా చూడాలని; మెడికల్ కాలేజీల పిపిపి విధానానికి స్వస్తిపలికి, ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14వ తేదీన రాష్ట్ర సమితి పిలుపుమేరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఆందోళనలు చేపట్టడం జరుగుతుందని ఈ ఆందోళనా కార్యక్రమాల్లో యావన్మంది ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పిలుపు నిచ్చారు.

## మన బాధ్యతలను సక్రమంగా నిర్వహించడమే మనం సమాజానికి ఇచ్చే గౌరవం







-డిఇఓ పి.జనార్దన్ రెడ్డి

-(శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో సొసైటీ డే కార్యక్రమం)

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక

గడివేముల లోని స్థానిక పాఠశాల శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో సొసైటీ డే కార్యక్రమం చాలా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా . డిఇఓ పి. జనార్దన్ రెడ్డి, ఉర్దూ డివిజనల్ ఇన్స్పెక్టర్ శ్రీ అస్మాద్దీన్,ఎస్సై సీసీ.నాగార్జున రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా డిఇఓ. పి. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ మన జీవితంలో మనం ఎదుగుతున్నామంటే దానికి కారణం ఈ సమాజమే. కానీ ఎదిగిన తర్వాత సమాజానికి మనం ఏమి తిరిగిస్తున్నాం అని ఆలోచించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మనం చిన్నగా మొదలుపెట్టిన మార్పు రేపు గొప్ప సత్ఫలితాలను ఇస్తుంది. మన బాధ్యతలను సక్రమంగా నిర్వహించడమే మనం సమాజానికి ఇచ్చే గౌరవం అని తెలియజేశారు. ఎస్సైనాగార్జున రెడ్డి మాట్లాడుతూ నీ గురించి పదిమంది గొప్పగా చెప్పుకోవాలంటే నువ్వు 100 మంది గొప్పవాళ్ళ గురించి తెలుసుకోవాలి. సమాజంలో గౌరవమైన వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి గొప్పదైనది. సమాజంలో అన్ని రకాల వారిని తయారు చేసేది ఉపాధ్యాయ వృత్తి. మీరంతా బాగా చదువుకొని మంచి ఉన్నత స్థాయిలో ఉంటారని ఆశిస్తున్నానని చెప్పడం జరిగినది. పాఠశాల కరెస్పాండెంట్ . రామేశ్వరరావు మాట్లాడుతూ సమాజం అంటే కేవలం వ్యక్తుల సమూహం కాదు అది పరస్పర సహాయం ప్రేమ మరియు బంధాల సమ్మేళనం. సమాజంలో సేవకు ప్రాధాన్యత ఇస్తూ కులమతాలకు అతీతంగా మానవతా దృక్పథంతో ఆరోగ్యకరమైన అభివృద్ధి చెందిన సమాజాన్ని నిర్మించడమే మన అందరి లక్ష్యం అని తెలిపారు. పాఠశాల ఏవో రాఘవేంద్రరావు మాట్లాడుతూ వ్యక్తిలో అంతర్గత శక్తులను సానబట్టి బాధ్యతాయుతమైన పౌరుడిగా తీర్చిదిద్దడమే విద్య. ప్రపంచంలో అన్ని విషయాలను అర్థం చేసుకోవడం మరియు సమాజంలో ఎలా మెలగాలను నేర్పడం విద్య యొక్క ప్రత్యేకత. సమాజంలో మనమందరం చిన్న చిన్న విషయాలకే కోప్పడకుండా పక్కవారికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలి ముఖ్యంగా మహిళలకు,వృద్ధులకు,చిన్న పిల్లలకు గౌరవం ఇవ్వాలి. చదువుకున్న విద్యను సమాజాభివృద్ధికి ఉపయోగించాలి. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి సమాజ నిర్మాణానికి తోడ్పడాలి అంటూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థుల పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభలో ఆదోని జిల్లా సాధనపై వినతి

**-ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య వైఖరి ఖండన.**

**ఆదోని (పల్లె వెలుగు):**
ఫిబ్రవరి 6 వ తేదీన ఎమ్మిగనూరు నియోజకవర్గం కలగట్ల గ్రామంలో జరిగిన అధికారిక ప్రభుత్వ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేసిన సందర్భంగా, పశ్చిమ ప్రాంత ప్రజల తరపున ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ద్వారా ప్రోటోకాల్ ప్రకారం వినతిపత్రం సమర్పించేందుకు ముందుగా ఉన్నత పోలీసు అధికారులకు లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేయబడింది.అయితే, ప్రజల ఆర్థికసామాజిక సమస్యలను ప్రతిబింబించే ఆ వినతిపత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రికి అందించేందుకు అనుమతి ఇవ్వకుండా అధికారులు నిరోధించడం తీవ్రంగా ఖండించదగిన విషయం. ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాలకు చెందిన ప్రజలు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలు ఉన్నత విద్యావకాశాల లేమి వల్ల విద్యార్థుల ఇబ్బందులు. వర్షాధార వ్యవసాయం కారణంగా రైతుల ఆర్థిక సంక్షోభం. ఉపాధి అవకాశాల లేమితో ఇతర రాష్ట్రాలకు వలసలు. త్రాగునీరు, సాగునీరు ప్రాజెక్టుల లోటుపరిశ్రమల అభివృద్ధి లేకపోవడం ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ప్రకటిస్తే, పరిపాలన సౌలభ్యం పెరిగి,విద్యవైద్యం వ్యవసాయం రంగాల్లో అభివృద్ధి జరుగుతుంది. కొత్త పరిశ్రమలు స్థాపించబడి



ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. పశ్చిమ ప్రాంత ప్రజల వలసలు తగ్గుతాయి.ఈ ప్రజా సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులను నేరుగా విన్నవించేందుకు దివ్యాంగుడైన నేను, కమతం వెంకటేష్, జేఏసీ రూపకల్పన చేసిన ఐదు నియోజకవర్గాల పతాకానీ ఎమ్మిగనూరులో మండలం కలుగొట్ల గ్రామం నిర్వహిస్తున్న మాభూమి మా హక్కు ప్రభుత్వ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సభలో ప్రస్తవిస్తుండగా సడన్ గా ఆదోని జిల్లా జెండా చూపటంతో సీఎం సీరియస్ సభలో సైలెంట్ వాతావరణం నెలకొంది వినతిని తెలియజేసాను. అయితే సభలో "కూర్చో, తమాషాలు చేస్తున్నావా ప్రజలు అడిగితే ఇస్తాను, నువ్వు అడిగితే ఇస్తామా అని వ్యంగ్యంగా మాట్లాడటం చాలా విచారకరం.ప్రజాస్వామ్యంలో ప్రజల తరఫున ప్రశ్నించడం తప్పు కాదు. వామపక్ష ఉద్యమాల స్ఫూర్తితో, రాజ్యాంగం కల్పించిన హక్కుల మేరకు ప్రజల సమస్యలను ప్రస్తావించడం మా బాధ్యత.ఈ సంఘటనపై సోషల్ మీడియా, పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో విస్తృత ప్రచారం జరగడం జరిగింది. అనంతరం ఆలూరు జేఏసీ సాధన సమితి



ఆధ్వర్యంలో 61 రోజులుగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం విరమించారు ఈ సందర్భంగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులైన ఉద్యమానికి అంగవైకల్యం అడ్డు కాదు పోలీస్ కంచుకోట ను విరోచితంగా దూసుకెళ్లి ధైర్య సాహసలతో సభలో సీఎం గారితో ముఖాముఖి మాట్లాడారు కమతం వెంకటేష్. ఘనంగా సన్మానించడం జరిగింది 5 నియోజకవర్గం మరియు పెద్ద హరివాణం ప్రాంత ప్రజలు నన్ను సన్మానించడం ద్వారా మరింత ప్రజాసేవ చేయాలనే స్ఫూర్తి కలిగింది.ప్రజల ఆవేదనను అణచివేయకుండా, ఆదోని జిల్లా సాధనపై ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలి. పశ్చిమ ప్రాంత అభివృద్ధే మా లక్ష్యం ప్రజల హక్కుల కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది.
ఉద్యమాభినందనలతో కమతం వెంకటేష్ వికలాంగ ప్రజా ప్రతినిధి & జేఏసీ నాయకుడు ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అశోక్ నంద రెడ్డి రఘురామయ్య కృష్ణమూర్తి గోపాల ఆచారి సిపిఐ పట్టణ కార్యదర్శి వీరేష్ భూపేష్ కత్తి రామాంజనేయులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# అక్షరాంధ్ర తరగతుల పరిశీలన



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా చాంద్‌బాడా ప్రాంతంలో నిర్వహిస్తున్న అక్షరాంధ్ర తరగతులను కమిషనర్ బి శేషన్న , మేప్మా పీడీ వెంకటదాస్ , మేప్మా సిఎంఎం భాస్కర్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. తరగతుల నిర్వహణ, హాజరు, బోధన విధానాలపై వారు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చదువు నేర్చుకోవడానికి వచ్చిన అభ్యాసులతో కమిషనర్ బి శేషన్న మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అక్షరాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని అక్షరాస్యులుగా మారాలని సూచించారు. విద్యతో వ్యక్తిగత అభివృద్ధి మాత్రమే కాక సమాజ ప్రగతికి దోహదం అవుతుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి 28న నిర్వహించే ముందస్తు పరీక్షలో అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని, మార్చి 29న జరిగే తుది పరీక్షలో ఉత్తీర్ణులు అయి రాష్ట్ర అక్షరాస్యత శాతాన్ని పెంచడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.?

# నాలుగు లేబర్ కోడ్ల రద్దు చేయాలి

**కొలిమిగుండ్లలో ఎఐటియుసి ఆధ్వర్యంలో భారీ నిరసన**



**కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్ )రిపోర్టర్ మహేష్ :-**
కొలిమిగుండ్ల గ్రామంలోని స్థానిక క్రాసింగ్ సెంటర్ వద్ద కేంద్ర ప్రభుత్వంతీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించాయి.వివరాల్లోకి వెళితే, కొలిమిగుండ్ల మండల ఎఐటియుసి యూనియన్ అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ, గతంలో అమల్లో ఉన్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటిని నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం ద్వారా కార్మికుల హక్కులను హరించడమే కాకుండా వారి శ్రమను దోపిడీ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఈ కొత్త లేబర్ కోడ్లు కార్మికులకు నష్టం కలిగించే విధంగా ఉన్నాయని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కావున కొలిమిగుండ్ల మండలంలోని అన్ని కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు ఐక్యంగా ముందుకు వచ్చి రేపు జరగబోయే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ కార్యదర్శి సూర్యనారాయణ, రైతు సంఘం సభ్యులు రమణయ్య, ఆటో యూనియన్ అధ్యక్షుడు చంటి, ఉపాధ్యక్షుడు శ్రీరంగ, ఆటో యూనియన్ కార్యదర్శి కంబగిరి స్వామి, సహాయ కార్యదర్శి నాగరాజు, కంబయ్య, రామయ్య, దేవా, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహా నిధి పేదల పాలిట పెన్నిది







**ఆదోని (పల్లె వెలుగు):**
ఈరోజు ఆదోని పట్టణంలో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు కార్యాలయంలో, ఆదోని టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అన్న చేతుల మీదుగా బాధితులకు పంపిణీ చేయడం.ఉమపతి నాయుడు అన్నగారూ మాట్లాడుతూ ఈరోజు మొత్తం 58 మంది లబ్ధిదారులకు తాను రూ.27, 63,678 /- లక్ష్యాల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించాము అని చెప్పారు ఇప్పటివరకు మన ద్వారా సీఎం రిఫండ్ కింద వివిధ కారణాలతో హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్న వేద ప్రజలకు చేయూత ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు గ్రామ వార్డు నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

# ప్యాపిలికి కొత్త వెలుగులు-ఎమ్మెల్యే కోట్ల కృషితో జిగేల్ మంటున్న పట్టణం



**పల్లె వెలుగు -ప్యాపిలి**
ప్యాపిలి పట్టణం సరికొత్త శోభను సంతరించుకుంది. గత కొంతకాలంగా చీకటిలో ఉన్న ప్రధాన రహదారులు ఇప్పుడు విద్యుత్ వెలుగులతో జిగేల్‌మంటున్నాయి. డోన్ ఎమ్మెల్యే కోట్ల



జయసూర్యప్రకాష్ రెడ్డి ప్రత్యేక చొరవతో, 30 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన డివైడర్ లైట్లు వెలగడంతో పట్టణ రూపురేఖలే మారిపోయాయి. అత్యంత ఆకర్షణీయంగా డివైడర్ మార్గం. పట్టణంలోని ప్రధాన రహదారి మధ్యలో ఉన్న డివైడర్ల వెంబడి అత్యాధునిక ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ప్రమాదాలు నివారించేలా ఈ లైటింగ్ వ్యవస్థను డిజైన్ చేశారు. ఈ ఏర్పాటుతో ప్యాపిలి పట్టణం ఇప్పుడు నగరాన్ని తలపిస్తూ అత్యంత అందంగా, కాంతివంతంగా కనిపిస్తోంది. ప్రజల హర్షం. ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిపై చూపిస్తున్న శ్రద్ధ పట్ల స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "చాలా కాలంగా ఎదురుచూస్తున్న డివైడర్ లైట్ల సమస్యను ఎమ్మెల్యే వెంటనే పరిష్కరించారు. ఇప్పుడు రాత్రి వేళల్లో రోడ్లపై వెళ్లాలంటే భయం లేదు, పట్టణం కూడా చాలా కళకళలాడుతోంది," అని స్థానికులు పేర్కొంటున్నారు. అభివృద్ధి పథంలో డోన్ నియోజకవర్గం. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ఎమ్మెల్యే కోట్ల ముందుకు సాగుతున్నారు. ప్యాపిలిలో జరిగిన ఈ అభివృద్ధి పనులు కేవలం ప్రారంభం మాత్రమేనని, రానున్న రోజుల్లో పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీశైలం బయలుదేరిన శివ స్వాములు



**రుద్రవరం. పల్లె వెలుగు :**
రుద్రవరం మండలంలోని బి. నాగిరెడ్డిపల్లి గ్రామంలో దాదాపు 40 రోజుల దీక్ష పూర్తి చేసుకొని బుధవారం శివ స్వాములు శ్రీశైలం యాత్రకు బయలుదేరారు. సందర్భంగా అర్చకులు వారణాసి గోపిశర్మ శివ స్వాములకు ఇరుముడి కట్టే కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. గ్రామం లో భక్తులు శివనామస్మరణతో పండుగ వాతావరణం నెలకొన్నది. మహాశివరాత్రి పండుగ నాటికి మల్లన్న దర్శనం కోసం శివ స్వాములు దాదాపుగా 15 మంది బయలుదేరారు.

# అమరగాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 52వ వర్ధంతి

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 11 పల్లె వెలుగు**
అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 52వ వర్ధంతి ఘనంగా జరిపారు బుధవారం నాడు ఆళ్లగడ్డ పట్టణంలోని వైపిపిఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా శ్రీ లలిత కళా సమితి వ్యవస్థాపకులు బిజ్జంవెంకటేశ్వర్ రెడ్డి సుధాకర్ రెడ్డి ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తన గాన మాధుర్యంతో ఎన్నో ఓవైద్యమైన పాటలతో జానపద పౌరాణిక సాంఘిక మొదలగు ఎన్నో మధురాతి మధురమైన పాటలు వినిపించి అమరుడైన అమరజీవి ఘంటసాల 52వ వర్ధంతి జరుపుకోవడం ఆయన భౌతికంగా లేకపోయినా ఆయన పాడిన పాటలు నాటికే నేటికీ ఏనాటికైనా సువర్ణ అక్షరాలతో లిక్కింపబడి చిరస్థాయిగా తెలుగు ప్రజల హృదయాల్లో ఉన్నారన్నారు. రిటైర్డ్ హెడ్మాస్టర్ కె వెంకట్ రెడ్డి వై నూర్ మహమ్మద్ , కమల్ భాష పాల్గొన్నారు.



పల్లె వెలుగు
అవినీతిపై నిఘా RNI-APTEL/2012/46499
గురువారం 12-02-2026

# చందలూరు గ్రామంలో ఘనంగా పార్వేట ఉత్సవాలు



**రుద్రవరం.పల్లె వెలుగు :** మండలంలోని చందలూరు గ్రామంలో బుధవారం ఘనంగా పార్వేట ఉత్సవాలు జరిగాయి. అహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ పల్లకి నక్కల దీన్నే నుంచి చందలూరు గ్రామ సమీపంలోకి రాగానే గ్రామ పెద్దలు ఆనవాయితి ప్రకారము డప్పులు,మంగళ వాయిద్యాలతో ఉత్సవ పల్లకిని గ్రామంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపిక చేయబడిన తెలుపుపై ఉత్సవ పల్లకిని కొలువు తీర్చు గ్రామస్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.?

# శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి క్షేత్రంలో శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాల్వబుగ్గ శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 14 నుండి 19 వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను బుధవారం పోలీసు ఉన్నతాధికారులు సమీక్షించారు. ముఖ్య అంశాలు: పరిశీలన: కర్నూలు సబ్ డివిజన్ డీఎస్పీ జీ. బాబు ప్రసాద్ నేతృత్వంలో అధికారుల బృందం ఆలయ పరిసరాలను, క్యూ లైన్లను మరియు వాహనాల పార్కింగ్ ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ముందస్తు జాగ్రత్తలు: ఉత్సవాల సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, తొక్కిసలాట వంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై ఆలయ కమిటీకి మరియు కార్యనిర్వహణాధికారికి పలు సూచనలు చేశారు. సమన్వయం: ఉత్సవాలను అత్యంత ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని, పోలీసు యంత్రాంగం మరియు ఆలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీ. చంద్రబాబు నాయుడు, ఓర్వకల్లు ఎస్సై సునీల్ కుమార్, ఉలిందకొండ ఎస్సై ధనంజయ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శివదీక్షా మహాపీఠంలో భక్తి పారవశ్యం





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** శివస్వాములకు బిక్ష వడ్డించిన కాటసాని. వైఎస్ఆర్సీపీ యువజన నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం. కర్నూలు వినాయక ఘాట్ లోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఉన్న శివదీక్షా మహాపీఠంలో శివస్వాములకు నిర్వహించిన 'బిక్ష' కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య సాగింది. వైఎస్ఆర్సీపీ నాయకులు సాయి కుమార్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యువ నాయకత్వంతో కలిసి ప్రత్యేక పూజలు:ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపీ యువ నాయకులు ఎద్దుల శివారెడ్డి మరియు ఇతర యూత్ లీడర్లతో కలిసి కాటసాని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివస్వాములకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా కాటసాని మాట్లాడుతూ.. శివస్వాములకు సేవ చేయడం పుణ్యకార్యమని, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో యువత చురుగ్గా పాల్గొనడం అభినందనీయమని కొనియాడారు.యువతే పార్టీకి బలము - ఎద్దుల శివారెడ్డి:కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు ఎద్దుల శివారెడ్డి మాట్లాడుతూ.. సమాజ సేవా కార్యక్రమాల్లోనూ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ యువతను భాగస్వాములను చేస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ కార్పొరేటర్లు, మండల నాయకులు, పెద్ద సంఖ్యలో శివదీక్షాధారులు పాల్గొన్నారు.

# శివరాత్రి విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత ల పై ప్రచారం

**పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి (ఫిబ్రవరి 11 ):-** ఫిబ్రవరి15 న శివరాత్రి పండుగ పురస్కరించుకుని "త్రైతసిద్ధాంతం- ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక డోన్ కమిటీ& హుసేనాపురం కమిటీ ల" సభ్యుల ఆధ్వర్యంలో ఈరోజు ఈరోజు నంద్యాల జిల్లా, బేతం చర్ల మండలం లోని హుస్నాపురం గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంథాల ప్రచారం, శివరాత్రి పండుగ పై ప్రచారం చేయడం జరిగింది.(శివరాత్రి పండుగ విశిష్టత: శివలింగం పైన ఉన్న "మూడు విభూతి రేఖలు జీవాత్మ ఆత్మ పరమాత్మ లకు గుర్తు" అని, ఆత్మ ను ఆరాధిస్తే జీవుడు మోక్షం పొందుతాడు అని, అందుకే "మధ్య లో ఉండే విభూతి రేఖకు ఎర్రని బొట్టు పెడుతారు".. మూడు ఆత్మ ల వివరణ తెలుసుకోవడం ఆధ్యాత్మికం లో ముఖ్యమైన విషయం.. శివరాత్రి జాగరణ అంటే మాయ పట్ల జాగృతి కలిగి శ్రద్ధ గా జ్ఞానం పొంది ఇతరులకు కూడా దైవ జ్ఞానం ను తెలియజేయడం అని అర్థం... త్రిగుణములు లేని స్థితిని "రాత్రి" అంటారు., "శి" అనే బీజాక్షరం అగ్నికి గుర్తు, అలాగే "వ" అనే బీజాక్షరం నీరు కి గుర్తు అగ్ని ఏవిధంగా నీటిని దహించి ఆవిరి చేస్తుందో అలాగే జ్ఞానాగ్ని అనేది కర్మ ను కాల్చి వేస్తుంది తద్వారా జీవుడు జన్మ లు నుండి బయట పడి మోక్షం పొందుతాడు.. త్రిగుణములు లేని దైవం ను చేరుతాడు "అందుకే శివరాత్రిని మోక్ష రాత్రి", అని అంటారు. కావున అందరూ మోక్షం పొందాలి అనేది శివరాత్రి పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. (జీవితం లో ఒక సంవత్సర కాలం గడిచి పోయినది అని గుర్తు చేయడానికి ఈ పండుగలు వస్తున్నాయి అని అర్థం చేసుకోవాలి విలువైన సమయాన్ని , ఆయుష్షు ను దైవ ధ్యాస లో ఉంచాలి అనేదే ఈ పండుగ ల అంతరార్థం.) కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- డోన్ కమిటీ అద్యక్షుడు, సభ్యులు నాగార్జున గారు,నాగేంద్ర, వెంకటేశ్వర్లు, మద్దిలేటి, వెంకటేష్, మహేష్, సర్వేశ్వరయ్య, సుబ్బయ్య, సుంకన్న, శ్రీరాములు, జయశ్రీలు పాల్గొన్నారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక డోన్ కమిటీ , హుసేనాపురం కమిటీ ల సభ్యులు.



# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం: ఆర్డీవో


***దర్శనానికి వచ్చే భక్తులకు అత్యధిక ప్రాధాన్యత***
***వందమంది సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు***
***పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించండి***





**మహానంది, పల్లె వెలుగు** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేద్దామని నంద్యాల ఆర్డీవో చల్లా విశ్వనాథ్ పేర్కొన్నారు.బుధవారం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల రెండవ కోఆర్డినేషన్ మీటింగ్ మహానంది దేవస్థానంలోని పోచా బ్రహ్మానంద రెడ్డి విశ్రాంతిభవనం నందు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ.. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. వైద్య సదుపాయాలు, అగ్ని ప్రమాదాలకు నివారణకు ఫైర్ ఇంజన్లు ఏర్పాటు చేయాలన్నారు.పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా డంపు చేయడానికి ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయాలని సూచించారు. దైవ దర్శనార్థం వచ్చే భక్తులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్లాలన్నారు.ఈవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో, పాల్గొనే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాలకు వేలాది మంది భక్తుల కోసం ప్రత్యేక దర్శన క్యూలైన్ లు ఏర్పాటు చేసి,క్యూలైన్ లలో త్రాగునీరు, మజ్జిగ వితరణ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాము అన్నారు. క్షేత్రానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల భద్రతా దృష్ట్యా ప్రస్తుతం ఉన్న సీసీ కెమెరాలకు అదనంగా, కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.దర్శనం అనంతరం భక్తులకు అన్ని సామాజిక సంఘాల సమన్వయంతో అన్నదాన వితరణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.క్షేత్రానికి వచ్చే వేలాది మంది భక్తుల కోసం జాగరణ సమయంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏఎస్పీ జావలి మాట్లాడుతూ.. శివరాత్రి బ్రహ్మోత్సవాలకు క్షేత్రం నకు వచ్చే భక్తులకు ఎటువంటి అవరోధాలు జరగకుండా వందమంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సీసీ కెమెరాలు, మొబైల్ పార్టీలతో నిరంతరం నిఘా ఉంచుతామన్నారు. భక్తుల రద్దీనీ దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతుందన్నారు. ఎక్సైజ్ సీఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ.. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహానంది మండలంలోని బుక్కాపురం, తిమ్మాపురం గ్రామాల్లో ఈనెల 14వ తేదీ నుంచి 17 వరకు మద్యం అమ్మకాలను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఈవో శ్రీనివాసరెడ్డితో ఆర్డీవో, ఏఎస్పి కలిసి మహానందిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పనులను పరిశీలించారు.ఈ సమావేశంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, తహసిల్దార్లు పీ. రమాదేవి, ఎస్. శ్రీనివాసులు, ఎంపీడీవో మహబూబ్ దౌలా, సీఐ శ్రీనివాసులు రెడ్డి, ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, అటవీ శాఖ డిఆర్ఓ హైమావతి, డాక్టర్ వెంకట రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్, ఆలయ ఏఈఓ మధు, ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, నీలకంఠ రాజు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, ఎంపీహెచ్ఈవో హుస్సేన్ రెడ్డి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో గౌరవంగా మాట్లాడుతూ వారిని గైడ్ చేయండి









***-మీకు నియమించిన డ్యూటీ ప్రదేశంలో అప్రమత్తంగా ఉండాలి***
***-సాయుధ బలగాల సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్***

**పల్లె వెలుగు శ్రీశైలం..** శ్రీశైలం నందు జరుగుచున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా బందోబస్తు విధులకు స్పెషల్ పార్టీ, ఆర్ముడు రిజర్వు సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు సిబ్బంది కర్నూలు, నంద్యాల అన్నమయ్య మొదలగు జిల్లాల నుండి సుమారు 180 మంది సాయుధ బలగాల సిబ్బందికి జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీశైలంలో శివదీక్ష ధరించిన భక్తులకు సుధూర ప్రాంతాల నుండి ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రయాణించి దైవదర్శనానికి రావడం జరుగుతుందని కావున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా గౌరవప్రధంగా మాట్లాడుతూ వారు వెళ్ళవలసిన మార్గాల వైపు క్రమశిక్షణతో వెళ్లి దర్శనం చేసుకునే విధంగా దిశా నిర్దేశం చేయాలన్నారు.విధులలో ఉన్న సిబ్బంది ఎట్టి పరిస్థితులలోనూ సహనం కోల్పోరాదు.మీకు కేటాయించిన ప్రదేశాలలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలి.ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి.బందోబస్తుకు వచ్చిన సిబ్బందిని రెండు సెక్షన్లుగా విభజించి చంద్రావతి కళ్యాణమండపం, ఫ్రీ క్యూ లైన్ ,లడ్డు కౌంటర్, గంగాధర మండపం, నంది సర్కిల్, దాసరి సత్రం ,ఆర్టీసీ బస్టాండ్ ,సిద్ధరామయ్య కాంప్లెక్స్ ,పాతాళగంగ, స్నాన ఘట్టాలు మరియు పార్కింగ్ ప్రదేశాలలో విధులు నిర్వహించేలా



చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ శ్రీశైలం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జీవన్ గంగానాథ్ బాబు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్ మరియు బాబు మరికొందరు అధికారులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

**సూర్యాపేట ఫిబ్రవరి 11**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బుధవారం స్థానిక కృష్ణానగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన వార్డు నంబర్ 14, పోలింగ్ స్టేషన్ నంబర్ 49 వద్ద ఓటు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని.పిలుపునిచ్చారు. ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి చేరుకుని నిర్భయంగా ఓటు వేయాలని, స్థానిక స్వపరిపాలనలో భాగస్వాములు కావాలని సూచించారు.మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగు తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో జడ్పి ఉన్నత పాఠశాల, ఆనంద్ విద్యా మందిర్ హై స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తేజ్ హై స్కూల్, చుక్కారామయ్య హై స్కూల్, కుడకుడలోని ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి సందర్శించి ఏర్పాట్లు,



ఓటింగ్ విధానాన్ని పరిశీలించారు.

# శ్రీశైలానికి వచ్చే భక్తులకు మెరుగైన ఏర్పాట్లు





**-దర్శనానికి వచ్చే భక్తులు సంయమనం పాటించాలి**
**-జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా**

పల్లె వెలుగు శ్రీశైలం.
శ్రీశైల బ్రహ్మోత్సవాల సందర్భంగా క్షేత్రానికి వచ్చే భక్తుల కోసం పూర్తి స్థాయి ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం శ్రీశైలం కమాండ్ కంట్రోల్ రూంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల దృష్ట్యా జిల్లా యంత్రాంగం సమన్వయంతో దేవాదాయ, అటవీ, పోలీసు, రెవెన్యూ తదితర శాఖలు సమగ్ర చర్యలు చేపట్టాయని తెలిపారు. ఈ ఏడాది కాలినడకన వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. నిన్న ఒక్కరోజే స్వామి, అమ్మవార్లను సుమారు 71 వేల మంది భక్తులు దర్శించుకున్నారని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం స్పర్శ దర్శనం, అలంకార దర్శనం కోసం వేర్వేరు క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్పర్శ దర్శనానికి కొంత సమయం ఎక్కువగా, అలంకార దర్శనం తక్కువ సమయంలో పూర్తవుతుందని చెప్పారు. అధిక రద్దీ కారణంగా దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టే అవకాశం ఉన్నందున భక్తులు సహనంతో వ్యవహరించాలని సూచించారు. శ్రీశైలం క్షేత్రానికి వచ్చే ప్రతి భక్తుడు ఆధ్యాత్మిక భావనతో దర్శనానికి వస్తారని, అదే భక్తి భావాన్ని దర్శనం పూర్తయ్యే వరకు కొనసాగించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అలాగే క్షేత్ర పరిశుభ్రతను కాపాడేందుకు భక్తులు ఉపయోగించిన ఆహార పదార్థాల అవశేషాలు, ప్లాస్టిక్ వస్తువులను తప్పనిసరిగా డస్ట్‌బిన్స్‌లో వేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారుల సహకారంతో బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. రవాణా సౌకర్యం కోసం అదనంగా 460 బస్సులు నడుపుతున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని ఇతర శైవ క్షేత్రాల్లో కూడా ఇదే తరహా ఏర్పాట్లు చేపట్టామని, మహానంది క్షేత్రంలో శివరాత్రి సందర్భంగా సుమారు 30 వేల మంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

## శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు-శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామి






పల్లె వెలుగు శ్రీశైలం...
అమ్మవారికి తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున పట్టువస్త్రాలు సమర్పించిన డిప్యూటీ ఈవో లోకనాథం దంపతులు?.నంద్యాల జిల్లా శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వైభవంగా జరుగుతున్నాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున డిప్యూటీ ఈవో లోకనాథం దంపతులు,తిరుమల దేవస్థానం వేదపండితులు శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవారికి ఆనవాయితీగా పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న తిరుమల తిరుపతి దేవస్థానం డిప్యూటీ ఈవో లోకనాథం దంపతులు,తిరుమల దేవస్థానం వేదపండితులకు శ్రీశైలం ఆలయ చైర్మన్ రమేష్ నాయుడు,ఈవో శ్రీనివాసరావు ట్రస్ట్ బోర్డు మెంబర్లు అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం శ్రీస్వామి అమ్మవార్ల పట్టు వస్త్రాలకు శ్రీశైల దేవస్థానం ప్రధానర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రదక్షణలు నిర్వహించి శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవారికి శాస్త్రోక్తంగా పట్టువస్త్రాలు సమర్పించారు అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో శ్రీశైలం దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు ఈవో శ్రీనివాసరావు ట్రస్ట్ బోర్డు మెంబర్లు, తిరుమల తిరుపతి దేవస్థానం డిప్యూటీ ఈవో లోకనాథం దంపతులు శ్రీశైలం శ్రీ స్వామి అమ్మవార్ల శేషవస్త్రాలతో సత్కరించి శ్రీస్వామి అమ్మవార్ల లడ్డు ప్రసాదాలను అందించగా అర్చకులు వేదపండితులు శాస్త్రోక్తంగా వేద ఆశీర్వచనలిచ్చి దీవించారు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో తిరుమల తిరుపతి దేవస్థానం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం ఎంతో ఆనందం కలిగింది అన్నారు అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం డిప్యూటీ ఈవో లోకనాథం శ్రీశైలం చైర్మన్ రమేష్ నాయుడు ఈవో శ్రీనివాసరావును శేష వస్త్రాలతో సత్కరించారు.

## శ్రీశైలంలో కొనసాగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు








**-నాలుగవ రోజు మయూర వాహన సేవ దర్శనమిచ్చిన స్వామి అమ్మవారు**

పల్లె వెలుగు శ్రీశైలం
నంద్యాల జిల్లా శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సంబరాలు అంబరాన్నంటాయి నాల్గవ రోజు మయూర వాహన సేవ భ్రమరాంబ సమేతుడైన మల్లికార్జునస్వామి మయూర వాహన సేవ భక్తులకు దర్శనమిచ్చారు శ్రీశైలం ఆలయం విద్యుత్ దీపకాంతులతో మిరిమిట్లు గొలుపుతూ భక్తులను ఆకట్టుకుంది ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు అర్చకులు,వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో మయూర వాహన సేవ ఆవహింపజేసి అర్చకస్వాములు వాహన పూజలు నిర్వహించి ప్రత్యేక హారతులిచ్చారు అనంతరం శ్రీస్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను విద్యుత్ దీప కాంతుల నడుమ కన్నులపండువగా గ్రామోత్సవానికి తరలివేళ్ళగా రాజగోపురం గుండ మయూర వాహన సేవ స్వామిఅమ్మవార్లను ఊరేగింపుగా బాజా బజంత్రీల నడుమ బ్యాండ్ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా శ్రీశైలం పురవీధుల్లో విహరించేందుకు మయూర వాహన సేవ స్వామి అమ్మవార్లు విహరిస్తుండగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కనులారా దర్శించుకుని కర్పూర నీరాజనాలర్పించారు ఉత్సవమూర్తుల ముందు కళాకారుల ఆటపాటలు నృత్యాలు, కోలాటాలు, భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ వాహనసేవ పూజ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు,ఈవో శ్రీనివాసరావు, ట్రస్ట్ బోర్డు మెంబర్లు దంపతులు అర్చకులు అధికారులు పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌ప్రజ్ఞాపూర్‌లో బీజేపీ ఎన్నికల ప్రచారం

పల్లె వెలుగు శ్రీశైలం



మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్‌ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా ఎంపీ ఈటెల రాజేందర్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాలుగో వార్డు అభ్యర్థి రొట్టెల శ్రీనివాస్, ఐదో వార్డు అభ్యర్థి సల్ల అన్నపూర్ణ అభిమానులు ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, పట్టణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఆకుల విజయ, విశాలిని, పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మాజీ జెడ్పీటీసీ సింగం సత్తయ్య, సీనియర్ నాయకులు జశ్వంత్ రెడ్డి, నత్తి మల్లేష్, కే. ప్రసాద్, లక్ష్మణ్ గౌడ్, ఇల్లు రామ్ రెడ్డి, నల్లగాన శ్రీనివాస్, కే. రాములు తదితరులు పాల్గొన్నారు. కమలం పువ్వు గుర్తుకే మన ఓటు అంటూ ఈటెల రాజేందర్ పిలుపునిస్తూ, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు ఘన విజయం అందించాలని కోరారు.కమలం గుర్తుకు ఓటు వేయాలని ఈటెల పిలుపు. కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా విస్తృత ప్రచారం. ప్రజల నుంచి మంచి స్పందన. భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి.

## మహానందీశ్వరునికి కాణిపాకం దేవస్థానం పట్టువస్త్రాలు




మహానంది, పల్లె వెలుగు
మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన మహానందీశ్వరస్వామి, కామేశ్వరీదేవి అమ్మవార్లకు పట్టువస్త్రాలను చిత్తూరు జిల్లా కాణిపాకం క్షేత్రం నుంచి దేవస్థానం అధికారులు భక్తిశ్రద్ధలతో తీసుకువచ్చి సమర్పించారు. బుధవారం రాత్రి మహానందికి చేరుకున్న ఈవో పెంచల కిశోర్, ధర్మకర్తల మండలి ఛైర్మన్ సురేంద్రబాబు, ధర్మకర్తలు, పండితులు, ప్రధానార్చకులు, మహానందిలో 13 నుంచి 18 వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మో త్సవాల గౌరవార్థం తీసుకువచ్చారు. వీటిని మహానందిలోని ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి, వేదపండితులు రవిశంకరఅవధానికి అందజేశారు. అనంతరం కాణిపాకం దేవస్థానం అధికారులు, పండితులకు మహానంది దేవస్థానం తరుపున సత్కరించి ప్రసాదాలు అందజేశారు.


## కాంగ్రెస్ పాలనలోనే పట్టణాల సమగ్ర అభివృద్ధి సాధ్యం:మంత్రి శ్రీధర్ బాబు

**-తాండూరు, వికారాబాద్, చేవెళ్లలో ఎన్నికల ప్రచార సభలు**
**-పట్టణ మౌలిక సదుపాయాల పునరుజ్జీవనం**
**-యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**



తాండూరు /వికారాబాద్ /చేవెళ్ల, ఫిబ్రవరి 11:
తెలంగాణలో అర్థవంతమైన పట్టణాభివృద్ధి కాంగ్రెస్ నాయకత్వంలోనే సాధ్యమని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. తాండూరు, వికారాబాద్, చేవెళ్ల పట్టణాల్లో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచార సభల్లో మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన మున్సిపాలిటీలను ఇప్పుడు ప్రణాళికాబద్ధమైన పౌర మౌలిక సదుపాయాలు, మెరుగైన సేవలు, బాధ్యతాయుత ఆర్థిక నిర్వహణతో తిరిగి పుంజుకుంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తోందని చెప్పారు. యువత భవిష్యత్తుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఆయన తెలిపారు. ఇప్పటికే డెబ్బై వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. దీని ద్వారా తెలంగాణను భవిష్యత్‌కు సిద్ధమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. కొన్ని వర్గాలు తప్పుడు ప్రచారం చేస్తున్నప్పటికీ, ప్రజల నుంచి లభిస్తున్న బలమైన స్పందన కాంగ్రెస్ ప్రభుత్వంపై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. సమగ్ర పట్టణాభివృద్ధి, సమాన అవకాశాల కల్పన అనే కాంగ్రెస్ దృక్పథానికి ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం దక్కుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ముఖ్యమంత్రి రేవంత్



కొడంగల్, ఫిబ్రవరి 11
తెలంగాణ ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రేవంత్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొడంగల్ పట్టణంలోని ఆరవ వార్డు పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటు వేశారు. సాధారణ ఓటర్ల మాదిరిగానే పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు నమోదు చేశారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరిన ముఖ్యమంత్రి తాండూరు రోడ్డులో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద దిగారు. అక్కడి నుంచి భద్రతా ఏర్పాట్ల మధ్య పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన సందేశమిచ్చినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన అనంతరం ఆయన కొద్దిసేపు అక్కడే నిలిచి అధికారులతో మాట్లాడినట్లు సమాచారం. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగుతున్నట్లు ఆయన సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఓటు ప్రక్రియ పూర్తయ్యిన తర్వాత ముఖ్యమంత్రి ప్రత్యేక హెలికాప్టర్‌లో తిరిగి హైదరాబాద్‌కు ప్రయాణమయ్యారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ రాష్ట్ర ప్రజలు తప్పక ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

## నల్గొండ 33వ డివిజన్‌లో ఓటు హక్కు వినియోగం

-మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
-మెరుగైన మౌలిక సదుపాయాల కోసం ఓటేయాలని విజ్ఞప్తి



నల్గొండ, ఫిబ్రవరి 11 పల్లె వెలుగు :
నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నల్గొండ 33వ డివిజన్ పరిధిలోని పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యమని పేర్కొన్నారు. ఓటు మన ప్రాంత భవిష్యత్తును నిర్ణయించే శక్తివంతమైన సాధనమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని వివరించారు. మెరుగైన మౌలిక సదుపాయాలు, పారదర్శక పాలన, అభివృద్ధి కోసం ప్రతి ఓటరు ముందుకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య పండుగలో చురుకుగా పాల్గొని నగర అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

## బద్వేల్ నియోజకవర్గంలోని పవిత్ర పుణ్యక్షేత్రం



బద్వేల్ ఫిబ్రవరి11 (పల్లె వెలుగు)
శ్రీ లంకమల్లేశ్వర రామలింగేశ్వర స్వామి వారి మహాశివరాత్రి వేడుకల ఆహ్వాన పత్రికను ఈరోజు బద్వేల్ మాజీ శాసన సభ్యురాలు శ్రీ కె విజయమ్మ గారు బద్వేల్ ఇంచార్జ్ రితిష్ కుమార్ రెడ్డి గారు కు అందజేయడం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ బీరం చంద్రశేఖర్ రెడ్డి గారు, బద్వేల్ మండల క్లస్టర్ ఇన్‌ఛార్జ్ శ్రీ బిజీవేముల రామచంద్రారెడ్డి గారు మరియు ఆలయ కమిటీ సభ్యులు కలిసి.. మాజీ ఎమ్మెల్యే శ్రీమతి విజయమ్మ గారిని, ఇంచార్జ్ రితేష్ రెడ్డి గారిని స్వయంగా కలిసి ఈ వేడుకలకు రావాల్సిందిగా ప్రేమపూర్వకంగా ఆహ్వానించారు. వచ్చే ఫిబ్రవరి 15వ తేదీ ఆదివారం నాడు జరగనున్న స్వామి వారి కళ్యాణోత్సవం మరియు ఇతర విశేష పూజా కార్యక్రమాల్లో భక్తులందరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరుకుంటున్నాను.?

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ ప్రక్రియ

సూర్యాపేట ఫిబ్రవరి 11 పల్లె వెలుగు
సూర్యాపేట, హుజూర్ నగర్, కోదాడ, తిరుమలగిరి, నేరేడుచర్ల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ .మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగు తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.



బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో జడ్పి ఉన్నత పాఠశాల, ఆనంద్ విద్యా మందిర్ హై స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తేజ్ హై స్కూల్, చుక్కారామయ్య హై స్కూల్, కుడకుడలోని ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి సందర్శించి ఏర్పాట్లు, ఓటింగ్ విధానాన్ని పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ మున్సిపాలిటీ పరిధిలో జడ్పి ఉన్నత పాఠశాల, ఆనంద్ విద్యా మందిర్ హై స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రూమ్‌ను సందర్శించి వెబ్‌కాస్టింగ్ ప్రక్రియను పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి అంతరాయాలు లేకుండా కొనసాగుతున్నదని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, తహసీల్దార్ కృష్ణయ్య, ఎన్నికల సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ 90 శాతం స్థానాలు కాంగ్రెస్ ఖాతాలోకి: మహేష్ కుమార్ గౌడ్

-పట్టణ ఓటర్ల మద్దతుతో ఘన విజయం సాధించబోతున్నామని ధీమా
-ఆరు గ్యారంటీలు, సంక్షేమ పథకాలకే ప్రజల పట్టం
-పారదర్శక పరిపాలనపై విశ్వాసమే విజయానికి కారణమని వ్యాఖ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 11పల్లె వెలుగు
తెలంగాణలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతోందని తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో జరిగిన పోలింగ్ సరళిని పరిశీలిస్తే సుమారు 90 శాతం స్థానాల్లో కాంగ్రెస్ ఆధిక్యం సాధించబోతోందని తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ప్రజా పాలన ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పట్టణ ఓటర్లు మద్దతు తెలిపారని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి తీసుకుంటున్న వేగవంతమైన నిర్ణయాలు, పారదర్శక పరిపాలన, సామాజిక న్యాయానికి కట్టుబాటు కాంగ్రెస్ పట్ల విశ్వాసాన్ని బలపరిచాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, పట్టణాభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయింపు వంటి కార్యక్రమాలు ప్రజల మనసులను గెలుచుకున్నాయని వివరించారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య వ్యవస్థ మెరుగుదలపై తీసుకున్న చర్యలు సానుకూల ప్రభావం చూపాయని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఈ మద్దతు బాధ్యతను మరింత పెంచిందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రతి మున్సిపాలిటీ, ప్రతి కార్పొరేషన్‌లో పారదర్శకతతో, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి



కార్యక్రమాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారని, మాట ఇచ్చి నిలబడే ప్రభుత్వమనే నమ్మకాన్ని కాంగ్రెస్ నిలబెట్టుకుంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన పార్టీ శ్రేణులు, అభ్యర్థులు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. పట్టణాల సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో 80 శాతానికి పైగా విజయం కాంగ్రెస్‌దే: మంత్రి పొన్నం ప్రభాకర్

-బీజేపీబీఆర్ఎస్ కలసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశాయని ఆరోపణ
-రెండు సంవత్సరాల్లో ప్రజాపాలన పథకాల అమలుపై విశ్వాసం
-కేంద్రం నిధులు ఇవ్వకుండా వివక్ష చూపుతోందని విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 11 పల్లె వెలుగు:
తెలంగాణ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసిందని, ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రవ్యాప్తంగా 80 శాతానికి పైగా మున్సిపాలిటీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ వైపు నిలిచారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలసి ఎన్నికల వాతావరణాన్ని అపహాస్యం చేశాయని ఆరోపించారు. ఎక్కడికక్కడ ఘర్షణ వాతావరణం సృష్టించి భౌతిక దాడులకు దిగారని విమర్శించారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి భయభ్రాంతులకు గురి చేశారని, ప్రభుత్వాన్ని బదనం చేసే కుట్రలు పన్నారు అన్నారు. పోలీసులపై దాడులు, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. పది సంవత్సరాల పాలనలో మున్సిపాలిటీలకు నిధులు ఇవ్వలేని బీజేపీ ఇప్పుడు ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. రెండు సంవత్సరాల ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డులు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చేసిన అభివృద్ధిని పట్టణాల్లోనూ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్రం నుండి




నిధులు విడుదల చేయకుండా వివక్ష చూపుతోందని, అయినప్పటికీ ప్రజల కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ ఇచ్చిన హామీలను అమలు చేసే బాధ్యత వారిదేనని, అమలు చేసే వరకు కాంగ్రెస్ నిలదీస్తుందని హెచ్చరించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## భారత్ బంద్-రవాణా, బ్యాంకింగ్ సర్వీసులకు అంతరాయం

న్యూఢిల్లీ పల్లె వెలుగు
దేశవ్యాప్తంగా ఈనెల 12న సార్వత్రిక సమ్మె జరుగనుంది. సమ్మెకు 10 ప్రధాన కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. పలు రైతు సంస్థలు మద్దతు ప్రకటించాయి. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కార్మిక సంఘాలు ఈ పోరాటానికి పిలుపునిచ్చాయి.ప్రస్తుతం ఉన్న 29 కార్మిక చట్టాల స్థానే 2025 నవంబర్‌లో కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన నాలుగు కొత్త కార్మిక కోడ్‌లు వివాదాస్పదంగా మారాయి. ఇవి కార్మికులపై ప్రతికూల ప్రభావం చూపించనున్నాయని, ఇందువల్ల ఉద్యోగ భద్రత తగ్గిపోతుందని, ఉద్యోగులను తొలగించడం యజమానులకు తేలికవుతుందని కార్మిక సంఘాలు ఆందోళన చెందుతున్నాయి. ప్రైవేటీకరణ, వేతనాల్లో వృద్ధి లేకపోవడం, సామాజిక భద్రత కొరవడటం జరుగుతుందని చెబుతున్నాయి. మరోవైపు భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై రైతు సంఘాలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఒప్పందం దేశీయ వ్యవసాయరంగాన్ని దెబ్బతీస్తుందని చెబుతున్నాయి. దేశవ్యాప్త బంద్‌లో సుమారు 30 కోట్ల మంది కార్మికులు భాగస్వాములు కానున్నట్టు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్ తెలిపారు. ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, హెచ్‌ఎంసీ, సీఐటీయూ, ఏఐయూటీయూసీ, టీయూసీసీ, ఎస్‌ఈడబ్ల్యూఏ, ఏఐసీసీటీయూ, ఎల్‌పీఎఫ్, యూటీయూసీలు ఈ బంద్‌లో పాల్గొంటున్నాయి. సంయుక్త కిసాన్ మోర్చా, ఆల్ ఇండియా కిసాన్ సభ సహా పలు రైతు సంఘాలు బంద్‌కు మద్దతు ప్రకటించాయి. బంద్ ప్రభావం..భారత్ బంద్‌తో దేశవ్యాప్తంగా బ్యాంకింగ్, రవాణా, ప్రభుత్వ కార్యాలయాలకు తీవ్ర అంతరాయం కలిగే అవకాశం ఉంది. ముఖ్యంగా పెద్ద సంఖ్యలో కార్మిక సంఘాలు పాల్గొనే అవకాశం ఉన్న కేరళ, ఒడిశాలో ఈ ప్రభావం ఎక్కువగా ఉండవచ్చు. నిత్యావసరాలు, ఆసుపత్రులు, అంబులెన్స్ సేవలు, విద్యుత్, నీటి సరఫరా వంటివి




యథాప్రకారం కొనసాగుతాయి. బ్యాంకులకు అధికారికంగా ఆర్బీఐ సెలవు ప్రకటించకపోవడంతో సేవల్లో అంతరాయ కలిగే అవకాశాలున్నాయి. నగదు లావాదేవీలు, చెక్కుల క్లియరెన్స్‌లో జాప్యం కలగవచ్చు. ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఏటీఎం సేవలు మామూలుగానే కొనసాగే వీలుంది. స్కూళ్లు, పాఠశాలలకు అధికారికంగా ఎలాంటి సెలవు ప్రకటించినప్పటికీ స్థానిక పరిస్థితులను బట్టి మూతపడే అవకాశాలుంటాయి.

## నెల్సన్ మండేలా, కేసీఆర్ ఇద్దరు యోధులు

ఫిబ్రవరి11 (పల్లె వెలుగు)
చరిత్రలో కొందరు వ్యక్తులు కాలాన్ని మార్చరు. కాలమే వారిని గుర్తుగా మార్చుతుంది. అలాంటి నాయకులే తెలంగాణలో కేసీఆర్, దక్షిణాఫ్రికాలో నెల్సన్ మండేలా. చరిత్రలో కొందరు వ్యక్తులు కాలాన్ని మార్చరు. కాలమే వారిని గుర్తుగా మార్చుతుంది. అలాంటి నాయకులే తెలంగాణలో కేసీఆర్, దక్షిణాఫ్రికాలో నెల్సన్ మండేలా. ఇద్దరూ తమ తమ ప్రాంతాల్లోని ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధులు. ఇద్దరూ అధికారం కోసం కాదు.. గుర్తింపు కోసం, స్వేచ్ఛ కోసం ఉద్యమించిన నాయకులు. కేసీఆర్ రాజకీయ ప్రయాణం ఒక సాధారణ రాజకీయం లెక్క కాదు. తెలంగాణ అస్తిత్వమే ప్రశ్నార్థకంగా ఉన్న కాలంలో.. తెలంగాణ రాష్ట్రం రావాలి అని స్పష్టంగా, ధైర్యంగా చెప్పిన అరుదైన నాయకుడు. ఉద్యమం అంటే నినాదాలు కాదు, అది దీర్ఘకాల యుద్ధం అని అర్థం చేసుకున్న నాయకుడు కేసీఆర్. తెలంగాణ ఉద్యమాన్ని ఆయన భావోద్వేగంతో మాత్రమే కాదు.. వ్యూహంతో నడిపారు. ప్రజలను చైతన్యపరిచారు. ఉద్యమాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్లారు. సకల జనులను ముందుండి నడిపించారు. నిర్లక్ష్యానికి గురైన ప్రాంతానికి రాజకీయ అస్తిత్వాన్ని కల్పించారు. రాష్ట్రాన్ని సాధించి, ఉద్యమ నాయకుడే పాలకుడిగా మారిన అరుదైన ఉదాహరణగా నిలిచారు. రాష్ట్రావతరణ తర్వాత కూడా కేసీఆర్ తెలంగాణ ఆత్మను పాలనలో ప్రతిబింబించేందుకు ప్రయత్నించారు. నీటి ప్రాజెక్టులు, సాగునీటి విస్తరణ, రైతు సంక్షేమం, సంక్షేమ, అభివృద్ధి పథకాలెన్నో. ప్రజల అవసరాల నుంచి పుట్టిన విధానాలే. నెల్సన్ మండేలా ఒక వ్యక్తి పేరు కాదు.. అది ఒక యుగం. అపార్త్‌హెయిడ్ అనే వర్ణ వివక్ష వ్యవస్థను ఎదుర్కోవడం అంటే, ఒక ప్రభుత్వాన్ని కాదు..ఒక అమానుష సిద్ధాంతాన్ని ఎదుర్కోవడమే. ఆ పోరాటంలో మండేలా 27 ఏండ్లు జైలు జీవితం గడిపారు. కానీ ఆయన ఆత్మను ఎవరూ జైలులో పెట్టలేకపోయారు. మండేలా పోరాటం అధికార మార్పు కోసం కాదు. ఆయన లక్ష్యం గౌరవం,



సమానత్వం, మానవత్వం. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత, దేశాన్ని విభజించే గాయాలను మాన్పే ప్రయత్నం చేశారు. అపార్త్‌హెయిడ్ తర్వాత దక్షిణాఫ్రికాను ప్రజాస్వామ్య మార్గంలో నిలబెట్టిన నాయకుడు మండేలా.కేసీఆర్, మండేలా.. ఇద్దరూ ప్రజల భావోద్వేగంతోపాటు స్పష్టమైన దిశను ఇచ్చారు. ప్రజలే వారి శక్తి. ప్రజల అవసరాల నుంచి పుట్టిన విధానాలే. ఉద్యమాన్ని వ్యక్తి కేంద్రంగా కాకుండా ప్రజా ఉద్యమంగా మార్చారు. అణచివేతకు ఎదురు నిలబడ్డ ధైర్యం.

# ప్రవాసుల ప్రాణాలను హరిస్తున్న మనో రుగ్మతలు

పల్లె వెలుగు

ఆశల ఆరాటంలో జీవనపోరాటం విషాదాంతమవడం ఎంత బాధాకరం! దురదృష్టవంతులు అయిన కొంతమంది ప్రవాస భారతీయుల గురించి నేను ప్రస్తావిస్తున్నాను. కన్నవారికి, కట్టుకున్నవారికి దూరంగా ఉండే ప్రవాసుల జీవితాలు యాంత్రికంగా సాగిపోతుంటాయి. అనురాగాలు, ఆప్యాయతలు కరువై ఎంతో మంది ప్రవాసులు మానసిక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు. పట్టుమని మూడు పదుల వయసు కూడా లేని యువకులు కన్న ఊరులో ఇల్లు, ఇంకా కొద్దిపాటి ఆస్తులు సమకూర్చుకునేందుకై అష్టకష్టాలు పడి ఈ సుదూర సీమలకు వచ్చి బతుకు పోరులో అలసిపోతున్న తీరును చూస్తే జాలి కలుగుతోంది. రేయింబవళ్ల రెక్కల కష్టం తరువాత నెలాఖరులో ఆదాయ వ్యయాల లెక్కలు చూసుకుంటూ నైరాశ్యంలోకి జారిపోతున్నారు. ఇది వారి మానసిక సమతుల్యతను దెబ్బతీసి శారీరక ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది.సామాజిక మాధ్యమాలలో సంఘ జీవన పోకడలపై వ్యాఖ్యానాలు, విమర్శలు చేయడంలో వీరు చలాకీగా ఉంటారు. అయితే స్వీయ కుటుంబ పరిస్థితులపై తమ అంతరంగంలోని ఆవేదనను ఎవరికీ చెప్పుకోలేక మానసికంగా నలిగిపోతున్న ప్రవాసులు తక్కువ మందేమీ కాదు. అంతులేని ఆ మనోవ్యధల భారంతో కొంతమంది జీవితాలు అర్ధంతరంగా ముగిసిపోతున్నాయి. అవి సహజ మరణాలే, అయితే హైపర్ టెన్షన్‌తో సంభవిస్తున్న విషాదాలవి. గల్ఫ్ దేశాలలో ఉద్యోగులు, కార్మికులుగా ఉన్న వారిలో సంభవిస్తున్న ఇటువంటి సహజ మరణాల సంఖ్య ఇటీవలి కాలంలో గణనీయంగా పెరిగిపోయింది. గాడి తప్పుతున్న మానసిక ఆరోగ్య పరిస్థితులకు అవి అద్దం పడుతున్నాయి. ఆర్థిక సమస్యలు ఉన్న వారు సరే, జీవన పరిస్థితులు సవ్యంగా ఉన్న వారు సైతం



మానసిక కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడడమే దిగ్భ్రాంతి కలిగిస్తోంది. ఇరవై నాలుగు సంవత్సరాల వరికుప్పల రాకేశ్ ఇటీవల దుబాయిలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఆర్థిక అసమానతల భారతంలో సగటు మనిషి జీవన పోరాటానికి ఈ దురదృష్టకర యువకుడు ఒక ప్రతీక. రాకేశ్ బాల్యంలోనే తండ్రిని కోల్పోయాడు. తన కుటుంబ భవిష్యత్తు కొరకు గల్ఫ్‌కు వచ్చాడు. రాజన్న సిరిసిల్లా జిల్లాలోని వీర్నపల్లి అనే ఒక చిన్న గ్రామంలో తను నివసించడానికి రెండు గదుల సొంత ఇంటి నిర్మాణం మాత్రమే అతడి లక్ష్యం. ఆ లక్ష్యంతో ఎడారి దేశానికి వచ్చిన రాకేశ్, ఆశించిన స్థాయిలో సంపాదించలేకపోయాడు. సెలవు రోజు రాత్రి మిత్రులతో కలిసి ఉల్లాసంగా గడిపాడు. మిత్రులు అందరూ వెళ్ళిన తర్వాత తన పరిస్థితిపై విరక్తితో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడి మృతదేహం ఇంకా దుబాయిలోనే ఉంది. మారుమూల గ్రామంలో సొంత భూమిలో రెండు గదుల చిన్న ఇల్లు కట్టుకోవడానికి ఆ యువకుడు గల్ఫ్ బాటను ఎంచుకున్నా మనోరథంలో సఫలీకృతం కాలేక ప్రాణాలు పగొట్టుకున్నాడు. అతనే కాదు, కామారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ యాసిన్ అనే 28 ఏళ్ళ యువ ఇంజనీర్ సమస్యల సుడిగుండం నుంచి బయటపడేందుకు మార్గం కనిపించక, మక్కా పుణ్యక్షేత్రంలో ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయిన తరువాత లభించగా ఇంకా సౌదీలోనే ఉన్నది. ఇలాగే, బంధుమిత్రులు చాలా మంది ఉన్నా తన బాధలను ఎవరికీ చెప్పుకోలేకపోయిన హైదరాబాద్ మహిళ హుమేరా అఫ్రీన్ తన ముగ్గురు పసిపిల్లలను చంపి, తాను ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించి విఫలమయింది. ఆత్మహత్యాయత్నం చట్ట విరుద్ధం కావడంతో ఆమె ప్రస్తుతం జైలులో ఉంది. ఆర్థికంగానే కాకుండా, ఇతరత్రా అంతా సవ్యంగా ఉన్నప్పటికీ హైదరాబాద్ నగర శివారులో ఇటీవల ఒక గల్ఫ్ ప్రవాసుడి భార్య తన ఇద్దరు పిల్లలతో కలిసి రైలు పట్టాలపై ఆత్మహత్యకు పాల్పడడం సమాజానికి అనేక సవాళ్ళు విసిరింది. మానసిక సమస్యలతో సంభవిస్తున్న విషాద మరణాలకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. భారత జనాభాలో 15 శాతం మంది మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారు. ఆర్థిక అసమానతలు ఆ రుగ్మతలకు ప్రధాన కారణమని ప్రభుత్వ నివేదికలే వెల్లడిస్తున్నాయి. కన్న ఊరు, మాతృదేశం దాటిన తరువాత ఆ మనోరుగ్మతలు ఎడారి ఏకాంతంలో మరింతగా పెచ్చరిల్లుతున్నాయి. మనిషి స్మార్ట్ ఫోన్‌తో తనకు తాను ఎంతగా మమేకమైనా, మానసిక శాంతి కొరవడిన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. ఒక కాకి చనిపోతే ఎన్నో కాకులు అక్కడికి చేరి గట్టిగా అరుస్తాయి. అయితే ఒక మనిషి చనిపోతుండగా ఆ దృశ్యాన్ని తమ స్మార్ట్ ఫోన్‌లో రికార్డు చేసే మనుషులు, సాటి మనుషులుగా ఎదుటివారికి ఎంత వరకు తోడ్పడుతున్నదీ ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి. గల్ఫ్ దేశాలలోని ప్రవాసులలో భారతీయులే కాకుండా ఆఫ్రికా దేశాల వారూ పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. సవాలక్ష సమస్యలతో, తినడానికి తిండి లేని నిరుపేద దేశాల నుంచి వచ్చిన ఆ ప్రవాసులు ఆత్మస్థైర్యంతో జీవిస్తుండగా, భారతీయులు ఎందుకు తమ జీవితంపై విరక్తి చెందుతున్నారనేది అంతుపట్టని ప్రశ్న.

# విశ్వగురు భావన ఓ భ్రమ!



పల్లె వెలుగు

దేశంలో గడిచిన పదకొండేండ్లుగా విదేశాంగ విధానంలో ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వాన్ని ప్రపంచ నాయకత్వంగా, విశ్వగురు పేరిట ప్రచారం జరుగుతున్నది. కానీ జాగ్రత్తగా పరిశీలించి విశ్లేషిస్తే ఇందులో లోపాలు గమనించవచ్చు. విశ్వగురు భావనలో స్పష్టత, స్థిరత్వం లోపించిందని గుర్తించవచ్చు. మోదీ రాజనీతిలో లోపాలు బయటపడుతాయి. విదేశీ పర్యటనల్లో ఆర్భాటపు కార్యక్రమాలు, జరిగిన వ్యూహాత్మక ప్రయోజనానికి పొంతన ఉండదు. మాటల్లో చెప్పుకున్నంత మేరకు లక్ష్యాలను చేరుకోలేదని, ఫలితాలు సాధించలేదని తెలిసిపోతుంది. దేశంలో గడిచిన పదకొండేండ్లుగా విదేశాంగ విధానంలో ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వాన్ని ప్రపంచ నాయకత్వంగా, విశ్వగురు పేరిట ప్రచారం జరుగుతున్నది. కానీ జాగ్రత్తగా పరిశీలించి విశ్లేషిస్తే ఇందులో లోపాలు గమనించవచ్చు. విశ్వగురు భావనలో స్పష్టత, స్థిరత్వం లోపించిందని గుర్తించవచ్చు. మోదీ రాజనీతిలో లోపాలు బయటపడుతాయి. విదేశీ పర్యటనల్లో ఆర్భాటపు కార్యక్రమాలు, జరిగిన వ్యూహాత్మక ప్రయోజనానికి పొంతన ఉండదు. మాటల్లో చెప్పుకున్నంత మేరకు లక్ష్యాలను చేరుకోలేదని, ఫలితాలు సాధించలేదని తెలిసిపోతుంది. ప్రస్తుతం భారతదేశంలో వ్యవసాయ మార్కెట్‌లోకి అమెరికాను ఆహ్వానించడం వెనుక మన పాలకులపై ఉన్న ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తున్నది. ఇది మన దేశ రైతుల జీవనాధారాన్ని దెబ్బతీస్తుంది. ఇటీవలి కాలంలో జరిగిన రైతు ఆందోళనల నేపథ్యంలో అన్నదాతలకు మరిన్ని సమస్యలు పొంచి ఉన్నాయని స్పష్టమవుతున్నది. నరేంద్రమోదీ ప్రధానిగా 79 దేశాల్లో 97 సార్లు పర్యటించారు. అంటే సగటున ఏడాదికి 9 సార్లు విదేశీ పర్యటనలకు వెళ్లారన్నమాట. ప్రధాని మోదీ ఇన్ని దేశాలకు ఇన్నిసార్లు వెళ్లి వచ్చినా ఆయా దేశాలతో వాణిజ్య, వ్యూహాత్మక, సాంస్కృతిక రంగాల్లో లోతైన సంబంధాలు ఏమైనా నిర్మించారా? అనే ప్రశ్న తలెత్తుతున్నది. కానీ అంతర్జాతీయంగా ఫలితాలను చూస్తే పరిస్థితులు నిరాశాజనకంగానే ఉన్నాయి. భారతదేశ పాస్‌పోర్ట్ ర్యాంకింగ్ 2013లో 74వ స్థానంలో ఉంటే పదకొండేండ్ల విశ్వగురు పాలనలో 80వ స్థానానికి పడిపోయింది. ఇక విదేశీ ప్రత్యక్ష నికర పెట్టుబడులు (నెట్ ఎఫ్‌డీఐ) కేవలం 0.35 బిలియన్ డాలర్ల వద్ద నిలిచిపోయాయి. అంటే పెట్టుబడుల ప్రవాహం పరిమితంగానే ఉన్నదని స్పష్టమవుతున్నది. వాణిజ్యం, పర్యాటకం నిర్మాణాత్మకంగా పెరగలేదు. ఇక విదేశాలతో భద్రతాపరమైన సంబంధాల్లోనూ సాధించింది ఏమీ లేదనే విషయం అర్థం చేసుకోవచ్చు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సహజమైన మద్దతు లభించాల్సిన విషయంలో భారత వైఖరిని విదేశాల్లో వివరించే ఎంపీల బృందానికి ప్రధానంగా విపక్ష ఎంపీలు నాయకత్వం వహించాల్సి వచ్చింది. గతంలో జాతీయ నేతలు తమను తాము గురు అని ప్రకటించుకోలేదు. ఎలాంటి ఆర్భా టం లేకుండా మౌనంగానే సమర్థతతో ఘనమైన విజయాలు సాధించారు. ఉదాహరణకు నెహ్రూ హయాంలో అలీన విధానం, ఇందిరాగాంధీ హయాంలో 1971 నాటి దౌత్యం, వాజపేయి పాలనలో లాహోర్ పర్యటనను చెప్పవచ్చు. కానీ మోదీ పాలనలో గుణాత్మక మార్పులు పెద్దగా కనిపించవు. క్వాడ్ పునరుద్ధరణ ద్వారా చైనా దూకుడును కొంతమేరకు మాత్రమే అడ్డుకోగలిగారు. జీ20కి ఆతిథ్యం, ఆఫ్రికన్ యూనియన్ చేరిక ఫలితాలనిచ్చాయి. ప్రపంచ ఆర్థిక అస్థిరతల నేపథ్యంలో రష్యా చమురు దిగుమతులతో ఆర్థిక ఉపశమనం లభించింది. ఇండియా, ఇజ్రాయెల్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, యునైటెడ్ స్టేట్స్ (ఐ2యూ2) కూటమి ఆరంభ దశలోనే నిలిచిపోయింది. సరిహద్దు ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. క్వాడ్ నుంచి నిర్ణయాత్మక మద్దతు కనిపించలేదు. వాణిజ్య లోటు వెంటాడుతూనే ఉన్నది. సార్వభౌమత్వం అంటూ మాటలు మోగుతూనే ఉన్నాయి, ఆచరణలో మాత్రం విదేశీ ఒత్తిడులకు తలొగ్గినట్టు కనిపిస్తున్నది. అమెరికా ఒత్తిడితో ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయడం ఇందుకు ఓ ఉదాహరణ. అమెరికా ఒత్తిడితో ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్ల నిలిపివేత తరహాలోనే ఇప్పుడు అమెరికాకు చెందిన మొక్కజొన్న, సోయా, పాల ఉత్పత్తులను భారత మార్కెట్లోకి అనుమతించడం స్పష్టంగా గమనించవచ్చు. భారతదేశంలోని 14 కోట్ల మంది రైతుల్లో 90 శాతం మంది సన్నకారు రైతులే ఉన్నారు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను భారత మార్కెట్లోకి అనుమతిస్తే మన రైతుల జీవనం ప్రమాదంలో పడుతుంది. కేంద్రం 2020-21లో వ్యవసాయ రంగంలో నల్ల చట్టాలను తీసుకొచ్చింది. తమ భవితవ్యాన్ని కార్పొరేట్ శక్తుల నియంత్రణలో పెట్టడానికి అంగీకరించే ప్రసక్తే లేదని అన్నదాతలు స్పష్టంచేశారు. 1991 నాటి సంస్కరణల తర్వాత చేనేత రంగం కుదేలైనట్టుగానే వ్యవసాయం సంక్షోభం ఎదుర్కొంటుందని ఆందోళన చెందుతున్నారు. లక్షలాది మంది రైతులు 13 నెలలపాటు ఉద్యమించారు. దీంతో కేంద్రం ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకున్నది. ప్రస్తుతం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) కోసం రైతులు గొంతెత్తుతున్నారు. అస్థిరమైన ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో చలో ఢిల్లీ అని నినదిస్తూ ర్యాలీలు చేస్తున్నారు. జాతీయ రహదారులను దిగ్బంధిస్తున్నారు. అమెరికా ఉత్పత్తులు భారత మార్కెట్‌లోకి ప్రవేశిస్తే గోధుమ, పాల ఉత్పత్తులకు కనీస మద్దతు ధరపై ప్రతికూల ప్రభావం పడుతుంది. పంజాబ్, హర్యానా ధాన్యాగారాలు వెలవెలబోయే ప్రమాదం ఉన్నది. రష్యా దిగుమతుల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించిన భారత ప్రభుత్వం, ఇరాన్ చమురు దిగుమతుల త్యాగాల తర్వాత అమెరికా ఆహార ఉత్పత్తుల విషయంలో ఎందుకు వెనక్కి తగ్గాలి అనే ప్రశ్న తలెత్తుతున్నది. ప్రమాదమున్నది. ఇప్పుడు దేశం ముందున్న మార్గం.. విదేశాంగ విధానాన్ని సరిచూసుకోవడమే. రైతులను రక్షించడానికి ప్రాధాన్యత ఇచ్చి, నిరసనల ద్వారా అన్నదాతలు వ్యక్తం చేస్తున్న ప్రజాస్వామిక ఆకాంక్షను గుర్తించాలి. అప్పుడే మాటల్లో చెప్పే విశ్వగురు భావన, చేతలతో పోలినట్టు అవుతుంది. లేకపోతే విశ్వగురు భావన ఒక భ్రమ అనే సంగతి నిర్ధారణ అవుతుంది.

# ఆర్థిక మంత్రి వీడియోతో ఏఐ దుర్వినియోగం

పల్లె వెలుగు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ జమానాలో ఆర్థిక మోసాలు కూడా కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఇటీవల ఫేస్‌బుక్‌లో వెల్లువెత్తుతున్న ఒక రకం వీడియోలను ఇందుకు పరాకాష్ఠగా చెప్పుకోవచ్చు. ఈ వీడియోల్లో కనపడేదీ మాట్లాడేదీ సామాన్యులు కాదు దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, విదేశాంగ మంత్రి జయశంకర్, ఇన్ఫోసిస్ సుధా మూర్తి... అంతెందుకు ఏకంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీనే కనపడి మాట్లాడతారు! ఏమని? ఆర్థికంగా నలిగిపోతున్న ప్రజల కోసం వికసిత్ భారత్‌లో భాగంగా ప్రభుత్వం ఒక పథకాన్ని మొదలుపెట్టిందనీ, ప్రారంభంలో 22,000 రూపాయలు డిపాజిట్ చేస్తే మీ ఆదాయం రోజువారీ పెరుగుతూ ఒక్క నెలలోనే మీరు లక్షాధికారులైపోతారని! ఈ మాయానరులు ఎంత నిజంగా ఉంటారంటే సామాన్యులకు ఏమాత్రం అనుమానం రాదు! కృత్రిమ మేధ సృష్టిస్తున్న అద్భుతాల్లో మంచి ఎంత ఉందో, అంతకుమించి చెడూ ఉంది. ఇలాంటి నకిలీ వీడియోలు సృష్టిస్తున్న మోసగాళ్ళు ఆర్థిక సమస్యలతో సతమతమయ్యే మెజారిటీ ప్రజానీకాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారు. వారి అవసరాలను, బలహీనతలను సొమ్ము చేసుకునేందుకు ఏకంగా మన ప్రధానమంత్రి, ఆర్థికమంత్రులనే ఎరగా వాడుకుంటున్నారు! రోజూ ఫేస్‌బుక్‌లో ఆర్థిక మంత్రితో ఈ నకిలీ వీడియోలు




వస్తూనే ఉన్నాయి. అందులో ఆర్థిక మంత్రి ఏరోజుకారోజే మీరు డిపాజిట్లు చేయటానికి ఇదే చివరి తేదీ అని ప్రకటిస్తూనే ఉంటారు. కృత్రిమ మేధను ఉపయోగించి సాగిస్తున్న అతిపెద్ద కుంభకోణంలో ఎందరో సామాన్యులు ప్రతి రోజూ మోసపోతున్నారు. నాతో సహా చాలామంది ఇవి బూటకపు వీడియోలని, వీటిని నమ్మి ఎవరూ మోసపోవద్దని ఆ వీడియోల కిందే కామెంట్లు పెడుతున్నాం. అలానే ఫేస్‌బుక్ యాజమాన్యాన్ని కూడా వీటిని తొలగించాలని కోరుతూనే ఉన్నాం. ఇలాంటివే ఎన్నో హైటెక్ మోసాలను సైబర్ క్రైమ్ ప్రత్యేక విభాగాల దృష్టికి తీసుకు వెళ్తున్నాం. అయినా ఇవి తగ్గుముఖం పట్టడం లేదు సరికదా, కొత్త మోసాలకు సరికొత్త ముఖాలు తొడుక్కుని ప్రత్యక్షమవుతూనే ఉన్నాయి. ఇదే కోవలో ఇటీవల ప్రత్యక్షమైన మరో వీడియోలో స్వయంగా ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఉన్నారు. ఈ వీడియోలో రాహుల్ గాంధీ పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉద్దేశించి మాట్లాడుతున్నట్టు ఉంది. ఈ పథకం పేరుతో మీరు భారతదేశాన్ని మోసగించారనీ, మొబైల్ అప్లికేషన్ ద్వారా నెలకి రూ.20 లక్షల రహస్య ఆదాయాన్ని పొందుతున్నారని రాహుల్ ఆరోపిస్తూ, ఆర్థికమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తుంటారు. దీనికి సమాధానంగా నిర్మలా సీతారామన్ ఇది గవర్నమెంట్ ప్రాజెక్టేనని, ఏమాత్రం రహస్యం కాదని, తాను అఫీషియల్‌గా దీన్ని ప్రకటిస్తున్నాననీ, రూ.22 వేలు డిపాజిట్ చేసే ప్రతి పౌరుడూ నెలకి 20 లక్షల రూపాయల ఆదాయాన్ని పొందే అవకాశం ఉందని, రాహుల్ గాంధీ ఆరోపణలు నిరాధారమైనవనీ, అబద్ధపు ప్రచారాలను ఆపాలని మాట్లాడతారు. ఇలా కృత్రిమ మేధ సాయంతో ఈ మోసగాళ్ళు ఏకంగా కృత్రిమ పార్లమెంటు సమావేశాలనే సృష్టిస్తున్నారు. సామాన్య ప్రజలను దోచుకోవటానికి ఇంత పెద్ద ఎత్తున మోసం జరుగుతున్నా పాలకులు చోద్యం చూస్తూ ఉండటం మహా నేరం. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోని ఆయా శాఖలకు చెందిన ప్రభుత్వ యంత్రాంగం ఈ వీడియోలపై దృష్టిపెట్టాలి. వీటి మూలం ఎక్కడో కనుక్కొని నేరస్థులను కఠినంగా శిక్షించాలి. ప్రజలు ఇలాంటి వీడియోల బారిన పడి మోసపోకుండా పెద్ద ఎత్తున చైతన్యం తీసుకురావాలి. ప్రజలు కూడా అప్రమత్తంగా వ్యవహరించాలి.

# వ్యవసాయానికి రూ.1.81 లక్షల కోట్లు

పల్లె వెలుగు

వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2026-27)గాను రాష్ట్రంలోని వివిధ రంగాల ప్రగతికి ఇచ్చే వార్షిక రుణాల ప్రణాళికను వ్యవసాయ గ్రామీణాభివృద్ధి జాతీయ బ్యాంక్ (నాబార్డ్) ఖరారు చేసింది. వ్యవసాయానికి రూ.1.81 లక్షల కోట్ల రుణ సాయం అందనున్నది. ఇందులో పంటల సాగు, టర్మ్ లోన్ల వాటానే రూ.1.54 లక్షల కోట్లుగా ఉన్నది. క్రాప్ లోన్ కింద రూ.97.02 వేల కోట్లు, టర్మ్ లోన్‌గా రూ.57.26 వేల కోట్లు రానున్నాయి. వార్షిక స్టేట్ ఫోకస్ పేపర్‌ను విడుదల చేసిన నాబార్డ్. పంటల సాగు కోసం రూ.97 వేల కోట్లు. టర్మ్ లోన్ కింద రూ.57 వేల కోట్లు. మొత్తంగా ఈసారి రాష్ట్రానికి రూ.4.43 లక్షల కోట్ల రుణ ప్రణాళిక. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2026-27)గాను రాష్ట్రంలోని వివిధ రంగాల ప్రగతికి ఇచ్చే వార్షిక రుణాల ప్రణాళికను వ్యవసాయ గ్రామీణాభివృద్ధి జాతీయ బ్యాంక్ (నాబార్డ్) ఖరారు చేసింది. వ్యవసాయానికి రూ.1.81 లక్షల కోట్ల రుణ సాయం అందనున్నది. ఇందులో పంటల సాగు, టర్మ్ లోన్ల వాటానే రూ.1.54 లక్షల కోట్లుగా ఉన్నది. క్రాప్ లోన్ కింద రూ.97.02 వేల కోట్లు, టర్మ్ లోన్‌గా రూ.57.26 వేల కోట్లు రానున్నాయి. అలాగే వ్యవసాయ వసతుల కల్పన కోసం మరో రూ.7,806 కోట్లు, ఇతర వ్యవసాయ కార్యక్రమాల కోసం ఇంకో రూ.19,128 కోట్ల రుణాలు వస్తాయి. ఈ మేరకు 2026-27 వార్షిక స్టేట్ ఫోకస్ పేపర్ మొత్తంగా రూ.4.43 లక్షల కోట్లతో రుణ ప్రణాళికను నాబార్డ్ రూపొందించింది. పోయినసారి రూ.3.86 లక్షల కోట్లుగా ఉన్నది. వ్యవసాయ రుణాల కోసం గతంతో పోల్చితే 11శాతం నిధులు పెంచినట్టు నాబార్డ్ పేర్కొంది. 2025-26కుగాను రూ.1.39 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఎంఎస్‌ఎంఈలకు గతంతో పోల్చితే 18 శాతం రుణ సాయం పెరిగింది. రూ.2.03 లక్షల కోట్ల నుంచి రూ.2.39 లక్షల కోట్లకు పెంచినట్టు నాబార్డ్ వెల్లడించింది. ఈ కార్యక్రమంలో ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మోయ్ కుమార్, ఎస్ఎల్‌బీసీ డీజీఎం ప్రియవ్రత మిశ్రా,



రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కే రామకృష్ణారావు, నాబార్డ్ తెలంగాణ రీజినల్ సీజీఎం ఉదయ్ భాస్కర్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు. 2026-27కుగాను రాష్ట్రానికి నాబార్డ్ రుణ ప్రణాళిక. వ్యవసాయం 1.81 లక్షల కోట్లు. ఎంఎస్‌ఎంఈలు 2.39 లక్షల కోట్లు. ఎగుమతులు 649.60 కోట్లు. విద్య 2668.21 కోట్లు. హౌసింగ్ 12,449.34 కోట్లు. సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 1773.62 కోట్లు. రెన్యువబుల్ ఎనర్జీ 577.82 కోట్లు ఇతర రుణాలు 4421.24 కోట్లు.

# నీలి విప్లవాన్ని నీరుగారుస్తున్న సర్కార్



పల్లె వెలుగు
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు అరవై ఏండ్లపాటు తెలంగాణ మత్స్యరంగం పూర్తిగా నిర్లక్ష్యానికి, అణచివేతకు, విస్మరణకు గురైంది. ప్రత్యేక రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పాలనలో దాదాపు పదేండ్లలో గుణాత్మక అభివృద్ధి నమూనాగా రూపొందింది. ఇప్పుడు ఆ నమూనాలను సమూలంగా ధ్వంసం చేసేందుకు కాంగ్రెస్ పాలకులు పూనుకున్నట్టు కనిపిస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు అరవై ఏండ్లపాటు తెలంగాణ మత్స్యరంగం పూర్తిగా నిర్లక్ష్యానికి, అణచివేతకు, విస్మరణకు గురైంది. ప్రత్యేక రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పాలనలో దాదాపు పదేండ్లలో గుణాత్మక అభివృద్ధి నమూనాగా రూపొందింది. ఇప్పుడు ఆ నమూనాలను సమూలంగా ధ్వంసం చేసేందుకు కాంగ్రెస్ పాలకులు పూనుకున్నట్టు కనిపిస్తున్నది. ఇందుకు పలు నిదర్శనాలు ఉన్నాయి. రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమం, స్వావలంబన కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన చేపపిల్లల ఉచిత పంపిణీ పథకాన్ని నీరుగార్చడం, మత్స్యసహకార సంఘాలను నిర్వీర్యం చేయడం, మత్స్యకారుల ఉపాధి కల్పనలో జీవనాడిగా నిలిచిన నీటివనరులను విధ్వంసం చేయడం లాంటి మూడు పద్ధతులను ఈ ప్రభుత్వం అమలు పరుస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తున్నది. రాష్ట్రప్రభుత్వమే సహకార వ్యవస్థను అడ్డుపెట్టుకుని, మత్స్యశాఖను వాడుకుంటూ ముప్పేట దాడికి పాల్పడుతున్నది. ఫలితంగా రాష్ట్రంలోని 50 లక్షలకుపైగా మత్స్యకారులు విలవిల్లాడుతున్నారు.తెలంగాణ వార్తలు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం దేశంలోనే వినూత్నమైన పద్ధతిలో మత్స్యకారులకు చేపపిల్లల ఉచిత పంపిణీ పథకాన్ని అమలు చేసింది. 2016లో ప్రారంభించిన ఈ పథకంతో ఎనిమిది పర్యాయాలు లబ్ధి చేకూర్చింది. ఇందుకు రూ.560 కోట్లు ఖర్చుచేసింది. మత్స్య సహకార సంఘాల బలోపేతం కోసం జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ద్వారా సుమారు రూ.1000 కోట్ల భారీ రుణసదుపాయంతో సమీకృత మత్స్య అభివృద్ధి పథకాన్ని అమలు పరిచింది. ఈ రెండు కార్యక్రమాల ఫలితంగా మత్స్యకారుల జీవితాల్లో నూతనోత్సాహం కనిపించింది. మత్స్యసహకార సంఘాల్లో సభ్యత్వానికి ఆసక్తి, పోటీ పెరిగాయి. సంఘాల్లో సభ్యులుగా చేరడాన్ని గుర్తింపు, గౌరవంగా భావించే పరిస్థితులు నెలకొన్నాయి. సమగ్ర విధానాలతో చేపల ఉత్పత్తిలో గణనీయమైన పెరుగుదల నమోదయ్యింది. మత్స్యకారుల తలసరి ఆదాయం పెరిగింది. తెలంగాణలో నీలివిప్లవం కనిపించింది. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేండ్లుగా మత్స్యరంగంలో, మత్స్యకారుల జీవన స్థితిగతుల్లో తిరోగమన పరిస్థితులు ఎదురవుతున్నాయి. నీలి విప్లవం నీరుగారిపోతున్నది. చేపపిల్లల పంపిణీ పథకం అమల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది. రెండేండ్లలో పథకం కనీసం 50 శాతం కూడా అమలు జరగలేదు. చేపపిల్లలు సరఫరా చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడంలోనూ ప్రభుత్వం మొండివైఖరిని అవలంబిస్తున్నది. కాంట్రాక్టర్లు హైకోర్టును ఆశ్రయించగా, బిల్లుల చెల్లింపు చేయాలని న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చింది. అయినప్పటికీ ప్రభుత్వం కాంట్రాక్టర్లను సతాయిస్తూనే ఉన్నది. బిల్లులను పూర్తిగా చెల్లించలేదు. ఈ తాత్సారంపై కూడా కాంట్రాక్టర్లు మరోసారి హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. బిల్లుల చెల్లింపు వ్యవహారాలు కోర్టుధిక్కరణ కేసులను నమోదుచేసే స్థాయికి వెళ్లాయి. అయినా ఈ ప్రభుత్వంలో, మత్స్యశాఖలో చలనం లేదు. కొత్తగా మత్స్యశాఖ మంత్రిగా బాధ్యతలను చేపట్టిన వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తమ ప్రభుత్వం చేపపిల్లల పంపిణీ పథకాన్ని పకడ్బందీగా, పారదర్శకంగా అమలు చేస్తున్నదని, రూ.122 కోట్లు కేటాయించినట్టు గొప్పలు చెప్పారు. కానీ మంత్రి ప్రకటించిన లెక్కల్లో సగం కూడా వాస్తవంలో పంపిణీ జరగకపోవడం, నిధులు ఖర్చు పెట్టకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధికి, మత్స్యశాఖమంత్రి పనితీరుకు అద్దం పడుతున్నది. ఇక ప్రత్యేక పథకం అమలు పరచాలనే ఆలోచన, ప్రయత్నం ప్రభుత్వం వద్ద లేవు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఫిషరీస్ కార్పొరేషన్ అంశం ఉద్దేశపూర్వకంగానే అటకెక్కించారు. మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన వాకిటి శ్రీహరి మత్స్యశాఖమంత్రిగా ఉన్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం కనిపించడంలేదు. మొత్తంగా గడిచిన రెండేండ్ల కాంగ్రెస్ పాలనాకాలంలో మత్స్యకారుల్లో తీవ్రమైన నిరాశ, నిస్పృహ నెలకొన్నాయి. కానీ మత్స్యశాఖ అధికారులు మాత్రం తెలంగాణలో చేపల ఉత్పత్తి ఏటా పెరుగుతున్నదని, చేపల ఆహార వినియోగంలో గణనీయమైన అభివృద్ధి జరుగుతున్నదని, రాష్ట్రంలోని ప్రజలకు చేపలు విస్తారంగా అందుబాటులో ఉంటున్నాయని 'స్టీరియోఫోనిక్' నివేదికలు తయారుచేసి, స్వీయ కితాబులు ఇచ్చుకుంటున్నారు. సహకార వ్యవస్థకు సంబంధించిన స్ఫూర్తిని సమూలంగా సంహరించడమే తెలంగాణలో నేటి పాలకులు తమ ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న మత్స్య సహకార సంఘాల ఉనికి ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. పేద మత్స్యకారుల సాధికారత కోసం ఏర్పడిన ఈ వ్యవస్థను ప్రస్తుత ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనాల కోసం పారదర్శకంగా అమలు చేస్తున్నదని, రూ.122 కోట్లు కేటాయించినట్టు గొప్పలు చెప్పారు. కానీ మంత్రి ప్రకటించిన లెక్కల్లో సగం కూడా వాస్తవంలో పంపిణీ జరగకపోవడం, నిధులు ఖర్చు పెట్టకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధికి, మత్స్యశాఖమంత్రి పనితీరుకు అద్దం పడుతున్నది. వాడుకుంటున్నది. ముఖ్యంగా తెలంగాణ సహకార సంఘాల చట్టం- 1964లోని సెక్షన్ 32 (7)(ఏ) (1)ను అడ్డం పెట్టుకొని, ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఎన్నికలను అడ్డుకుంటూ, పాలకపెద్దలు తన సొంత పార్టీ క్యాడర్‌ను పర్సన్ ఇన్‌చార్జ్‌ల రూపంలో సంఘాలపై రుద్దుతున్నది. సాధారణంగా ఏదైనా సహకార సంఘం పదవీ కాలం ముగిసినప్పుడు, అనివార్య కారణాల వల్ల ఎన్నికలు జరగకపోతే, తాత్కాలికంగా ఆ సంఘం నేటి పాలకులు తమ ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న మత్స్య సహకార సంఘాల ఉనికి ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. కార్యకలాపాలను పర్యవేక్షించడానికి అధికారులను లేదా ఒక కమిటీని నియమించేందుకు ఈ సెక్షన్ అవకాశం కల్పిస్తుంది. ప్రక్రియకు తెరలేపింది. ఇది ముమ్మాటికీ చట్టాన్ని దుర్వినియోగం చేయడమే.

# మృగ్యమైన మావలంకర్ వారసత్వం-'లోక్‌సభ తొలి స్పీకర్ జీవీ మావలంకర్

పల్లె వెలుగు
'లోక్‌సభ తొలి స్పీకర్ జీవీ మావలంకర్, రెండవ స్పీకర్ అనంతశయనం అయ్యంగార్, రాజ్యసభ తొలి చైర్మన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పార్లమెంటరీ సంస్థల పనితీరుపై గొప్ప ప్రభావాన్ని చూపారు. నిబంధనలు, విధానాలు, సంప్రదాయాలు, పద్ధతులను రూపొందించడంలో వారు హుందాగా, నిష్పాక్షికంగా వ్యవహరించేవారు. రాజ్యసభలో జనసంఘ్ కు ప్రాతినిధ్యం ఉండకపోయినా నేను అతిథుల గ్యాలరీల నుంచి అక్కడి చర్చలను తిలకించేవాడిని. ప్రశ్నోత్తరాల సమయం, వాయిదా తీర్మానాలు, బిల్లులు, తీర్మానాలు, స్థాయీ సంఘాలు, సావధాన నోటీసులు, సభ్యుల హక్కులు మొదలైన వాటన్నింటి గురించి నేర్చుకునే అవకాశం నాకు వారి వల్లే లభించింది. ప్రతిపక్ష బెంచీల్లో కూర్చున్న హేమాహేమీలు కూడా అధికార పక్షం వైపు కూర్చున్న సభ్యులతో సమానంగా అనర్గళంగా మాట్లాడేవారు. ప్రతిపక్షాల హక్కులకు సంరక్షకుడుగా స్పీకర్ నిజాయితీతో వ్యవహరించేవారు. ఈ ఉత్తమ సంప్రదాయాల వల్లే భారత దేశ ప్రజాస్వామ్యం పరీక్షలకు తట్టుకుని నిలబడింది. అంతర్జాతీయంగా తన ప్రతిష్ఠను నిలబెట్టుకుంది' ఈ మాటలు ఎవరివో కాదు, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరైన లాల్‌కృష్ణ ఆడ్వాణీవి. తన ఆత్మకథ ' నా దేశం నా జీవితం' లో ఒకప్పటి పార్లమెంటరీ ప్రమాణాల గురించి ఆడ్వాణీ వివరంగా రాశారు.ఏ ప్రమాణాలైనా వ్యక్తులు నిలబెడితేనే సుస్థిరంగా ఉంటాయి. వ్యక్తులు తమ ప్రయోజనాలకోసం ప్రమాణాలను పణంగా పెడితే ఉదాహరణగా చెప్పుకోవడానికి ఏ ప్రమాణాలూ నిలువవు. సమాజంలో దిగజారుతున్న విలువలు పార్లమెంటరీ చర్చలను ప్రభావితం చేస్తే మన ప్రజాస్వామ్య పతనం ఎలా ఉంటుందో చెప్పేందుకు నేడు చట్టసభలు సాగుతున్న తీరే నిదర్శనం. 'మీరు మాకు మార్గనిర్దేశనం చేయండి, మేము దారి తప్పితే అవసరమైతే మాకు బుద్ధి చెప్పండి. మా ప్రవర్తనను సరిదిద్దండి' అని తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ లోక్‌సభ తొలి స్పీకర్ గణేశ్ వాసుదేవ్ మావలంకర్ ను అభ్యర్థించారు. ఎప్పుడైనా తీవ్ర విభేదాలు నెలకొన్నప్పుడు ప్రధానమంత్రి, స్పీకర్, కార్యదర్శి కలసికట్టుగా సంప్రదించుకుని సమస్యను పరిష్కరించేవారు. ఒక రోజు సభలోనే మావలంకర్, నెహ్రూ మధ్య వాగ్వివాదం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఒకే రోజు రెండోసారి ప్రకటన చేయాలని నెహ్రూ సంకల్పించారు. అయితే అలా మాట్లాడడం నిబంధనల ప్రకారం కుదరదని మావలంకర్ స్పష్టం చేశారు. నెహ్రూ సరేనంటూ వెనక్కు తగ్గారు. ఆర్డినెన్స్ లను మావలంకర్ తీవ్రంగా వ్యతిరేకించేవారు. అరుదైన పరిస్థితుల్లో మినహా ఆర్డినెన్సులు జారీ చేయవద్దని స్పష్టంగా చెప్పేవారు. ఈ విషయమై ప్రధానికి లేఖ రాసేవారు. న్యాయపరమైన సందేహం వస్తే స్వయంగా అటార్నీ జనరల్ ను సంప్రదించేవారు. స్పీకర్ న్యాయమూర్తిగా వ్యవహరించాలని మావలంకర్ చెప్పేవారు. నెహ్రూ కూడా మావలంకర్ కు సమున్నత గౌరవం ఇచ్చేవారు. పార్లమెంటరీ కమిటీల్లో తమ నిర్ణయాలను శల్యపరీక్ష చేస్తున్నారని అధికారులు నెహ్రూకు ఫిర్యాదు చేసినప్పుడు దాని గురించి మాట్లాడడం తన పరిధిలో లేదని, స్పీకర్ నే సంప్రదించమని సలహా ఇచ్చేవారు. అనేక విషయాలకు సంబంధించి మావలంకర్ రూపొందించిన నియమ నిబంధనలే ఇప్పటికీ ఉన్నాయి. ' పాలక, ప్రతిపక్షాల మధ్య సరైన సమతుల్యత ఉండేలా చేస్తూ, సభను సమర్థంగా నిర్వహిస్తూ, ప్రజల ప్రయోజనాలను కాపాడిన సభాపతి జీవీ మావలంకర్ 'అని లోక్ సభ తొలి సెక్రటరీ జనరల్ ఎమ్ఎన్ కౌల్ అన్నారు. పార్లమెంటు ప్రభుత్వ అధికారాలకు లోబడి ఉండకూడదని స్వతంత్ర ప్రతిపత్తితో వ్యవహరించాలని నిర్ణయించిన మావలంకర్ గుజరాత్ నుంచి ఎన్నికైన సభ్యుడు కావడం గమనార్హం. మావలంకర్ మరణం తర్వాత స్పీకర్ అయిన అనంతశయనం అయ్యంగార్ కూడా అదే దారిలో నడిచారు. తిరుపతి సమీపంలోని తిరుచానూర్ లో వైష్ణవ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన అయ్యంగార్ లోక్ సభను నిష్పాక్షికంగా నడిపించేవారు. 'ఒక నియంత పాలనలో గానీ లేదా సంపూర్ణ రాచరిక పాలనలో గానీ పౌరుల జీవనానికి, స్వేచ్ఛకు ఎలాంటి రక్షణ ఉండదు. నియంత మంచివాడైతేనే ప్రజలు క్షేమంగా ఉంటారు. ప్రజాస్వామ్య వ్యవస్థ లో పాలకులు తమ వర్గాలకే అనుకూలంగా వ్యవహరిస్తూ చట్ట సభలో తక్కువ సంఖ్యలో ఉన్న వారిని అణిచివేసే ప్రమాదం ఉంది. ఈ ధోరణులను కఠినంగా నియంత్రిస్తూ తక్కువ సంఖ్యలో ఉన్న సభ్యుల ప్రయోజనాలను కాపాడగలిగిన వ్యక్తి సభాధ్యక్షుడు (స్పీకర్) మాత్రమే' అని అయ్యంగార్ ఒక సందర్భంలో స్పష్టం చేశారు. ఇంగ్లీషులో హిరేన్ ముఖర్జీ (సీపీఐ), హిందీలో అటల్ బిహారీ వాజపేయి( జనసంఘ్)ను మించిన వక్తలు లేరని ఆయన కొనియాడేవారు. సరైన సంఖ్యాబలం లేనందువల్ల ప్రతిపక్ష నాయకుడంటూ లేకపోయినప్పటికీ ప్రతిపక్ష సభ్యులందరికీ అయ్యంగార్ ఎంతో గౌరవం ఇచ్చి వారు మాట్లాడేందుకు వీలు కల్పించేవారు. రెండవ లోక్ సభలో అధికార ప్రతిపక్ష సభ్యులందరూ ఏకగ్రీవంగా అయ్యంగారే మళ్లీ స్పీకర్ కావాలని ప్రతిపాదించారంటే ఆయన సంపాదించిన గౌరవం, నిలబెట్టిన ప్రమాణాలే కారణం. 1972లో తిరుపతి నుంచి ఒక దళిత క్రైస్తవ ఎమ్మెల్యేను నిలబెట్టినప్పుడు ఆయనను గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థన మేరకు అనంతశయనం అయ్యంగార్ రంగంలోకి దిగారు. 'విశిష్టాద్వైతంలోనే లౌకిక వాదం జీర్ణించుకుపోయింది' అంటూ ఆయన తనను ప్రశ్నించిన తన వర్గీయులకు జవాబు చెప్పి ఆ ఎమ్మెల్యేను గెలిపించారు. అయ్యంగార్ తర్వాత స్పీకర్ అయిన సర్దార్ హుకం సింగ్ తొలి సారి నెహ్రూ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాలను ఆమోదించారు. ప్రభుత్వం కంటే పార్లమెంట్ ఆధిక్యతే ఎక్కువ అని ప్రకటించారు. ఆయన తర్వాత స్పీకర్ అయిన నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతి ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించిన రోజే ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని చర్చకు అనుమతించారు. నాల్గవ లోక్‌సభ అనంతరం పార్లమెంటరీ ప్రమాణాల పతనం ప్రారంభమయింది. ఎమర్జెన్సీలో పార్లమెంటరీ కార్యకలాపాలను కనీవినీ ఎరుగని రీతిలో సెన్సార్ చేసినప్పటికీ ఉభయ సభల అధ్యక్షులు మౌనం పాటించారు. రెండు సార్లు లోక్ సభ స్పీకర్ గా ఉన్న జీఎస్ ధిల్లాన్‌ను ఇందిరాగాంధీ రాజీనామా చేయించి అదే రోజు షిప్పింగ్ మంత్రిగా నియమించారు. చట్టసభలకు ప్రభుత్వాలు లోబడి ఉండే విధంగా ఆయన రూలింగ్ లు ఇవ్వడమే అందుకు కారణం కావచ్చు. ఒక ప్రాంతీయ పార్టీ నుంచి మొదటి సారి స్పీకర్ పదవిని అధిష్ఠించిన బాలయోగి స్పీకర్ పదవి తటస్థతను ఎంతగా కాపాడారంటే ఆయన హయాంలోనే వాజపేయి ప్రభుత్వం కేవలం ఒక్క ఓటుతో పడిపోవడమే అందుకు నిదర్శనం. ఆ తర్వాత స్పీకర్ పదవిని నిర్వహించిన మహిళా నేతలు మీరాకుమార్,



సుమిత్రా మహాజన్ హయాంలలో సభలో తీవ్ర గందరగోళ పరిస్థితులు తలెత్తేవి. తెలంగాణ ఆందోళన మూలంగా మీరాకుమార్ పని కత్తిమీద సాములా మారితే నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత అధికార పార్టీకి, ప్రతిపక్షాలకూ మధ్య తలెత్తిన ఘర్షణాత్మక వైఖరి సుమిత్రా మహాజన్ ను ఇబ్బందుల్లో పడవేసేది. అప్పటినుంచీ ఈ ఘర్షణ మరింత తీవ్రతరం కావడం, సుమిత్ర తర్వాత స్పీకర్ అయిన ఓం బిర్లా కూడా తరచు నిస్సహాయ పరిస్థితుల నెదుర్కోవలసి వస్తోంది. గత ఆరేళ్లలో మన పార్లమెంటరీ వ్యవస్థ ప్రమాణాలు బాగా దిగజారిపోతూ వస్తోన్నాయి. తాజాగా కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని మాట్లాడనీయనందుకు ప్రతిపక్షాలు ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాయి. ఇది మన ప్రజాస్వామ్య దుస్థితికి పరాకాష్ఠ. సైనిక దళాల మాజీ ప్రధానాధికారి మనోజ్ ముకుంద్ నరవణే తన ఆత్మ కథ 'ఖీశీబతీ ౯ఖతీం శీట ఐవర్‌ఱఅఎ' లో గల్వాన్ ఘర్షణల గురించి రాసిన విషయాలపై చర్చించడానికి అనుమతించి ఉంటే, అందుకు ప్రభుత్వం సమాధానమిచ్చి ఉంటే ఏమి జరిగేది? ప్రజలకు వాస్తవాలను బేరీజు వేసుకునేందుకు అవకాశం లభించేది. అలా కాకుండా అడ్డుకున్నందుకు ప్రతిపక్షాలు పార్లమెంట్‌ను స్తంభింపచేశాయి. రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్‌పై పూర్తి స్థాయి చర్చ జరగకుండానే, లోక్‌సభలో ప్రధానమంత్రి మాట్లాడకుండానే పార్లమెంట్ సమావేశాలు నీరు కారిపోయే పరిస్థితి ఏర్పడింది. పైగా మోదీపై మహిళా ఎంపీలు దాడి చేయబోతున్నారని తనకు తెలిసిందని స్పీకర్ స్వయంగా చెప్పడం ఒక విచిత్ర పరిణామం. నిజానికి ఈ మొత్తం పరిస్థితికి ప్రభుత్వ, ప్రతిపక్షాలు పట్టువిడుపులతో వ్యవహరించకపోవడం, పార్లమెంట్‌ను తమ రాజకీయ క్రీడకు ఉపయోగించుకోవడమే కారణం. అధికార, ప్రతిపక్ష పార్టీల్లో ఒకరికి మరొకరిపై పూర్తిగా గౌరవం లోపించిన ఈ పరిస్థితుల్లో స్పీకర్ నిష్పాక్షికంగా ఉంటారని, రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తారని ఎవరూ అనుకోరు. తద్వారా స్పీకర్ కూడా గౌరవం కోల్పోవడం స్పష్టంగా కనిపిస్తోంది. 'స్పీకర్ మొత్తం సభకు ప్రాతినిధ్యం వహిస్తారు. సభ గౌరవాన్నీ, స్వేచ్ఛనూ ప్రతిఫలించేది స్పీకరే. సభ అంటే దేశం కనుక స్పీకర్ దేశంలో స్వేచ్ఛకు చిహ్నంగా ఉంటారు. కనుక ఆ పదవి గౌరవప్రదమైనది. ఈ స్థానంలో అత్యుత్తమ సామర్థ్యం, నిష్పాక్షికత గల వ్యక్తులు బాధ్యతలు నిర్వర్తించాలి' అని నెహ్రూ అన్నారు. కానీ అప్పటి రోజులకూ, ఇప్పటి రోజులకూ పోల్చడం సాధ్యం కాదు. నాడు అధికారంలో ఉన్న వారు స్వయంగా ప్రమాణాలను నిర్దేశించి భావితరాలకు ఆదర్శంగా ఉండాలని భావించేవారు. వికసిత్ భారత్ కోసం దేశం తహతహలాడుతున్న ఈ సమయంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రమాణాలను కూడా ఫలానా తేదీ లోపు కాపాడాలనే విషయమై నేతలు తమలో తాము చర్చించుకోవడం అవసరం.

# నెయ్యి కాని నెయ్యి'తో వైసీపీ అపచారం

పల్లె వెలుగు
తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై సీబీఐ నేతృత్వంలో సిట్ 2026 జనవరి నెలాఖరులో నివేదిక ఇచ్చింది. లడ్డూ తయారీలో వాడిన నేతిలో కల్తీ జరిగిందని, అది అసలు నెయ్యే కాదని రసాయనాలు, పామాయిల్ ఉపయోగించి తయారు చేసిన నూనెతో లడ్డూలు తయారుచేశారని ఆ నివేదికలో పేర్కొంది. భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని ఆ రసాయనాల్లో జంతువుల కొవ్వు కలిసిందా? లేదా? అనే విషయాన్ని సిట్ బహిర్గతం చేయలేదు.తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిపి భక్తుల మనోభావాలను, లడ్డూ పవిత్రతను వైసీపీ ప్రభుత్వం అపహాస్యం చేసిందంటూ జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గతంలో చేసిన వ్యాఖ్యల నడుమ, లడ్డూలో జంతువుల కొవ్వు కలవలేదని వైసీపీ నేతలు ఇప్పుడు గోబెల్స్ ప్రచారానికి పూనుకున్నారు. నిబంధనలను అడ్డగోలుగా మార్చేసి, టన్నుల కొద్దీ కల్తీ నెయ్యిని కొనుగోలు చేసి లడ్డూలో కలిపేశారు. ఈ విషయాన్ని సాక్షాత్తూ టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ నేత, వైవి సుబ్బారెడ్డి నేరుగా అంగీకరించారు. కాసులకు కక్కుర్తిపడి వైసీపీ నాయకులు శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేశారు. సైతం వైసీపీ కేంద్రంగా చేసుకుంది. నిబంధనలను తుంగలో తొక్కి ఒక పద్ధతి ప్రకారం తమ అనుయాయులకు నెయ్యి సరఫరా కాంట్రాక్టులు అప్పగించింది. వందల కోట్లు కొల్లగొట్టాలని నాటి ప్రభుత్వం పథక రచన చేసింది. కిలో నెయ్యికి రూ.25 కమీషన్‌తో చిన్న స్థాయి నాయకుల నుంచి కోట్ల రూపాయలను హవాలా రూపంలో ఆ పార్టీ నేతలు జేబులో వేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ 'నెయ్యి కాని నెయ్యి'తో 20 కోట్ల శ్రీవారి లడ్డూలు తయారు చేసి తీవ్ర అపచారం చేయడమే కాకుండా, హిందూ భక్తుల



మనోభావాలను వైసీపీ దెబ్బతీసింది. ఈ నేపథ్యంలోనే, చేసిన తప్పును కప్పి పుచ్చుకోవడానికి తాము ఏ నేరం చేయలేదని, తాము అసలు కల్తీ నెయ్యి, జంతు కొవ్వులతో తయారు చేసిన నెయ్యి వాడలేదని బుకాయిస్తున్నది.

# కించపర్చడం కాంగ్రెస్, బీజేపీ సంస్కృతి!

పల్లె వెలుగు

దేశవ్యాప్తంగా కాంగ్రెస్, బీజేపీ నేతల మాటలు.. సభ్యసమాజం అసహ్యించుకునేలా ఉన్నాయి. ఎవరిని విమర్శిస్తున్నాం అనేది గుర్తుంచుకోవడం లేదు. తమకు ఉన్న స్థాయి ఏంటని కూడా గుర్తించడంలేదు. చిన్నంతరం, పెద్దంతరం లేకుండా అవాకులు, చెవాకులు పేలుతున్నారు. శాశ్వతమనే భ్రమలో విర్రవీగుతున్నారు. ఆ రెండు పార్టీల జుగుప్సాకరమైన భాష, దుష్ట రాజకీయం రచ్చకెక్కుతున్నది. రెండు పార్టీల తీరును ప్రజాస్వామికవాదులు అసహ్యించుకుంటున్నారు. మరి ఇది ఆ రెండు పార్టీలకు కొత్తనా అంటే.. అసలు ఆ పార్టీల సంస్కృతే అంతది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్, బీజేపీ నేతల మాటలు.. సభ్యసమాజం అసహ్యించుకునేలా ఉన్నాయి. ఎవరిని విమర్శిస్తున్నాం అనేది గుర్తుంచుకోవడం లేదు. తమకు ఉన్న స్థాయి ఏంటని కూడా గుర్తించడంలేదు. చిన్నంతరం, పెద్దంతరం లేకుండా అవాకులు, చెవాకులు పేలుతున్నారు. శాశ్వతమనే భ్రమలో విర్రవీగుతున్నారు. ఆ రెండు పార్టీల జుగుప్సాకరమైన భాష, దుష్ట రాజకీయం రచ్చకెక్కుతున్నది. రెండు పార్టీల తీరును ప్రజాస్వామికవాదులు అసహ్యించుకుంటున్నారు. మరి ఇది ఆ రెండు పార్టీలకు కొత్తనా అంటే.. అసలు ఆ పార్టీల సంస్కృతే అంతది. మర్యాదలు, పద్ధతులను మంటగలిపి రాజకీయ ప్రత్యర్థులను దూషించడం, నీచాతినీచంగా కించపర్చడంలో కాంగ్రెస్, బీజేపీకి సుదీర్ఘ చరిత్ర ఉన్నది. ఈ నెల 4, 5వ తేదీల్లో పార్లమెంట్ వేదికగా ప్రధాని నరేంద్రమోదీ, లోక్‌సభలో విపక్షనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు దేశ పౌరులను దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయి. ఇటీవల లోక్‌సభలో గొడవ చేసినందుకు సస్పెండ్ అయిన పంజాబ్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపీలకు సంఘీభావంగా రాహుల్‌గాంధీ నిలబడి మాట్లాడారు. పార్లమెంట్ భవనం ద్వారం వద్ద రాహుల్ బృందం నిరసన తెలుపుతుండగా లోపలకి ప్రవేశించే క్రమంలో కేంద్రమంత్రి రవ్‌నీత్‌సింగ్ బిట్టూ మెట్లు ఎక్కడానికి అక్కడికి వచ్చారు. ఆయనను ఉద్దేశించి రాహుల్, 'ఇక్కడ గద్దార్ (ద్రోహి) నడుచుకుంటూ వస్తున్నాడు. అతని ముఖం వంక చూడండి, ఎలా ఉన్నాడో తెలుస్తుంది,' అంటూ బిట్టూతో కరచాలనం చేయడానికి చేయి ముందుకు చాపారు. అంతటితో ఆగకుండా, 'హలో బ్రదర్, నా గద్దార్ దోస్త్! దిగులు చెందకు. నువ్వు మళ్లీ వెనక్కి వస్తావు (కాంగ్రెస్‌లో చేరిపోతావు)' అని ఎగతాళిగా మాట్లాడారు. రాహుల్‌తో కరచాలనం చేయడానికి బిట్టూ నిరాకరిస్తూ, రాహుల్ వైపు తిరిగి, 'దేశ్ కే దుష్మన్' (దేశ శత్రువు) అని పదేపదే దూషించారు. గతంలో మూడుసార్లు కాంగ్రెస్ తరపున ఎంపీగా ఉన్న బిట్టూ 2024 పార్లమెంటు ఎన్నికలకు ముందు బీజేపీలో చేరారు. లూథియాణా నుంచి పోటీచేసి ఓడిపోయినా గాని వెంటనే మోదీ కొత్త మంత్రివర్గంలో బిట్టూ స్థానం సంపాదించారు. బీజేపీ ఆయనను రాజస్థాన్ నుంచి రాజ్యసభకు పంపించింది. ఇక తాజా గొడవ విషయానికి వస్తే కాంగ్రెస్ ఎంపీలు బిట్టూను ఉద్దేశించి, 'లొంగిపో, లొంగిపో' అంటూ నినాదాలు చేశారు. ఆ తర్వాత బిట్టూ మీడియాతో మాట్లాడుతూ, 'రాహుల్ చెడిపోయిన పిల్లోడు. రాజీవ్ తీవ్రవాదుల చేతుల్లో హతుడైన కారణంగా ఆయన పిల్లలు అతిపెద్ద దేశభక్తులు అని అనుకుంటారు. నెహ్రూ, గాంధీ కుటుంబం రాజకీయ స్వార్థం కోసం రాజేసిన మంటల్లో నా తాత బియాంత్‌సింగ్ (పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి) ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయాడు. కాంగ్రెస్‌ను వదిలిన ఎందరో నేతలు ఎంపీలయ్యారు. నేను సిక్కు మతస్థుడిని కాబట్టే



రాహుల్ నన్ను దూషించారు' అని అన్నారు.

దొంగిలించడం కొందరికి కుటుంబ వృత్తి! రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు రాజ్యసభలో గురువారం ప్రధాని మోదీ జవాబిస్తూ, 'కొందరికి ఇతరుల సొమ్ము దొంగిలించడం కుటుంబ వృత్తి. ఒక కుటుంబం తన పూర్వీకుల అసలు ఇంటిపేరును వాడుకోదు. ఆశ్చర్యకర విషయం ఏమిటంటే చోరీలు చేయడాన్ని అలవాటుగా మార్చుకున్న కొందరు.. గుజరాతీ అయిన మహాత్మా గాంధీ ఇంటిపేరును దొంగిలించి సొంతం చేసుకున్నారు' అన్నారు. ఇందిరాగాంధీ ఫిరోజ్ గాంధీ కుటుంబం అసలు సిసలు ఫార్సీ ఇంటిపేరు 'ఘాండీ' అయితే, తన కూతురు ఇందిర పెళ్లి సమయంలో నెహ్రూ ఆ ఇంటిపేరును 'గాంధీ'గా మార్చుకోవాలని సలహా ఇచ్చారు. 'ఘాండీ' అనే కుటుంబ నామం ఆయనకు వింతగా కనిపించిందట. మామ గారి మాటను మన్నించిన ఫిరోజ్ తన ఇంటిపేరు స్పెల్లింగ్‌ను 'గాంధీ'గా మార్చుకున్నారు. ఇది అందరికీ తెలిసిన విషయమే. అయితే, ఇంటిపేరును దొంగిలించారని మోదీ పేర్కొనడం మర్యాదలను విస్మరించి మాట్లాడినట్టు కనిపిస్తున్నది. సర్దార్ కీ బేటీ హై గద్దార్ కీ బేటీహై! 1980 జులైలో విమాన ప్రమాదంలో నాటి ప్రధాని ఇందిరాగాంధీ రెండో కొడుకు సంజయ్ గాంధీ మరణించాక, ఆయన భార్య మేనక తన భర్తకు రాజకీయ వారసురాలుగా కావాలని కోరుకున్నారు. పెద్ద కొడుకు రాజీవ్‌గాంధీని తన వారసుడిని చేయాలని ఇందిరా నిర్ణయించారు. ఆ తర్వాత పలు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇందిరాగాంధీ తన చిన్న కోడలు. మేనకను 1982 మార్చి 28 రాత్రి తన అధికార నివాసం నుంచి వెళ్లగొట్టారు. ఆ సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు అక్కడ గుమిగూడి మేనకను దూషిస్తూ నినాదాలు చేశారు. 'సర్దార్ కీ బేటీ.. హై గద్దార్ కీ బేటీ హై' (సిక్కు సర్దార్ కూతురు, ద్రోహి బిడ్డ) అంటూ ఆవేశంగా వారు అరిచారు. అంటే, ఇందిర కుటుంబంతో విభేదించినవారు ఎవరైనా ద్రోహులనే నిందను అప్పుడూ, ఇప్పుడూ భరించాల్సిన దుస్థితి కొనసాగుతున్నది. 1984 లోక్‌సభ ఎన్నికల్లో అమేఠీ నుంచి రాజీవ్‌గాంధీపై మేనకా గాంధీ పోటీ చేసినప్పుడు కూడా 'బేటీ సర్దార్ కీ దేశ్ కే గద్దార్ కీ' (సర్దార్ కూతురు దేశ ద్రోహి బిడ్డ) అనే నినాదాలు కాంగ్రెస్ కార్యకర్తలు, నేతల నోట వినిపించాయి. కాంగ్రెస్ బడా నేతల ప్రోత్సాహంతోనే ఇదంతా జరగడం గమనార్హం. మేనక సిక్కులైన అంతేశ్వర్‌కౌర్, తర్‌లోచన్ సింగ్ ఆనంద్ సంతానం. కమ్యూనిస్టులు విదేశీ తొత్తులా? ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఎమర్జెన్సీ కాలంలో (197577) యువరాజుగా, ఉదయిస్తున్న సూర్యుడిగా కాంగ్రెస్ నేతల ప్రశంసలు అందుకున్న ఆమె చిన్న కొడుకు సంజయ్‌కి ఉన్న రాజకీయ చారిత్రక పరిజ్ఞానం అంతంత మాత్రమే. అయినా, ఎమర్జెన్సీని సమర్థిస్తూ వస్తున్న భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) ఆయన ఆగ్రహానికి గురైంది. అత్యవసర పరిస్థితి చివరి దశలో కమ్యూనిస్టులపై సంజయ్ విరుచుకుపడ్డారు. 'కమ్యూనిస్టుల సిద్ధాంతం విదేశాల నుంచి వచ్చింది. వారు విదేశాలకు తొత్తులు' అంటూ అనుచితంగా మాట్లాడారు. మొరిగే కుక్కలను పట్టించుకోనన్న రాజీవ్.. రాజీవ్ ప్రధాని పదవిలో ఉండగా 198789 మధ్య దేశాన్ని బోఫోర్స్ శతఘ్నుల కుంభకోణం కుదిపివేసింది. ఈ ఆయుధాల కొనుగోలు ఒప్పందంలో స్వీడన్ కంపెనీ బోఫోర్స్ నుంచి రాజీవ్‌కు ముడుపులు ముట్టాయని ఆరోపణలు వెలువెత్తాయి. ఈ ముడుపులు రాజీవ్ సన్నిహితుల స్విస్ బ్యాంక్ ఖాతాలకు బదిలీ అయ్యాయని నిరూపించే డాక్యుమెంట్లను ప్రసిద్ధ ఆంగ్ల దినపత్రిక 'ద హిందూ', ఇంకా ఇతర పత్రికలు ప్రచురించాయి. ముడుపులు తీసుకోవడంలో తన పాత్ర లేదంటూ నాటి ప్రధాని రాజీవ్ పార్లమెంటు సాక్షిగా చెప్పారు. బడా కుంభకోణాలపై ప్రసిద్ధ లాయర్, మాజీ కేంద్ర మంత్రి రామ్ జెఠ్మలానీ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలో రాజీవ్‌కు రోజూ పది ప్రశ్నలను సంధించేవారు. ఆగ్రహించిన రాజీవ్ ఒక రోజు మీడియాతో మాట్లాడుతూ 'మొరిగే ప్రతి కుక్కకూ నేను జవాబివ్వను' అని అన్నారు. రాజీవ్‌గాంధీ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన జెఠ్మలానీ.. రాజీవ్‌కు లేఖ రాస్తూ 'ప్రియమైన ప్రధానమంత్రీ, నేను మొరిగే కుక్కను మాత్రమే. నేను రక్తం పీల్చే వేటకుక్కను కాకపోవడం వల్ల మీరు అదృష్టవంతులు అయ్యారు. కానీ, దొంగలు కనిపించినప్పుడే కుక్కలు మొరుగుతాయనే విషయం మరవకండి' అని అంతే దూకుడుగా హెచ్చరించారు. కాంగ్రెస్ నేతలకు దిగజారుడు కొత్తకాదు ఇందిరాగాంధీ పాలన చివరి కాలంలో (198084)లో కేంద్రపర్యాటకశాఖ మంత్రి అనంత ప్రసాద్‌శర్మ ఒక రోజు పార్లమెంటులో మాట్లాడుతూ 'కేరళ గొప్ప పర్యాటక కేంద్రం. అక్కడి స్త్రీలు అందంగా ఉంటారు. ముఖ్యంగా రాత్రిపూట మలయాళీ మహిళలు చాలా ఆకర్షణీయంగా, సౌందర్యంతో మెరిసిపోతుంటారు' అన్నారు. అనంత ప్రసాద్‌శర్మ ద్వంద్వార్థాలతో మాట్లాడడం ప్రతిపక్షాల నిరసనకు దారితీసింది. ఒక రాష్ట్రం మహిళల గురించి ఇలా కేంద్రమంత్రి పార్లమెంటులో బరి తెగించి మాట్లాడడం నాటి కాంగ్రెస్ సంస్కృతికి అద్దం పడుతున్నది. ఉన్ లోగోంకో ఠోక్ దేంగే! దేశంలో కాంగ్రెస్ తర్వాత సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న రెండో జాతీయపక్షంగా బీజేపీ నేతలు కూడా అనేక సందర్భాల్లో చట్టసభల్లో, బయటా తమ రాజకీయ ప్రత్యర్థులను కించపరిచేలా దూషించడం ఆనవాయితీగా మారింది. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్‌తోపాటు కేంద్ర మంత్రి అనురాగ్‌ఠాకూర్, ఝార్ఖండ్‌కు చెందిన బీజేపీ నేత నిశికాంత్ దూబే, ఇంకా బీజేపీ నేతలు తరచుగా ప్రాంతీయ పార్టీలు, ప్రతిపక్షాల నేతలపై అడ్డగోలు వ్యాఖ్యలు చేయడం, అసభ్య పదజాలంతో దూషించడం పరిపాటిగా మారింది. 2014లో కేంద్రంలో, ఇంకా అత్యధిక రాష్ట్రాల్లో పాలకపక్షంగా అవతరించిన బీజేపీ నేతలు ప్రతిపక్షాల న్యాయబద్ధమైన విమర్శలను సహించలేకపోతున్నారు. విపక్ష నేతలపై నోరు పారేసుకుంటున్నారు. 2022 ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు, ఆ తర్వాత సీఎం యోగీ ఆదిత్యనాథ్ ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని, 'ఉన్ లోగోంకో ఠోక్ దేంగే' (రాజకీయ శత్రువులను లేపేద్దాంఅనే అర్థంలో) అని సొంత పార్టీ వారితో చెప్పడం జగమెరిగిన సత్యం. దేశంలో జాతీయ రాజకీయ పక్షాలుగా చెప్పుకునే కాంగ్రెస్, బీజేపీ పెద్ద నేతలే నోరుపారేసుకుంటారని, అడ్డగోలుగా బెదిరించే భారత ప్రజలు ఎప్పుడో గ్రహించారు. ఈ రెండు పెద్ద పార్టీల అగ్రనేతలే ఈ విషయంలో ముందుండి తమ నాయకులు, కార్యకర్తలను నడిపించడం భారత ప్రజాస్వామ్యానికి ఎనలేని నష్టం.

# రేవంత్‌ను ప్రజలే కుర్చీ దించుతరు–మాజీ మంత్రి హరీశ్‌రావు

సంగారెడ్డి/మంచిర్యాల, ఫిబ్రవరి 11

కాంగ్రెస్ పాలనలో సంక్షేమ పథకాలన్నీ బంద్ అయ్యాయని, ఇదేమని ప్రజలు ప్రశ్నిస్తే రేవంత్‌రెడ్డి బూతుల దండకం అందుకుంటున్నాడని మాజీ మంత్రి, శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చీరి చింతకు కట్టాలె. రేవంత్‌రెడ్డి పాలనలో అన్ని బంద్.. ప్రశ్నిస్తే బూతులు: హరీశ్. కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీల్లో పనులు సున్నా సిగాచి బాధితులకుకోటి పరిహారం ఎగ్గొటిన రేవంత్. దేవుండ్లపై ఒట్టేసి రైతులను మోసం చేసిన పాపాత్ముడు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హరీశ్‌రావు ఫైర్.. కాంగ్రెస్ పాలనలో సంక్షేమ పథకాలన్నీ బంద్ అయ్యాయని, ఇదేమని ప్రజలు ప్రశ్నిస్తే రేవంత్‌రెడ్డి బూతుల దండకం అందుకుంటున్నాడని మాజీ మంత్రి, శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. పాలన చేతగాక.. తప్పులను కప్పిపుచ్చుకొనేందుకు రోజుకో డైవర్షన్ రాజకీయం చేస్తున్న రేవంత్‌రెడ్డిని ప్రజలే సీఎం కుర్చీ నుంచి డైవర్ట్ చేస్తారని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్, జిన్నారంలో మహిళలతో హరీశ్ ముఖాముఖి సమావేశమయ్యారు. మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ, బెల్లంపల్లి మున్సిపాలిటీల్లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. మొదట సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్‌లో మహిళలతో సమావేశమై వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ఇచ్చారు.చావునోట్లో తలపెట్టి తెలంగాణ తీసుకువచ్చిన కేసీఆర్‌ను పట్టుకొని రేవంత్‌రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. 'అసెంబ్లీలో పెన్షన్ ఎప్పుడు ఇస్తావని అడిగితే లాగుల తొండలు ఇడుస్తా.. మహాలక్ష్మీ పథకం అమలు గుర్తించి అడిగితే పేగులు తీసి మెడలో వేసుకుంటా అంటున్నడు' అని మండిపడ్డారు. కేసీఆర్ రాక ముందు ఇస్నాపూర్‌లో పవర్ హాలిడే ఉండేదని గుర్తుచేశారు. కేసీఆర్ సీఎం అయ్యాక పటాన్‌చెరు నియోజకవర్గంలోని కంపెనీలకు 24 గంటల కరెంట్ సరఫరా చేశారని చెప్పారు. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో తిరిగి కరెంటు కోతలు మొదలయ్యాయని



వాపోయారు. సిగాచి పరిశ్రమలో ప్రమాదం జరిగి 54 మంది చనిపోతే ఇప్పటి వరకు బాధిత కుటుంబాలకు ఇస్తామన్న కోటి రూపాయల పరిహారం రేవంత్‌రెడ్డి ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. 'కార్మికుల శవాల ముందు కోటి పరిహారం ఇస్తామని చెప్పి మాట తప్పిన రేవంత్‌రెడ్డి మనిషా? పశువా?' అని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి కోటి రూపాయలు ఇచ్చినట్టు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. తన పోరాటం వల్లే రూ.25 లక్షల వరకు పరిహారం ఇచ్చారని, మిగతా డబ్బులు ఇవ్వాలని బాధితుల తరఫున కోర్టులో కేసు వేసినట్టు చెప్పారు.

# నేటి వెలుగులు- కేసీఆర్ నాటిన బీజాలు

పల్లె వెలుగు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమే లక్ష్యంగా కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమ సమయంలోనే టీఆర్ఎస్ ముందడుగు వేసింది. పాలన ప్రజల గుమ్మం దాటాలి, ప్రజాస్వామ్యం గ్రామం.. వార్డు స్థాయిలోనే శ్వాసించాలి అనే ఆలోచనతోనే స్థానిక సంస్థల్లో వెలుగులు నింపే ప్రణాళికలకు ఆనాడే బీజం నాటింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమే లక్ష్యంగా కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమ సమయంలోనే టీఆర్ఎస్ ముందడుగు వేసింది. పాలన ప్రజల గుమ్మం దాటాలి, ప్రజాస్వామ్యం గ్రామం.. వార్డు స్థాయిలోనే శ్వాసించాలి అనే ఆలోచనతోనే స్థానిక సంస్థల్లో వెలుగులు నింపే ప్రణాళికలకు ఆనాడే బీజం నాటింది. ఇది కేవలం రాజకీయ వ్యూహం కాదు.. భవిష్యత్తు తెలంగాణ పరిపాలనకు పునాది వేసిన ఒక చారిత్రక ఆలోచన. ఉద్యమ కాలంలో వేసిన పునాదులు, ప్రత్యేక రాష్ట్ర పాలనలో పథకాల రూపంలో ప్రజల జీవితాల్లో స్పష్టమైన వెలుగులు నింపాయి. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ అవతరించిన వేళ, ఈ నేలపై రాజకీయాల కన్నా ముందు నిలిచిన ప్రశ్న ఒక్కటే.. ఈ కొత్త రాష్ట్రాన్ని ఎలా పాలించాలి? ప్రజల జీవితాల్లోకి పాలన ఎలా చేరాలి? ఈ ప్రశ్నకు సమాధానంగా రూపుదిద్దుకున్న నిర్ణయాలే, నేడు తెలంగాణను ప్రత్యేకంగా నిలబెట్టాయి. ఈ ప్రయాణంలో బీఆర్ఎస్ చేపట్టిన కార్యక్రమాలు, కేసీఆర్ తీసుకున్న కీలక నిర్ణయాలు, పరిపాలనను ప్రజల చెంతకు చేర్చిన దిశలో మైలురాళ్లుగా నిలిచాయి. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వాటికి తక్షణ పరిష్కారం చూపగల వ్యవస్థ కావాలన్న దృక్పథం బీఆర్ఎస్ పాలనకు మార్గదర్శకం. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో పెద్ద పథకాలతో పాటు, గ్రామం, వార్డు స్థాయిలో చిన్న నిర్ణయాలకు కూడా సమాన ప్రాధాన్యం ఇచ్చింది. సాగునీటి ప్రాజెక్టులు, రైతు సంక్షేమ పథకాలు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి కార్యక్రమాలు రాష్ట్ర రూపురేఖలను మార్చాయి. కేసీఆర్ తీసుకున్న అత్యంత కీలక నిర్ణయం స్థానిక సంస్థలను బలోపేతం చేయడం. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు అధికారాలు, బాధ్యతలు ఇవ్వడం కేవలం రాజకీయ చర్య కాదు.. ఇది సుపరిపాలన దృష్టితో చేసిన సంస్కరణ. ప్రజల సమస్యను ప్రజల మధ్యే పరిష్కరించాలన్న భావనకు ఇది ప్రత్యక్ష రూపం. ఒక రోడ్డు, ఒక కాలువ, ఒక వీధి దీపం వంటి అంశాల కోసం కార్యాలయాల చుట్టూ పరుగులు తీయాల్సిన పరిస్థితి నుంచి ప్రజలను విముక్తం చేశారు. గ్రామం అంటే కేవలం ఓటు బ్యాంకు కాదు, స్వయం నిర్ణయ కేంద్రం అన్న భావనను కేసీఆర్ ప్రభుత్వం బలంగా ప్రతిష్ఠించింది. పట్టణాలు కేవలం జనాభా కేంద్రమే కాదు, ప్రణాళికాబద్ధ అభివృద్ధికి వేదికలుగా మారాయి. ఈ మార్పు వల్ల స్థానిక స్థాయిలో నాయకత్వం ఎదిగింది. ప్రజాస్వామ్యం రోజువారీ అనుభవంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలను సకాలంలో నిర్వహించడం, వాటికి ఆర్థిక వనరులు కేటాయించడం, ప్రజాప్రతినిధులను పాలనలో భాగస్వాములుగా మార్చడం.. ఇవన్నీ బీఆర్ఎస్ హయాంలో తీసుకున్న చర్యలు. ఫలితంగా స్థానిక పాలన ఒక సుశిక్షణ పొందిన వ్యవస్థగా ఎదిగింది. నాడు కేసీఆర్ నాటిన బీజాలు నేడు వ్యవస్థలుగా మారాయి. కేసీఆర్ నాయకత్వంలో తీసుకున్న నిర్ణయాలు ప్రజల దైనందిన జీవితాల్లో కనిపించే మార్పులకు కూడా కారణమయ్యాయి. పాలన ప్రజలకు దగ్గరగా వచ్చినప్పుడు ప్రజాస్వామ్యం బలపడుతుంది. ప్రజాస్వామ్యం బలపడినప్పుడు ప్రగతి ముందుకు సాగుతుంది. కేసీఆర్ పాలనలో తెలంగాణ ఈ సత్యానికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచింది.


# కేసీఆర్ పాత్ర చెరిగిపోదు

పల్లె వెలుగు



మీ పెత్తనం ఇకపై సాగనీయం అంటూ ఎవరో ఒకరు బరిగీసి నిలబడితే తప్ప జాతులకు స్వీయ పాలన లభించదు. పరాయి పాలనలో, బయటివారి ఆధిపత్యంలో సుదీర్ఘకాలం కొనసాగుతున్న జాతికి విముక్తి కలిగించిన వారిని ఆ జాతి ప్రజలు తమ జాతిపితగా గౌరవించుకుంటారు. మీ పెత్తనం ఇకపై సాగనీయం అంటూ ఎవరో ఒకరు బరిగీసి నిలబడితే తప్ప జాతులకు స్వీయ పాలన లభించదు. పరాయి పాలనలో,బయటివారి ఆధిపత్యంలో సుదీర్ఘకాలం కొనసాగుతున్న జాతికి విముక్తి కలిగించిన వారిని ఆ జాతి ప్రజలు తమ జాతిపితగా గౌరవించుకుంటారు. ఆ వ్యక్తి అవిరళ కృషి, మొక్కవోని సంకల్పబలం వల్ల తమ తరాల బానిసత్వం కుప్పకూలిందని, వారి పోరాట ఫలితంగా స్వేచ్ఛా వాయువులు పీల్చుకోగలుగుతున్నామని జనం నమ్మి ఆ పేరును తలచుకుంటారు. ఇందులో రాజకీయాలకు తావు లేదు. ఇది ఎన్నికల్లో గెలుపు, ఓటములకు సంబంధించినది కాదు. యోగ్యత గల వారిని జాతిపిత కాదని ఒకరు అన్నంత మాత్రాన ఆ గౌరవం వారికి చెందకుండా పోదు. తెలంగాణలో కొన్ని రోజులుగా ఎవరు జాతిపిత? అనే మాట చుట్టూ రాజకీయ చర్చలు, విమర్శలు, ఆరోపణలు, తిట్ల దండకాలు కొనసాగుతున్నాయి. కేసీఆర్ పేరెత్తగానే చిర్రెత్తిపోయే రేవంత్‌రెడ్డి.. మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల సభలో మాట్లాడుతూ జాతిపిత అనే పదాన్ని ఎత్తుకొని, ఎన్నో పేర్లను పేర్కొంటూ నోటికొచ్చినట్టు మాట్లాడారు. అంతకుముందు జరిగిన రావి నారాయణరెడ్డి జాతీయ అవార్డు బహూకరణ సభలో కూడా ముఖ్యమంత్రి నోట జాతిపిత ప్రస్తావన వచ్చింది. తెలంగాణ రాష్ట్రం ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలోని అన్ని పార్టీలు, ప్రజాసంఘాల జేఏసీ ద్వారా సిద్ధించిందని చెప్పారు. కానీ కేంద్రంలో ఏ పార్టీని ఢీకొట్టడానికి జేఏసీ ఏర్పాటు అయ్యిందో అదే వేదికపై ముఖ్యమంత్రి చెప్పాల్సింది. ఉమ్మడి రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉండి తెలంగాణ ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ చేసిన మేలేమిటో చెప్తే బాగుండేది. మరి తెలంగాణ రాష్ట్రం గాల్లోంచి ఊడిపడిందా? కేసీఆర్ నాయకత్వంలోని ఆనాటి తెలంగాణ రాష్ట్ర సమితి నడిపిన రాజకీయ, సామాజిక ఉద్యమం పాత్ర రేవంత్ మాటతో తుడుచుకుపోతుందా? విఫలమైన తెలంగాణ తొలి పోరుకు కారకులెవరు? ప్రజలు బ్రహ్మరథం పట్టిన తెలంగాణ ప్రజా సమితిని విచ్ఛిన్నం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది కాదా? సొంత ప్రయోజనాలు చూసుకోకపోతే చెన్నారెడ్డి తెలంగాణ జాతిపితగా ప్రజల గుండెల్లో నిలిచేవారేమో! తిరిగి నలబై రగిల్చిన బాటను రాజకీయంగా మలిచింది ఆనాటి టీఆర్ఎస్ కాదా? వేయడం వల్లే ప్రజల ఆకాంక్ష చట్టసభల్లోకి చేరింది. 2014కు ముందు పదేండ్ల పాటు తెలంగాణ ఉద్యమ, రాజకీయ చరిత్ర అంతా గులాబీ పార్టీదే. మిగతా పార్టీలన్నీ ఊపిరాడక కప్ప గంతులేస్తూ కాలం గడిపినవే.

# సకల దేశాలకు జాతిపిత బాబే!



పల్లె వెలుగు
ఇంత గొప్ప వ్యక్తి అటు శాస్త్రవిజ్ఞానం, ఇటు పాడిపంటలు, పశుశాస్త్రాలు తెలిసిన మనిషి రాజకీయ నాయకుడు అవటం ఈ 2, 3 తరాల ప్రజలు ఎన్నో జన్మల్లో చేసుకున్న పుణ్యం! మరి ఈ వ్యక్తిని ప్రత్యేకంగా తెలంగాణ జాతిపిత అని ఎందుకు పరిగణించాలో విశ్లేషిద్దాం. ఈ వారంలో తెలంగాణ ముఖ్యమంత్రి దారి మళ్లింపు రాజకీయ చర్యల్లో ముఖ్యాంశం తెలంగాణ జాతిపిత ఎవరు? అనేది. కాంగ్రెస్ రెండేండ్ల పాలనలో కొందరికి కనువిప్పు కలిగి, తెలంగాణ రాష్ట్రం సాధించిన మనిషికే ఆ బిరుదునివ్వాలని నినదిస్తున్నారు. అయితే ముఖ్యమంత్రి మనసులో వేరే వ్యక్తి ఉన్నారు. తెలంగాణకే కాకుండా, మహాత్మా గాంధీ పేరు చెరిపేసి, మొత్తం భారతదేశానికే జాతిపితగా పిలువగలిగిన వారు ఆయన. అంతేకాదు.. యూఎన్‌వో గుర్తించిన 195 దేశాల్లో.. ఆ వ్యక్తి కనుక్కొన్న కంప్యూటర్, ఇంటర్నెట్ సాయంతో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ప్రవేశపెట్టి, విస్తరింపజేసిన వ్యక్తికి ప్రపంచ పిత బిరుదునివ్వడం సరైన చర్య. బిల్‌గేట్స్, ఎలాన్ మస్క్ లాంటి వారికి ఆ కంప్యూటర్ శాస్త్రాలు ఎలా కనుక్కోవాలో, ఎలా వాడాలో చెప్పి, అటువంటి వారికి సాయం చేయడం కోసం సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల వంటి వారిని తయారు చేసి, అమెరికాకు పంపిన వ్యక్తి ఏ బిరుదు పొందటానికైనా అర్హుడే కదా మరి! ఇంత గొప్ప వ్యక్తి అటు శాస్త్రవిజ్ఞానం, ఇటు పాడిపంటలు, పశుశాస్త్రాలు తెలిసిన మనిషి రాజకీయ నాయకుడు అవటం ఈ 2, 3 తరాల ప్రజలు ఎన్నో జన్మల్లో చేసుకున్న పుణ్యం! మరి ఈ వ్యక్తిని ప్రత్యేకంగా తెలంగాణ జాతిపిత అని ఎందుకు పరిగణించాలో విశ్లేషిద్దాం. శాసనసభ్యుడిగా గెలిచి కేవలం ఐదేండ్లు మాత్రమే మంత్రిగా పనిచేసిన వ్యక్తి, 45 ఏండ్ల చిన్న వయసులోనే ముఖ్యమంత్రి పదవిని పొందడం అంత సులువైన పనికాదు. ఇది వారి మొదటి విజయం. అంతేకాదు కేంద్ర పార్టీలను ఎదుర్కొని ఐదేండ్లు, ఆ తర్వాత బీజేపీతో పొత్తుతో గెలిచి కేంద్రంలో కూడా చక్రం గిరగిరా తిప్పిన రాజకీయ దురంధరుడు ఆయన. ఇక తెలంగాణకు వారు చేసిన సేవల మీద ఒక పెద్ద గ్రంథం రాయవచ్చు. ఈ వ్యాసంలో క్లుప్తంగా తెలుసుకుందాం. 1983లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో (తెలంగాణ అనే పదం ఎక్కడా లేదు, గనించండి) ప్రభంజనం సృష్టించి గెలిచిన కొత్త పార్టీ తెలుగుదేశం (నిజానికి ఆంధ్రదేశం) అధికారం చేపట్టింది. మన వ్యక్తి అంతకుముందే 1978లో శాసన సభ్యత్వం పొంది, ఎమర్జెన్సీని బలపరిచినందుకు కేంద్ర కాంగ్రెస్ నుంచి బహుమానంగా సినిమాటోగ్రఫీశాఖ మంత్రి పదవిని పొందాడు. అయితే దేవేంద్రుడంత తెలివి మానవుల్లో చాలా తక్కువ మందికి ఉంటుంది. అత్యద్భుత రాజకీయ నైపుణ్యాలు కలిగిన చంద్రబాబు.. సినిమా రంగం నుంచి వచ్చి, పార్టీ పెట్టి ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి పదవి అధిష్ఠించిన ఎన్టీఆర్‌కు దగ్గరయ్యాడు. పైగా ఇద్దరూ ఒకే వర్గానికి చెందినవారు కూడా! ప్రజాభిమానం పుష్కలంగా ఉన్న ఎన్టీ రామారావు చాలా సంపన్నుడు కూడా. అధికార బలం, అంగబలం, అర్థ బలం ఉన్న నాయకుడి నీడలో ఉంటే రాజకీయ ప్రగతి బాగుంటుందన్న సత్యం తెలిసిన నాయకుడు కావటం వల్ల, ఈయన కాంగ్రెస్‌ను వదిలి తెలుగుదేశంలో చేరటం అంత విస్మయం కలిగించే విషయమేమీ కాదు. ఆ తర్వాత 1995 నుంచి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో చేసిన చర్యల వల్లనే వారిని తెలంగాణ జాతిపిత అని అనుకోవచ్చు. ఆ నాయకుడు తెలంగాణకు ఏమేమి ఘనత వహించిన కార్యాలు చేశారో పరిశీలిద్దాం. విద్యారంగం: 1995 వరకు తెలంగాణలో అరకొర చదువులే ఉన్నాయని గ్రహించిన నాటి ముఖ్యమంత్రి తన వర్గం వారిని బుజ్జగించి, తెలంగాణకు రప్పించి విద్యా సంస్థలు (పాఠశాలలు, కళాశాలలు) అనేకం తెరిపించాడు. అంతవరకు అజ్ఞాన తిమిరంలో కొట్టు మిట్టాడిన తెలంగాణ ప్రజలు మొట్టమొదటిగా చదువు విలువ, గురువు విలువ తెలుసుకున్నారు.అజ్ఞాన తిమిరాంధస్య జ్ఞానాంజనశలాకయా చక్షురున్మీలితం యేన తస్మైశ్రీ గురవే నమఃఅంటే అజ్ఞానమనే అంధకారంలో దృష్టి లోపం ఉన్నట్టు బతుకుతున్న వారికి విద్య అనే దీపాన్ని ప్రకాశింపజేసి కండ్లు తెరిపించే గురువుకు నమస్కారం అని అర్థం. ఆ రకంగా తెలంగాణను చైతన్య పరిచినవాడు జాతిపిత కాక మరేమవుతాడు? అయితే ఈ విషయాన్ని శంకించేవారు కూడా లేకపోలేదు. వారి ప్రకారం, నిజాముల పాలనలో (క్రీస్తు శకం 1869–1948) వరకు అనేక విద్యా సంస్థలు ప్రభుత్వమే ఆధునిక పాఠ్యాంశాలతో, పిల్లలకు వ్యక్తిత్వ వికాసం కలిగించే మార్గంలో నడిపేది. మీర్ మహబూబ్ అలీఖాన్ కాలంలో 1865లోనే సిటీ హైస్కూల్‌ను ప్రారంభించారు. అలాగే ఉన్నత విద్య కోసం నిజాం కాలేజీని 1887లో స్థాపించారు. ఆ తర్వాత 1918లో స్థాపించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం దేశంలోనే మొట్టమొదటి స్థానిక భాషా మాధ్యమ (ఉర్దూ) యూనివర్సిటీ. ఈ విద్యా సంస్థల్లో ఇంగ్లిష్, పర్షియన్ భాషలు కూడా బోధించేవారు. అంతేకాదు, ఇక్కడి ప్రజల్లో కూడా తెలుగు, మరాఠీ, కన్నడవారు 30% చొప్పున, ముస్లింలు 10% ఉండటంతో తెలుగు, కన్నడ, మరాఠీ మాధ్యమాల్లో కూడా విద్యా బోధన జరిగేది. తమ మాతృభాషలే కాక ఇంగ్లిష్, పర్షియన్ భాషా సాహిత్యాలు చదవడంతో వ్యక్తిత్వ వికాసం బాగా జరిగేది. అందరికీ అన్ని భాషల మీద పట్టు ఉండేది.నిజాము రాష్ట్రం అంటారు కానీ ఆ కాలంలో (1948 వరకు) మహారాష్ట్రలో, కర్నాటకలో కొన్ని భాగాలు కలిసి తెలంగాణ వేరే దేశంగా ఉండేది. నిజాములకు పశ్చిమ, మధ్యతూర్పు దేశాలతో సంబంధ బాంధవ్యాలు ఉండేవి. ఇంగ్లాండ్ నుంచి ఇంగ్లిష్ ఉపాధ్యాయులు, పర్షియన్, అరబిక్ బోధించేవారు ఇరాన్, ఇరాక్ నుంచి వచ్చి నిజాముల విద్యా సంస్థల్లో పనిచేసే వారు. జ్ఞానాంజనశలాకయా చక్షురున్మీలితం యేన తస్మైశ్రీ గురవే నమఃఅంటే అజ్ఞానమనే అంధకారంలో దృష్టి లోపం ఉన్నట్టు బతుకుతున్న వారికి విద్య అనే దీపాన్ని ప్రకాశింపజేసి కండ్లు తెరిపించే గురువుకు నమస్కారం అని అర్థం.వీరేకాకుండా క్రిస్టియన్ మిషనరీలు స్థాపించిన సంస్థలు కూడా 19 శతాబ్దంలోనే ఉండేవి. ఇప్పుడు గొప్ప పేరున్న సెయింట్ జార్జెస్ గ్రామర్ స్కూల్ 1834లో స్థాపించారు.

# ఓటమి భయంతో కాంగ్రెస్ బరితెగింపు-డబ్బుల పంపిణీ అడ్డుకున్న బీఆర్ఎస్ నేతలు

పల్లె వెలుగు
మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు బరితెగించి బీఆర్ఎస్ అభ్యర్థులు,నేతల ఇండ్లపై దాడులు చేస్తున్నారు. మెదక్, రామాయంపేట, తూప్రాన్, నర్సాపూర్ మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం కావడంతో కాంగ్రెస్ నాయకులకు భయం పట్టుకున్నది. దీంతో మెదక్ పట్టణంలో సోమవారం రాత్రి బీఆర్ఎస్ అభ్యర్థుల ఇండ్లపై దాడికి యత్నించారు. ఓటమి భయంతో కాంగ్రెస్ బరితెగింపు.. డబ్బుల పంపిణీ అడ్డుకున్న బీఆర్ఎస్ నేతలుం. విచ్చలవిడిగా డబ్బుల పంపిణీ.. మెదక్, రామాయంపేటలో ఓటుకు రూ. 3 వేలు పంపిణీ. కక్షతో బీఆర్ఎస్ నేతలపై దాడికి కాంగ్రెస్ నేతల యత్నం. మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్, న్యాయవాదిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు, మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్‌ను గృహ నిర్బంధం చేసిన పోలీసులు. ఓటర్లకు కాంగ్రెస్ నేతల బెదిరింపులు మెదక్, మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు బరితెగించి బీఆర్ఎస్ అభ్యర్థులు,నేతల ఇండ్లపై దాడులు చేస్తున్నారు. మెదక్, రామాయంపేట, తూప్రాన్, నర్సాపూర్ మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం కావడంతో కాంగ్రెస్ నాయకులకు భయం పట్టుకున్నది. దీంతో మెదక్ పట్టణంలో సోమవారం రాత్రి బీఆర్ఎస్ అభ్యర్థుల ఇండ్లపై దాడికి యత్నించారు. సోమవారం రాత్రి మెదక్ పట్టణంలోని 15,30 వార్డుల్లో కాంగ్రెస్ నాయకులు ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తుండగా, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పట్టుకున్నారు. దీంతో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడికి యత్నించారు. ఇంతటితో అగకుండా తమ ఇంటిపై దాడి చేశారని ఓ ఎస్సీ మహిళతో కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్‌గౌడ్‌పై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయించారు. పోలీసులు ఎలాంటి విచారణ చేయకుండానే మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, న్యాయవాది జీవన్‌రావుపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. మెదక్‌లో బీఆర్ఎస్ సభ సక్సెస్‌తో కడుపుమంట. మెదక్ పట్టణం, రామాయంపేటలో సోమవారం బీఆర్ఎస్ నిర్వహించిన భారీ ర్యాలీ, కార్నర్ మీటింగ్‌లు సక్సెస్ అయ్యా యి. భారీగా జనం తరలివచ్చారు. మెదక్, రామాయంపేట పట్టణాలు గులాబీమయం అయ్యాయి. దీంతో కాంగ్రెస్ నాయకుల్లో ఓటమి పట్టుకుని దాడులకు దిగారు. అంతేకాకుండా మాజీ మంత్రి తన్నీర్ హరీశ్‌రావు బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం నాయకులకు దిశానిర్దేశం చేశారు. మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు శేరి సుభాష్‌రెడ్డి, షారూఖ్ హుసే న్, మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్‌రెడ్డి, మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి గెలుపు కోసం తీవ్రంగా ప్రయత్నం చేశారు. వాతావరణం బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారడంతో కాంగ్రెస్ నాయకులు ఓటుకు రూ.3 వేల చొప్పున పంపిణీ చేశారు. మద్యం, ఇతర ప్రలోభాలకు గురిచేశారు. దీనిని బీఆర్ఎస్ అడ్డుకోవడంతో కాంగ్రెస్ నాయకులు దాడులకు దిగారు. ఇంత జరిగినా ఎన్నికల అధికారులు, పోలీసులు చోద్యం చూశారే తప్పా చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్‌ను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఆయన ఇంట్లో నుంచి బయటకు రాకుండా మంగళవారం ఉదయం నుంచి పోలీసులు ఆయన ఇంటి వద్ద కాపలా కాశారు. కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు రద్దుచేస్తామని ఓటర్లను కాంగ్రెస్ నాయకులు హెచ్చరిస్తున్నారు. బెదిరింపులకు వెరువం.. పద్మాదేవేందర్‌రెడ్డి కాంగ్రెస్ నేతలు బెదిరింపులకు దిగినా, విచ్చలవిడిగా డబ్బులు,చ మద్యం పంపిణీ చేసినా మెదక్ మున్సిపల్‌పై ఎగిరేది గులాబీ జెండానే అని మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మెదక్ కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ నగేశ్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. మెదక్, రామాయంపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ నాయకులు నాన్ లోకల్ నాయకులు, రౌడీలను తెచ్చి బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. పోలీసులు అత్యుత్సాహంతో బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించరు. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, బెదిరింపులకు



బయపడే ప్రసక్తే లేదన్నారు. అధికారం శాశ్వతం కాదని, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమని, వడ్డీతో సహా చెల్లిస్తామని పద్మాదేవేందర్‌రెడ్డి హెచ్చరించారు. ఓటమి భయంతోనేదాడులు శేరి సుభాష్‌రెడ్డి. మెదక్, రామాయంపేటలో ఓటమి తప్పదనే భయంతోనే కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి ఆరోపించారు. మెదక్‌లో కాంగ్రెస్ నాయకులు విచ్చలవిడిగా నిర్బంధం చేసిన పోలీసులు. ఓటర్లకు కాంగ్రెస్ నేతల బెదిరింపులు మెదక్, మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు బరితెగించి బీఆర్ఎస్ అభ్యర్థులు,నేతల ఇండ్లపై దాడులు చేస్తున్నారు. మెదక్, రామాయంపేట, తూప్రాన్, నర్సాపూర్ మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం కావడంతో కాంగ్రెస్ నాయకులకు భయం పట్టుకున్నది. దీంతో మెదక్ పట్టణంలో సోమవారం రాత్రి బీఆర్ఎస్ అభ్యర్థుల ఇండ్లపై దాడికి యత్నించారు. సోమవారం రాత్రి మెదక్ పట్టణంలోని 15,30 వార్డుల్లో కాంగ్రెస్ నాయకులు ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తుండగా, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పట్టుకున్నారు. మాజీ ఎమ్మెల్సీలు శేరి సుభాష్‌రెడ్డి, షారూఖ్ హుసే న్, మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్‌రెడ్డి, మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి మద్యం, డబ్బులు పంపిణీ చేస్తున్నా ఎన్నికల అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. పోలీసులు విచారణ చేయకుండానే బీఆర్ఎస్ నాయకులపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేశారన్నారు. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకుల ఇండ్ల పై దాడులు చేసినా వారిపై పోలీసులు కేసులు నమోదు చేయలేదన్నారు.

# కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు -బాన్సువాడలో అంతర్గత కుమ్ములాటలు

ఫిబ్రవరి 11,పల్లె వెలుగు
కాంగ్రెస్ పార్టీలో ఆధిపత్య పోరు పెరిగి పోతున్నది. ప్రధానంగా బాన్సువాడ నియోజకవర్గంలో అంతర్గత వైరం ముదురుతున్నది. చివరకు దాడులు, పోలీసు కేసుల వరకూ వెళ్లడం పార్టీ శ్రేణుల్లో కంగారు పుట్టిస్తున్నది. తాజాగా రుద్రూర్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేత చంద్రశేఖర్‌పై రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ వ్యవహరించిన తీరు కలకలం రేపింది.దవైరల్‌గా మారిన వీడియో.. మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ సోమవారం రాత్రి బాన్సువాడకు వెళ్లారు. ఇది గమనించిన కాసుల బాల్‌రాజ్ ఆయనపై దౌర్జన్యానికి దిగారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రచా రం చేయడానికే వచ్చావంటూ చంద్రశేఖర్‌ను నడిరోడ్డుపై గల్లా పట్టుకుని దూషిస్తుండగా, కొందరు వీడి యో తీశా రు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాసుల దిష్టిబొమ్మ దహనం.. ఆగ్రోస్ చైర్మన్ బాల్‌రాజ్ దాడి చేయడాన్ని నిరసిస్తూ రుద్రూర్ గ్రామస్తులు మంగళవారం ధర్నాకు దిగారు. పలు గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ నేతలు ఆందోళనలో పాల్గొన్నారు. కాసుల బాల్‌రాజ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ వర్ని–బోధన్ ప్రధాన రహదారిపై బైఠాయించారు. అనంతరం కాసుల దిష్టిబొమ్మను దహనం చేశారు. బాన్సువాడ సమీపంలోని తాడ్కోల్‌కు చెందిన తన స్నేహితుడు భోజనానికి పిలిస్తే వెళ్లానని, తిరిగి వస్తున్న క్రమంలో బాల్‌రాజ్ ఆపి తనపై దాడి చేశాడని చంద్రశేఖర్ ఈ సందర్భంగా తెలిపారు. పోలీసులు వచ్చే సమయంలో వారి వద్ద ఉన్న నోట్ల కట్టను తన చేతిలో పెట్టారని, ఇలాంటి నీచ రాజకీయాలు ఎన్నడూ చూడలేదన్నారు. కాంగ్రెస్‌లో వలస నేతలదే పెత్తనం కొనసాగుతున్నదని, ఇలాంటి వారితో కాంగ్రెస్ భూస్థాపితం అవుతుందన్నారు. మరోవైపు, చంద్రశేఖర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్నికల నియామవళిని ఉల్లంఘిస్తూ, ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు బాన్సువాడలో పర్యటించారని ఫ్లయింగ్ స్కాడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తుల శ్రీధర్ తెలిపారు. మరోవైపు, కాసుల బాల్‌రాజ్ తనపై దాడి చేసినట్లు చంద్రశేఖర్ ఫిర్యాదు చేశారని చెప్పారు. ఆధునిక భారతీయ సామాజిక శాస్త్రం ఆంద్రే బెటీల్ (30 సెప్టెంబర్ 1934 3ఫిబ్రవరి 2026)తో ఆరంభమయింది. భారతీయ గ్రామీణ సమాజాన్ని మౌలిక దృక్పథంతో అధ్యయనం చేసి, భావితరాలకు ఒక విశాల విద్యాద్వారాన్ని తెరిచిన విద్వజ్ఞుడు బెటీల్. భారతదేశ సామాజిక నిర్మాణంలో కరడుగట్టిన సంప్రదాయ వ్యవస్థ నుంచి కులం, వర్గం, అధికారం ఆలంబనతో మరింత విభిన్నమైన, వర్గం, అధికారం: తంజావూరు గ్రామంలో మారుతున్న వర్గీకరణ సంబంధాలు) ప్రతిభావంతంగా విశ్లేషించింది. ఇది, కేవలం మరొక స్థానిక వాస్తవికతను సార్వత్రిక నియమబద్ధ ఆదర్శాలతో సమతుల్యం చేసిన మేధా కృషికి అదొక తార్కాణం. తమిళనాడులో బ్రాహ్మణ ఆధిపత్యంలోని ఒక గ్రామంలో ద్రావిడోద్యమ రాజకీయాలలో ప్రభవిస్తోన్న ధోరణులు, కుల పరమైన చైతన్యశీలత, ఆర్థిక, రాజకీయ సంఘటనల పర్యవసానాలు అన్నిటినీ బెటీల్ తన అధ్యయనంలో ఏకీకరించారు. వాటి పరిశీలనకు ఒక సమగ్ర భావనా చట్రాన్ని రూపొందించారు. మత, రాజకీయ, ఆర్థిక ఆధిపత్యాలు ఇంకెంత మాత్రం ఏకకేంద్రంగా లేని గ్రామీణ భారతంలో 'సంచిత అసమానతల నుండి చెదరగొట్టబడిన అసమానతలకు' పరివర్తనను అర్థం చేసుకోవడానికి ఆయన పరిశోధన గ్రంథం.. 'కులం, వర్గం, అధికారం' ఇప్పటికీ విశేషంగా తోడ్పడుతున్నది. గ్రామీణ సమాజ గతిశీలతను 'సంచిత అసమానతల నుండి చెదరగొట్టబడిన అసమానతలకు' అన్న భావన ప్రతిభావంతంగా సంగ్రహపరిచింది. మరింత స్పష్టంగా చెప్పాలంటే ఒకే సమూహం అన్ని అధికారాలను కలిగి ఉన్న వ్యవస్థ విచ్ఛిన్నమై, వివిధ సమూహాలు వివిధ రకాల అధికారాలను కలిగి ఉన్న వ్యవస్థగా మారిన రీతిని అది వివరిస్తుంది. గ్రామీణ భారతదేశంలో ఇప్పటికీ



అసమానతలు తీవ్రస్థాయిలో ఉన్నప్పటికీ వాటి స్వభావం మారిపోయింది. కులపరమైన నిచ్చెనమెట్ల వ్యవస్థలో ఒకే వ్యక్తులు అగ్రస్థానంలో ఉండడం, ఒకే వ్యక్తులు దిగువున ఉండే పరిస్థితి అనేది సమసిపోయినందున అసమానతలు చెల్లాచెదురైపోయాయని బెటీల్ పరిశోధన విశ్లేషించింది. భారతదేశంలోనే కాకుండా పాశ్చాత్య దేశాలలో కూడా ఒక ఉత్కృష్ట మేధావిగా బెటీల్ గౌరవాదరాలు పొందారు. ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాలో మేధాసంపన్నమైన ఉపన్యాసాలను వెలువరించారు. ఈ విశ్వమేధావి హృదయం, మేధ సదా భారతీయతతో స్పందిస్తూ ఉండేవి. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో విశ్వవిద్యాలయాలు ఆయనను బోధన విధులు, పరిశోధనల నేతృత్వానికి ఆహ్వానించినప్పటికీ ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ (డీఎస్‌ఈ)లో మాత్రమే బోధించేందుకు ఆయన ఇష్టపడ్డారు. తన అధ్యాపక జీవితమంతా ఆ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలోనే గడిపారు. సమున్నతమైన బాధ్యతలు నిర్వహించేందుకు అమెరికా, యూరోపియన్ దేశాలు ఆహ్వానించినప్పటికీ ఆయన భారత్‌కే ప్రాధాన్యం ఇచ్చారు. ఇదే విషయాన్ని ఆయన్ను ఎంతోమంది మంది వచ్చేవారు. మెరుగుపడేందుకు బెటీల్ విశేషంగా దోహదం చేశారు. ఆయన రచనాశైలి సమ్మోహనంగా ఉండేది. మంచి సామాజిక శాస్త్రవేత్త కావాలని ఆకాంక్షించే యువ పరిశోధకులకు బెటీల్ ఒక సర్వోత్కృష్టమైన నమూనా.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com